
మంగళవారం 28 నవంబర్ 2023

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

రాష్ట్రంలో జగన్ రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. రైతు భరోసాను రైతు దగా చేశారు. మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నారు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, రూ.4 వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేశారు. ఆర్బీకేల పేరుతో ఆర్భాటమే తప్ప.. రైతుకు ఒరిగింది ఏమీ లేదు. – నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం చైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2867.8** కి.మీ.

27-11-2023 నడిచిన దూరం: **15.4** కి.మీ.

# సంక్షోభాలకు ఎదురొడ్డి పోరాడే దమ్ము మాకుంది!



- పిచ్చోడు 3నెలల్లో పర్మినెంట్‌గా జైలుకి పోవడం ఖాయం
- యుద్ధం మొదలైంది... సైకో జగన్‌కి ఎక్స్‌పైరీ డేట్ ఫిక్స్
- టీడీపీ కార్యక్రమాలను ఆపడానికే తప్పుడు కేసులు
- రాజోలును అవినీతికి అడ్డాగా మార్చిన ఎమ్మెల్యే రాపాక
- తాటిపాక బహిరంగ సభలో యువనేత లోకేష్

- వివరాలు 5,6 పేజీల్లో..

## రెట్టించిన ఉత్సాహంతో పునఃప్రారంభమైన యువగళం



- తాటిపాక బహిరంగసభకు పోటెత్తిన జనసంద్రం
- నేడు అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లో పాదయాత్ర

4

## మద్యం కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై తీర్పు రిజర్వ్

**అప్పటి వరకు తొందరపాటు చర్యలొద్దని సీఐడీకి హైకోర్టు ఆదేశం**



అమరావతి: మద్యం కేసులో తెదేపా అధినేత చంద్రబాబు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును ఉన్నత న్యాయస్థానం రిజర్వు చేసింది. ఈ కేసులో తుది తీర్పు వచ్చే వరకు తొందరపాటు చర్యలొద్దని ఏపీ సీఐడీని హైకోర్టు ఆదేశించింది. ఈనెల 23న జరిగిన విచారణలో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు నాగముత్తు, దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు.

- మిగతా 2లో..

## కాకినాడలో యువ వైద్యుడి ఆత్మహత్యకు జగన్ రెడ్డిదే బాధ్యత: అచ్చెన్నాయుడు



- వైసీపీ నేతల భూ దాహానికి ఇంకెంతమంది బలికావాలి
- వైద్యుడి తల్లికి వైసీపీ గూండాల బెదిరింపులు దుర్మార్గం

2

## ఢిల్లీలో చంద్రబాబు

2

**సర్వీసు నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న అధికారులను వదిలేది లేదు: అశోక్‌బాబు**

8

## ఏపీలో ఓటర్ల జాబితా అవకతవకలపై నేడు సుప్రీంకోర్టులో విచారణ

**పిల్ వేసిన సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంస్థ • వాలంటీరు వ్యవస్థను రద్దు చేయాలని విజ్ఞప్తి**



న్యూఢిల్లీ: ఏపీలో ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని, దొంగ ఓట్లు నమోదు చేస్తున్నారని, అర్హులైన వారి ఓట్లు తొలగిస్తున్నారని, వాలంటీర్లు, గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని దాఖలైన పిటిషన్‌పై మంగళవారం సుప్రీం కోర్టులో విచారణ జరగనుంది.

- మిగతా 2లో..

చైతన్యరథం



## చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై నేడు సుప్రీంకోర్టు విచారణ

న్యూఢిల్లీ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు బెయిల్ రద్దుపై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఈ కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. అయితే చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేస్తూ గత వారం ఏపీ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ సుప్రీంకోర్టులో మంగళవారం విచారణకు రానుంది. జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ సతీష్ చంద్రశర్మ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించనుంది.

## 30న తిరుమలకు చంద్రబాబు

### డిసెంబర్ 1న శ్రీవారి దర్శనం

అమరావతి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 30వ తేదీ సాయంత్రం తిరుమల కు వెళ్లనున్నారు. చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి డిసెంబర్ ఒకటో తేదీన ఉదయం శ్రీవారి దర్శనం చేసుకోనున్నారు. అనంతరం రేణిగుంట విమానాశ్రయం నుంచి బయలు దేరి అమరావతికి చంద్రబాబు రానున్నారు. మరుసటి రోజు బెజవాడ దుర్గమ్మ, సింహాచలం అప్పన్న, శ్రీశైలం మల్లన్న దర్శనానికి చంద్రబాబు వెళ్ళనున్నారు. కంటి ఆపరేషన్ తర్వాత కొద్దిరోజులుగా హైదరాబాద్‌లో చంద్రబాబు విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రముఖ దేవాలయాల్లో దర్శనాల అనంతరం డిసెంబర్ మొదటి వారంలో చంద్రబాబు మళ్లీ పూర్తి స్థాయి రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటారని టీడీపీ నేతలు తెలిపారు.

## నిన్ను చూసి ఎంతో గర్విస్తున్నాను

### లోకేశ్‌ను ఉద్దేశించి నారా బ్రాహ్మణి ట్వీట్

అమరావతి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్రను మళ్లీ మొదలుపెట్టారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలోని పొదలాడ నుంచి యువగళం పునఃప్రారంభమైంది. లోకేశ్ పాదయాత్రకు టీడీపీ శ్రేణులు విశేషంగా తరలివచ్చాయి. తాటిపాక సభకు భారీ స్పందన లభించింది. దీనిపై లోకేశ్ అర్ధాంగి నారా బ్రాహ్మణి స్పందించారు. నిన్ను చూసి ఎంతో గర్విస్తున్నాను అంటూ బ్రాహ్మణి ట్వీట్ చేశారు. అంతేకాదు, లోకేశ్ పాదయాత్ర పునఃప్రారంభం దృశ్యాలను ఫొటోల రూపంలో పంచుకున్నారు. స్కిల్ కేసులో చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ లభించడంతో నారా లోకేశ్ తన పాదయాత్రను మళ్లీ పట్టాలెక్కించారు.

## ఏపీలో ఓటర్ల జాబితా అవకతవకలపై నేడు సుప్రీంకోర్టులో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఈ విషయమై రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ నేతృత్వంలోని సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంస్థ ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేసింది. వాలంటీర్లు, గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఆ పిటిషన్ లో విజ్ఞప్తి చేశారు. వాలంటీరు వ్యవస్థ మాటున ఎన్నికలను ప్రభావితం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. చట్టవిరుద్ధంగా వ్యక్తిగత సమాచారం సేకరిస్తున్నారని పిటిషన్ లో పేర్కొన్నారు. ఈ సేకరించిన డేటా మొత్తం ప్రైవేటు సంస్థలకు చేరుతోందన్నారు. రాష్ట్రంలోని కోట్లాది మంది ప్రజల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించేలా వ్యవహరించిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలని ఆ పిల్‌లో కోరారు. అసలు వాలంటీర్ వ్యవస్థనే రద్దు చేయాలని సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంస్థ సుప్రీంకోర్టును కోరింది. ఏపీ ప్రభుత్వం వైసీపీ కార్యకర్తలనే వాలంటీర్లుగా నియమించిందని ఆరోపించింది. వాలంటీర్ల నియామకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.104ను సస్పెండ్ చేయకపోతే ప్రజలకు తీరని నష్టమని వెల్లడించింది. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల ప్రాథమిక, రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంస్థ తన పిటిషన్ లో వివరించింది.

# ఢిల్లీలో చంద్రబాబు



**లూథ్రా కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరు**

**విమానాశ్రయంలో స్వాగతం పలికిన ఎంపీలు**

**మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ రఘురామ**

న్యూఢిల్లీ: టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన సతీమణి నారా భువనేశ్వరి సోమవారం ఢిల్లీలో సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కుమారుడి పెళ్లి రిసెప్షన్‌కు విచ్చేశారు. చంద్రబాబు, భువనేశ్వరి దంపతులకు సిద్ధార్థ లూథ్రా, ఆయన కుటుంబ సభ్యులు ఎంతో ఆత్మీయంగా స్వాగతం పలికారు. తన కుమారుడి వివాహ విందుకు చంద్రబాబు రావడం పట్ల లూథ్రా ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ రిసెప్షన్ కు భారత ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ కూడా విచ్చేశారు. ఆయనతో చంద్రబాబు ముచ్చటించడం కనిపించింది. అంతకు ముందు ఢిల్లీ విమానాశ్రయంలో చంద్రబాబుకు పార్టీ ఎంపీలు కనకమేడల రవీంద్ర కుమార్, కేశినేని నాని, కింజరాపు రామ్మోహన్‌నాయుడు స్వాగతం పలికారు. చంద్రబాబు ఢిల్లీ నుంచి మంగళవారం తిరిగి హైదరాబాద్ రానున్నారు.

**చంద్రబాబును కలిసిన రఘురామకృష్ణరాజు**

వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణరాజు ఢిల్లీలో చంద్రబాబును కలిశారు. దీనికి సంబంధించిన ఫొటోను రఘురామ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఢిల్లీలో చంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిశానని ఆయన వెల్లడించారు. ఆ ఫొటోలో చంద్రబాబు... రఘురామ భుజంపై చేయి వేసి చిరునవ్వుతో కనిపించారు. కాగా, ఢిల్లీ ఎయిర్‌పోర్టు వద్ద చంద్రబాబుకు స్వాగతం పలికిన వారిలో రఘురామ కూడా ఉన్నారు! దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి.







## మద్యం కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై తీర్పు రిజర్వ్

(మొదటి పేజీ తరువాయి)

మద్యం దుకాణాల లైసెన్స్‌దారులకు 2015–17 సంవత్సరాల్లో ప్రివిలేజ్ ఫీజు తొలగింపునకు ప్రతిపాదించిన ఫైలు అప్పటి సీఎం చంద్రబాబు వద్దకు వెళ్లలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి ఎక్సైజ్ శాఖ మంత్రి, కమిషనర్ స్థాయిలోనే నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఫైలును ఆర్థిక శాఖకు పంపకపోవడాన్ని సీఐడీ ఆక్షేపించడం సరికాదని, ఈ విషయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. అందుకు అప్పటి ముఖ్యమంత్రి, మంత్రిని బాధ్యులను చేయడం సరికాదన్నారు. పిటిషనర్‌పై దురుద్దేశపూర్వకంగా కేసు నమోదు చేశారని, ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరారు.

ఆ రోజు జరిగిన విచారణలో ఇరువైపులా వాదనలు ముగించిన న్యాయస్థానం... మౌలికంగా తెలిపిన వివరాలను రాతపూర్వకంగా కోర్టు ముందుంచాలని పిటిషనర్లకు సూచిస్తూ విచారణను వాయిదా వేసింది. దీనిపై తీర్పును రిజర్వు చేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. తీర్పు వచ్చేవరకు తొందరపాటు చర్యలు వద్దని సీఐడీని హైకోర్టు ఆదేశించింది.

గత ప్రభుత్వ హయాంలో మద్యం కంపెనీలకు అనుచిత లబ్ధి చేకూర్చేలా నిర్ణయాలు తీసుకున్నారన్న ఆరోపణలతో బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి ఫిర్యాదు ఆధారంగా చంద్రబాబు, కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ కమిషనర్‌పై సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

## కాకినాడలో యువ వైద్యుడి ఆత్మహత్యకు జగన్ రెడ్డిదే బాధ్యత: అచ్చెన్నాయుడు

అమరావతి: రాజన్న రాజ్యంలో ధర్మం నాలుగు పాదాల మీద నడుస్తున్నట్టు గొప్పలు చెప్పే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కాకినాడలో యువ వైద్యుడి ఆత్మహత్యపై ఏం సమాధానం చెబుతారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు నిలదీశారు. డాక్టర్ శివ కిరణ్ చౌదరి ఆత్మహత్యకు ముఖ్యమంత్రి జగన్ రెడ్డిదే బాధ్యత.. భూ కబ్జాలు చేయడం, దోచుకుని దాచుకోవడంలో జగన్మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుంటున్న వైసీపీ నేతలు ఎంతకైనా బరితెగిస్తున్నారని సోమవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు విమర్శించారు. శివ కిరణ్ నుంచి భూమి కొనుగోలు చేసిన మాజీ మంత్రి కన్నబాబు సోదరుడు కల్యాణ్ కృష్ణ, అతడి అనుచరుడు పెదబాబు, పీఏ బాలాజీ సకాలంలో డబ్బులు తిరిగి చెల్లించలేదు. డబ్బులు ఇవ్వండి లేక దస్తావేజులైనా తిరిగి ఇమ్మని ప్రాధేయపడిన వైద్యుడిపై అధికార మదంతో బెదిరింపులకు పాల్పడటం జగన్‌రెడ్డి నియంతపాలనలోనే సాధ్యమవుతోంది. వైసీపీ నేతల వేధింపులు తట్టుకోలేక కిరణ్ గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పైగా తన కుమారుడి ఆత్మహత్యకు కారణమైన వారిపై ఫిర్యాదు చేసిన శివ కిరణ్ తల్లిపై వైసీపీ నేతలు ఒత్తిడి తీసుకురావడం దుర్మార్గం. వైసీపీ నేతల భూదాహానికి ఇంకెంతమంది బలికావాలి? జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, మాజీ మంత్రి కన్నబాబు స్పందించాలి.భూ లావాదేవీలపై సమగ్ర



విచారణ జరిగించాలి. కన్నబాబు సోదరుడు, అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

## "మైడియర్ సన్" అంటూ లోకేష్‌పై వాత్సల్యం కురిపించిన నారా భువనేశ్వరి

**79 రోజుల తర్వాత లోకేష్ యువగళం మళ్లీ ప్రారంభం**

**హృదయం గర్వంతో ఉప్పొంగుతోందన్న భువనేశ్వరి**



అమరావతి: చంద్రబాబుకు స్కిల్ కేసులో రెగ్యులర్ బెయిల్ వచ్చాక టీడీపీ కార్యక్రమాలకు మళ్లీ ఊపొచ్చింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 79 రోజుల విరామం తర్వాత యువగళం పాదయాత్రను పునఃప్రారంభించారు. దీనిపై నారా భువనేశ్వరి భావోద్వేగ భరితంగా స్పందించారు. "మై డియర్ సన్" అంటూ తన కుమారుడు లోకేష్‌పై వాత్సల్యం కురిపించారు. ఇవాళ నువ్వు యువగళం పాదయాత్రకు బయల్దేరుతున్నప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు నీపై చూపిస్తున్న అపారమైన ప్రేమాభిమానాలు, మద్దతు చూసి నా హృదయం గర్వంతో ఉప్పొంగుతోంది. సానుకూల మార్పు కోసం సాగుతున్న నీ ప్రస్థానం ఒక ఆశాదీపం. ధైర్యంగా ముందుకు సాగు. ప్రజల ఆకాంక్షలే నీకు మార్గదర్శనం చేస్తాయి... నిన్ను నడిపిస్తాయి అంటూ నారా భువనేశ్వరి ట్వీట్ చేశారు.

## ప్రభుత్వ కబంధ హస్తాల్లో శ్రీవారి ఆలయం!

**పరిరక్షించాలంటూ ప్రధాని మోదీకి రమణ దీక్షితులు వినతి**

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయం ప్రభుత్వ కబంధ హస్తాల్లో ఉందని.. శ్రీవారి ఆలయాన్ని పరిరక్షించాలని ప్రధాని నరేంద్ర మోదీకి మాజీ ప్రధాన అర్చకులు రమణ దీక్షి తులు విజ్ఞప్తి చేశారు. హిందూ దేవాలయాల పురాతన సంప్రదాయాలు, నిర్మాణాలు, ఆస్తు లను టీటీడీలోని సనాతన ధర్మ వ్యతిరేక అధి కారి క్రమ పద్ధతిలో నాశనం చేస్తున్నాడని పేర్కొన్నారు. దయచేసి శ్రీవారి ఆలయాన్ని రక్షించి ఇక్కడ వెంటనే హిందూ రాష్ట్రాన్ని స్థాపించాలని.. దేవుడు మిమ్మల్ని దీవిస్తాడని మోదీకి రమణ దీక్షితులు ట్విటర్(ఎక్స్) వేదిక గా విజ్ఞప్తి చేశారు.

## నంద్యాల ఇన్‌చార్జిగా ఎన్ఎండీ ఫరూక్

అమరావతి: నంద్యాల పార్లమెంటు పరిధిలోని నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా ఎన్ఎండీ ఫరూక్‌ను నియమిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

చైతన్యరథం

# యువగళం-జనవాణి

# 210 వ రోజు




## 27-11 -2023

**పేరూరు, అమలాపురం నియోజకవర్గం, డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా.**
**జనగళమే యువగళంగా రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ ప్రజాక్షేత్రంలోకి!**

రాష్ట్రంలో అరాచకపాలన, అవినీతి బాగోతాన్ని ప్రశ్నించే గొంతులను తప్పుడు కేసులతో అణచివేయాలనుకున్న జగన్మోహన్ రెడ్డి కుట్రలు, కుతంత్రాలను ఛేదించుకొని 79రోజుల సుదీర్ఘ విరామానంతరం 5కోట్లమంది ప్రజల ఆశీస్సులతో ఈరోజు యువగళం పాదయాత్ర రెట్టించిన ఉత్సాహంతో పునఃప్రారంభమైంది. రాష్ట్రంలో 5కోట్లమంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ జనగళమే యువగళంగా ఈ ఏడాది జనవరి 27వతేదీన కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంతనుంచి ప్రారంభమైన పాదయాత్ర... ఎటువంటి విరామం లేకుండా 209వరోజులపాటు 10 ఉమ్మడి జిల్లాలు, 84 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 2853 కి.మీ.లు నాన్ స్టాప్ గా కొనసాగింది. పాదయాత్ర రాజోలు నియోజకవర్గం పొదలాడకు చేరుకున్న సమయంలో ప్రజానేత చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపడంతో సెప్టెంబర్ 9వ తేదీన అనివార్య పరిస్థితుల్లో పాదయాత్రను తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చింది. నాలుగున్నర దశాబ్ధాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఏనాడు అవినీతి మకిలీ అంటని నిష్కళంక నేతను వ్యవస్థల్ని మ్యానేజ్ చేసి 53రోజులపాటు జైల్లో ఉంచి సైకో సర్కారు ఒక్క ఆధారమూ చూపలేకపోయింది. ఆలస్యంగానైనా ఎట్టకేలకు హైకోర్టులో నిజమే గెలిచింది. తప్పుడు కేసులతో చంద్రబాబును భౌతికంగా ఇబ్బందుల పాల్జేసినా అక్రమ అరెస్టుతో ఆయన గొప్పతనం ప్రపంచానికి తెలిసింది. గ్రామ స్థాయిలో మొదలు పెట్టి ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల్లో కూడా చంద్రబాబుకి మద్దతుగా ఉద్యమాలు జరిగాయి. పార్టీలకు అతీతంగా జాతీయస్థాయి నేతలంతా అండగా నిలచారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చంద్రబాబు గారికి సంఘీభావంగా కదిలివచ్చిన ప్రతిఒక్కరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నాను.

ఈరోజు మామిడికుదురులో పాదయాత్ర చేస్తుండగా బాలం భవానీ అనే అక్క నన్ను కలిసి తమ కష్టాలు చెప్పుకుంది. మేం నివసిస్తున్న ప్రాంతంలో రెండు రోజులకు ఒకసారి తాగునీరు అరగంట మాత్రమే వదులుతున్నారు. అరకొరగా వస్తున్న నీరు ఇంటి అవసరాలకు సరిపోక ట్యాంకర్లతో కొనుగోలు చేస్తున్నాం. నీళ్ల కోసం నెలకు రూ.4,500 దాకా ఖర్చు చేయాల్సి వస్తోంది. పక్కా ఇంటి మంజూరుచేసి, .బిల్లులు ఇవ్వకపోవడంతో పనులు మధ్యలో నిలచిపోయాయని వాపోయింది. నగరం గ్రామానికి చెందిన నాగేష్ మాట్లాడుతూ... వర్షం వస్తే నీళ్లన్నీ ఇళ్ల ముందే నిలిచిపోతున్నాయి. నాలుగు నెలల క్రితం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు వచ్చి రూ.44 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నామని శిలాఫలకం వేసి వెళ్లారు కానీ ఇంతవరకు పనులు ప్రారంభించలేదని చెప్పాడు. వైసిపి ప్రజాప్రతినిధులు అడ్డగోలు దోపిడీపై పెట్టిన శ్రద్ధలో పదోవంతైనా అభివృద్ధిపై పెట్టి ఉంటే ప్రజలకు ఇటువంటి కష్టాలు ఉండేవి కాదు.

పొదలాడ నుంచి పాదయాత్ర ప్రారంభించే ముందు కొందరు స్థానికులు రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ అక్రమాల చిట్టాను నాకు అందజేశారు. జనసేన పార్టీ ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీ సాక్షిగా అవినీతి అనకొండ జగన్మోహన్ రెడ్డి అదే పనిగా పొగుడుతుంటే అభిమానం కాబోలు అని అనుకున్నాను. కానీ రాపాక అవినీతి బాగోతం విన్నాక అసలు విషయం నాకుఅర్ధమైంది. కేవలం తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకే ఆయన అనధికారికంగా వైసిపి పంచన చేరినట్లు స్పష్టమైంది. రాపాక ఎమ్మెల్యే అయ్యాక మలికిపురం మండలం కత్తిమండలో 5ఎకరాల సువిశాల విస్తీర్ణంలో సుమారు రూ.2కోట్లతో అధునాతన భవనాన్ని నిర్మించుకున్నారు. ఆ ఇంటికి రోడ్డుకోసం రూ.20లక్షల ఎంపి లాడ్స్‌ను వినియోగించారు. చింతలమోరి సముద్రతీరంలో పేదలకుచెందిన 15ఎకరాలకు పైగా భూములను ఆక్రమించారు. అంతర్వేది నుండి కరవాక వరకు గల సుమారు 10 గ్రామాల్లో ఇసుక రాంపుల ద్వారా వైసిపి నేతలతో కలిసి అడ్డగోలుగా దోచేస్తున్నారు. రాజోలు నియోజకవర్గ పరిధిలోని సముద్రతీర ప్రాంతంలో నిరుపేద దళితులు, మత్స్యకారులకు చెందిన భూములను ఎవిఆర్ ఆయిల్స్ పేరిట కొల్లగొట్టేందుకు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి నేతృత్వంలో చేస్తున్న ప్రయత్నాలకు ఎమ్మెల్యే అండగా నిలిచారు. సెంటుపట్టా పేరుతో పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలు తక్కువ రేటుకు రైతుల నుంచి కొనుగోలు చేసి ప్రభుత్వానికి మూడురెట్లు అధికంగా అమ్మి సొమ్ము చేసుకున్న పాపంలో ఎమ్మెల్యేకి కూడా వాటా ఉంది. దశాబ్ధాల క్రితం దాతలు ఇచ్చిన స్థలంలో కొనసాగుతున్న మల్కిపురం కళాశాలను మూయించి, అధికారపార్టీ నేతలతో కలిసి రూ.500 కోట్ల విలువైన ఆ భూములను స్వాహా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటువంటి అవినీతిపరుల భరతం పట్టడానికే నేను యువగళం పాదయాత్ర ప్రారంభించాను... ప్రజలంతా నాతో గొంతు కలపండి.

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

| ఇప్పటి వరకు నడిచిన దూరం: | సోమవారం నడిచిన దూరం: | 211 వ రోజు 28-11-2023) |
|---|---|---|
| 2867.8 కి.మీ. | 15.4 కి.మీ. | అమలాపురం/ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గాలు |

**ఉదయం**

| | |
|---|---|
| 8.00 | – పేరూరు క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం. |
| 9.00 | – పేరూరు క్షత్రియ కళ్యాణ మండపం వద్ద ఆక్వా రైతులతో భేటీ. |
| 10.00 | – అమలాపురం హైస్కూలు సెంటర్ లో బిసిలతో సమావేశం. |
| 10.15 | – అమలాపురం క్లాక్ టవర్ సెంటర్ లో చేనేతలతో సమావేశం. |
| 10.30 | – అమలాపురం ముమ్మడివరం గేటు వద్ద దివ్యాంగులతో సమావేశం. |
| 10.45 | – అమలాపురం పుల్లయ్య రామాలయం వద్ద గంగిరెడ్డి సామాజికవర్గీయులతో భేటీ. |
| 11.00 | – అమలాపురం వెంకటేశ్వరస్వామి గుడివద్ద కాపులతో సమావేశం. |
| 12.30 | – భట్నవిల్లిలో ఎస్సీ సామాజికవర్గీయులతో సమావేశం. |
| 12.40 | – భట్నవిల్లిలో యువతతో ముఖాముఖి. |
| 1.40 | – భట్నవిల్లిలో భోజన విరామం. |

**సాయంత్రం**

| | |
|---|---|
| 4.00 | – భట్నవిల్లి నుంచి పాదయాత్ర కొనసాగింపు. |
| 4.30 | – పాదయాత్ర ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశం. |
| 5.00 | – అనంతవరం సెంటర్‌లో స్థానికులతో సమావేశం. |
| 6.00 | – గున్నేపల్లిలో స్థానికులతో సమావేశం. |
| 7.45 | – ముమ్మడివరంలో స్థానికులతో సమావేశం. |
| 8.30 | – ముమ్మడివరం ఉమెన్స్ కాలేజి వద్ద విడిది కేంద్రంలో బస. |

### ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయడమే

# చైతన్యరథం ప్రధాన లక్ష్యం

**ప్రత్యేక యూట్యూబ్ ఛానల్ ప్రారంభించిన**
**రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు**




అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల్ని ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతుల్ని చేయడమే చైతన్యరథం యూట్యూబ్ ఛానల్ ప్రధాన లక్ష్యమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కే.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆదివారం మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో చైతన్యరథం యూట్యూబ్ ఛానల్ ను ఆయన ప్రారంభించారు. జగన్ రెడ్డి పాలనలో అంబేద్కర్ రాజ్యాంగం అపహాస్యంపాలౌతోందని, అంబేద్కర్ ఆశించిన రాజ్యాంగ ఫలాలు పేదలకు చేర్చే పనిలో చైతన్యరథం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఇప్పటికే చైతన్యరథం పేరుతో డిజిటల్ పేపర్ వెలువడుతున్న తరుణంలో సోషల్ మీడియా వేదికగా కొత్తగా యూట్యూబ్ ఛానల్ అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, మాజీ మంత్రివర్యులు పీతల సుజాత, పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్, తానా మాజీ ప్రెసిడెంట్ కోమటి జయరాం, రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, తెలుగురైతు విభాగం అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసులరెడ్డి, తెలుగుయువత అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ, పాలడుగు వినీల, ఘంటా గౌతం తదితరులు పాల్గొన్నారు.

## X COUNTER

### ముఖ్యమంత్రి గారూ! టీటీడీని ఎలా కాపాడుకోవాలి: వర్ల

అమరావతి: తిరుమల శ్రీవారి ఆలయాన్ని కాపాడాలంటూ మాజీ ప్రధాన అర్చకుడు రమణ దీక్షితులు చేస్తున్న ఆక్రందన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి వినిపించిందా అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ప్రశ్నించారు. ముఖ్యమంత్రి గారూ.. సనాతన ధర్మ వ్యతిరేక అధికారి, అతడిని కళ్లు మూసుకొని సమర్ధించే జగన్ కబంధ హస్తాలలో చిక్కి శ్రీవారి ఆలయం సతమతమౌతోందని సాక్షాత్తు దేశ ప్రధానికి మాజీ ప్రధాన అర్చకుడు


Varla Ramaiah @VarlaRamaiah · 5h
ముఖ్యమంత్రి గారూ! తితిదే మాజీ ప్రధాన అర్చకుడు రమణ దీక్షితులు, తితి దేవస్థానం సనాతన ధర్మ వ్యతిరేక అధికారి, అతన్ని కళ్లు మూసుకొని సమర్ధించే జగన్ గారి కబంధ హస్తాలలో చిక్కి సతమతమౌతుందని సాక్షాత్తు దేశ ప్రధానికి మొఱపెట్టుకున్నారు. మరి వీరి కబంధ హస్తాల నుండి తితిదేని ఎలా కాపాడుకోవాలి?
1 5 208

రమణ దీక్షితులు మొరపెట్టుకున్నారు. మరి వీరి కబంధ హస్తాల నుండి టీటీడీని ఎలా కాపాడుకోవాలని ఎక్స్ వేదికగా వర్ల నిలదీశారు.

### మద్యం సొమ్ములు మొత్తం తాడేపల్లి ఖజానాకే

**మూల్యం చెల్లించక తప్పదు... ఎక్స్ వేదికగా ప్రభుత్వాన్ని హెచ్చరించిన మాజీ మంత్రి**

"మద్యం సొమ్ములు మొత్తం తాడేపల్లి ఖజానాకు వెళ్తున్నాయి. డిజిటల్ పేమెంట్లు కుదరదు.. నగదు చెల్లిస్తేనే సరుకు. అమ్మకం ఆదాయానికి లెక్కలు ఉండవు. వింత బ్రాండ్ల మద్యంతో ప్రజారోగ్యంతో చెలగాటం. సొంత డిస్టిలరీలతో అస్మదీయుల జేబులు నింపుతున్న సర్కార్. దోచుకోవడంలో ఆరితేరిన జగన్... నిజాయితీపరుడైన సీబీఎన్ పై మద్యంకేసు పెట్టి నవ్వుల పాలయ్యాడు. అధికార పార్టీ దోపిడీకి, తప్పుడు కేసులకు అండగా నిలిచిన అధికారులు మూల్యం చెల్లించక తప్పదు" అని ఎక్ష వేదికగా ప్రభుత్వాన్ని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు హెచ్చరించారు.

# సోమశిల ప్రాజెక్టుకు 35 వసంతాలు

**ఎక్ష ట్రెండింగ్ ద్వారా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ల**
**నాడు ఎన్టీఆర్ చేతుల మీదుగా రూపుదిద్దుకున్న ప్రాజెక్టు**

జలమే జీవం... జీవనం అనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన పార్టీ టీడీపీ అని, నాడు కొన్ని లక్షల ఎకరాల సాగునీరు, తాగు అందించేందుకు ఎన్టీఆర్ హయాంలో రూపొందించిన సోమశిల ప్రాజెక్టు నేడు 35 వసంతాలు పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్ ట్రెండింగ్ ద్వారా సోమశిల ప్రాజెక్టు పరిధిలోని రైతాంగానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. "ఆనాడు స్వర్గీయ ఎన్టీ రామారావుగారి చేతుల మీదుగా ప్రారంభించబడి.. ఈనాడు ఎన్నో లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేస్తోంది.. లక్షలాది మంది ప్రజల గొంతు తడుపుతోంది సోమశిల ప్రాజెక్టు. వందలాది గ్రామాల పాలిట కామధేనువులా సేవలందిస్తున్న సోమశిల ప్రాజెక్టు 35 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయకట్టు రైతులకు, ప్రజలకు ఇవే నా శుభాకాంక్షలు." అని పోస్టు చేశారు.


Dhulipalla Narendra Kumar
@DhulipallaNk
ఆనాడు స్వర్గీయ ఎన్టీ రామారావుగారి చేతుల మీదుగా ప్రారంభించబడి.. ఈనాడు ఎన్నో లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేస్తోంది.. లక్షలాది మంది ప్రజల గొంతు తడుపుతోంది సోమశిల ప్రాజెక్టు.
వందలాది గ్రామాల పాలిట కామధేనువులా సేవలందిస్తున్న సోమశిల ప్రాజెక్టు 35 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయకట్టు రైతులకు, ప్రజలకు ఇవే నా శుభాకాంక్షలు.
#somasilaproject #nellore
Translate post



# రెట్టించిన ఉత్సాహంతో పునఃప్రారంభమైన యువగళం

## తాటిపాక బహిరంగసభకు పోటెత్తిన జనసంద్రం

## నేడు అమలాపురం, ముమ్మడివరం నియోజకవర్గాల్లో పాదయాత్ర

రాజోలు: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా 79 రోజుల సుదీర్ఘ విరామానంతరం రాజోలు నియోజకర్గం పొదలాడ నుంచి పునఃప్రారంభమైన యువనేత లోకేష్ 210వ రోజు యువగళం పాదయాత్ర దుమ్ములేపింది. పొదలాడ క్యాంప్ సైట్ నుండి సోమవారం ఉదయం 10.19 నిమిషాలకు యువనేత లోకేష్ పాదయాత్రను పునఃప్రారంభించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ అధ్యక్షుడు కిమిడి కళావెంకట్రావుతోపాటు రాష్ట్రస్థాయి నాయకులంతా యువనేతకు సంఘీభావంగా పాదయాత్రలో పాల్గొన్నారు. టీడీపీ, జనసేన కార్యకర్తలు ఉమ్మడిగా యువగళం పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పొదలాడలో యువగళం పాదయాత్ర ప్రారంభం కాగానే పెద్దఎత్తున ప్రజలు యువనేతను చూసేందుకు రోడ్లపైకి వచ్చారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న భవనాల పైకి ఎక్కి లోకేష్ కి అభివాదం తెలిపారు. మధ్యాహ్నం తాటిపాక సెంటర్ లో నిర్వహించిన యువగళం బహిరంగసభకు జనం పోటెత్తారు ఇరుపార్టీల శ్రేణుల నినాదాలతో తాటిపాక బహిరంగసభ పరిసరాలు దద్దరిల్లాయి. కోనసీమ నలుమూలల నుంచి భారీఎత్తున జనం సభకు హాజరయ్యారు. సభ అనంతరం దారిపొడవునా వివిధ గ్రామాల ప్రజలు యువనేతకు ఎదురేగి స్వాగతం పలికి తమ సమస్యలు చెప్పుకున్నారు. సాయంత్రం బోడసకుర్రు బ్రిడ్జిపై జనసేన కార్యకర్తలు పెద్దఎత్తున ఎదురేగి స్వాగతం పలికారు. బ్రిడ్జిపైన యువగళానికి సంఘీభావంగా జనసేన, యువగళం జెండాలతో లోకేష్‌ను స్వాగతించారు. టీడీపీ, జనసేన కార్యకర్తల రాకతో బోడసకుర్రు బ్రిడ్జిపై ట్రాఫిక్ స్తంభించింది. బ్రిడ్జి పొడవునా యువనేతను స్వాగతిస్తూ జనసేన, టీడీపీ కార్యకర్తలు భారీ ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. యువనేతకు సంఘీ భావంగా నినాదాలు చేస్తూ అభిమానులు, కార్యకర్తలు యువనేతతో కలిసి అడుగులు వేశారు. పొదలాడలో ప్రారంభమైన యువగళం పాదయాత్ర... తాటిపాక సెంటర్, పి.గన్నవరం నియోజకవర్గం నగరం, మామిడికుదురు, అప్పనపల్లి, పాశర్లపూడి, అమలాపురం నియోజకవర్గం బోడసకుర్రుమీదుగా పేరూరు శివారు విడిది కేంద్రానికి చేరుకుంది. 210వ రోజు యువనేత లోకేష్ 15.4 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2867.8కి.మీ.ల మేర పూర్తయింది. మంగళవారం అమలాపురం, ముమ్మడివరం అసెంబ్లీ నియోజకర్గాల్లో పాదయాత్ర కొనసాగనుంది.



























చైతన్యరథం

# సంక్షోభాలకు ఎదురొడ్డి పోరాడే దమ్ము మాకుంది!

రాజోలు: సంక్షోభాలు, పోరాటాలు టీడీపీ కి కొత్త కాదు, ఎన్టీఆర్ దగ్గర నుండి చంద్రబాబు వరకూ అనేక సంక్షోభాలు ఎదుర్కున్నారు, కష్టాలకు ఎదురునిలబడి పోరాడే దమ్ము టీడీపీకి ఉంది, భయం మన బయో డేటాలో లేదు, యుద్ధం మొదలైంది... సైకో జగన్‌కి ఎక్స్‌పైరీ డేట్ ఫిక్స్ అయ్యిందని యువనేత నారా లోకేష్ ఉద్ఘాటించారు. రాజోలు నియోజకవర్గం తాటిపాక సెంటర్‌లో సోమవారం నిర్వహించిన భారీ బహిరంగసభలో యువనేత నారాలోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... సైకో మా కుటుంబంపై కక్ష పెంచుకున్నాడు. ఆఖరికి మా అమ్మ భువనమ్మ, నా భార్య బ్రాహ్మణిపై కూడా కేసులు పెడతాం, అరెస్ట్ చేస్తామని మంత్రులు మాట్లాడారు. ఆ మంత్రులకు భయం పరిచయం చేసే బాధ్యత నాది. సైకోల బెదిరింపులకు, ఉడత ఊపులకు మేము భయపడలేదు. మూడు నెలల్లో సైకో పిచ్చాసుపత్రికి పోవడం ఖాయమని లోకేష్ అన్నారు.



## రూ. 43వేల కోట్లు మింగిన వాడిని ఏం చేయాలి?

ఏ తప్పూ చేయని మమ్మల్నే కేసులు పెట్టి జైల్లో పెట్టే పరిస్థితి వస్తే 38 కేసులు, రూ.43వేల కోట్ల ప్రజాధనం దోచుకున్న పిచ్చోడిని ఏం చెయ్యాలి. ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ మాఫియా డాన్‌గా మారిన పిచ్చోడు మూడు నెలల్లో పర్మినెంట్‌గా జైలుకి పోవడం ఖాయం. ఈ వైసీపీ నేతలు ఎక్కడికి పోతారు, మంత్రులు ఎక్కడికి పోతారు, రేపు అవినీతికి పాల్పడిన టోటల్ వైసీపీ ఇన్ జైల్. జైలర్ ఎవరో తెలుసా... చంద్రబాబు. మీ తాట తీస్తారు.ఇది ఖాయం రాసిపెట్టుకోండని లోకేష్ అన్నారు.

## రాజారెడ్డి రాజ్యాంగం పనైపోయింది!

రాజారెడ్డి రాజ్యాంగం పనైపోయింది... అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. 80 ఏళ్ల కార్యకర్త కూడా బెదిరింపులకు భయపడకుండా తొడకొట్టి సవాల్ చేస్తారు. దట్ ఈజ్ టీడీపీ పవర్. మూడు నెలలు ఓపిక పట్టండి. టీడీపీ కార్యకర్తల్ని వేధించిన వైసీపీ వారికి వడ్డీ తో సహా చెల్లిస్తా. రాజోలులో ఉన్నా రష్యా పారిపోయినా తీసుకొచ్చి లోపలేస్తా. సైకో పాలన పోతుంది... సైకిల్ పాలన వస్తుందని లోకేష్ అన్నారు.

## చలికాలంలోనూ ఫ్యాన్‌కు ఉక్కపోత

చలికాలంలో కూడా ఫ్యాన్‌కి ఉక్కపోత మొదలైంది. మూడు నెలల్లో ఫ్యాన్ మాడిపోవడం ఖాయం. సైకో పనైపోయింది. ఆ విషయం అతనికి అర్థం అయింది. ఈ మధ్య కాలంలో దాదాపు పది కార్యక్రమాలు ప్రారంభించాడు. దేనికీ ప్రజల నుండి స్పందన లేదు. గడప గడప కి వైసీపీ అని బయలుదేరితే ప్రజలు ఉతికి ఆరేశారు. సైకో మా నమ్మకం అని కార్యక్రమం మొదలు పెడితే మా కొద్దీ సైకో అన్నారు. సైకో మా భవిష్యత్తు అంటూ స్టిక్కర్లు అంటిస్తే.. పీకి డ్రైనేజీ లో పడేశారు. సామాజిక సాధికార బస్సు యాత్ర తుస్సు మంది.. పిచ్చోడి హయాంలో జరిగిన సామాజిక అన్యాయం గురించి బీసీ, ఎస్సీ, ఎస్టీలు నిలదీశారు. ఇప్పుడు ఇంకో కొత్త కార్యక్రమం వై ఏపీ నీడ్స్ సైకో అని మొదలు పెడితే.. ప్రజలు వియ్ హేట్ సైకో అంటున్నారని లోకేష్ ఎద్దేవా చేశారు.

## పాదయాత్రకు బ్రేక్ ఇచ్చినందుకు సారీ!

ముందుగా రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెబుతున్నాను. మీరంతా నన్ను పెద్ద మనస్సుతో క్షమించాలి. యువగళం పాదయాత్రకు 79 రోజులు బ్రేక్ ఇచ్చినందుకు మీరు నన్ను క్షమించాలి. ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో జనవరి 27న నేను యువగళం పాదయాత్ర ప్రారంభించాను. 400 రోజులు 4000 వేల కిలో మీటర్లు పాదయాత్ర చెయ్యాలని నిర్ణయించుకొని కుప్పం నుండి పాదయాత్ర ప్రారంభించాను. యువగళానికి బ్రేకులు లేవు, వీక్లీ ఆఫ్ లేదు, శనివారం, ఆదివారం లేదు. 209 రోజుల పాటు ప్రజల్లో ఉన్నా. 10 ఉమ్మడి జిల్లాల పరిధిలో 2853 కిలో మీటర్లు పాదయాత్ర చేసానని లోకేష్ చెప్పారు.

## వైసీపీ నేతల దోపిడీని బయటపెట్టా!

రైతులు, యువత, మహిళలు, ముస్లింలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, వ్యాపారులు, ఐటీ ప్రొఫెషనల్స్, భవన నిర్మాణ కార్మికులు, న్యాయవాదులు, రవాణా రంగ ప్రతినిధులు, ఆటో డ్రైవర్లు, ఆర్ఎంపీలతో అనేక ముఖాముఖి సమావేశాలు నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నాను. టీడీపీ-జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే వారి కష్టాలు తీరుస్తానని భరోసా ఇచ్చాను. ప్రతి వంద కిలోమీటర్ల పాదయాత్రకు గుర్తుగా ప్రత్యేక హామీలు ఇచ్చాను. వైసీపీ నాయకుల అవినీతిని బయటపెట్టాను. ఒక్క ఛాన్స్ పేరుతో జగన్ చేస్తున్న దోపిడీ బయటపెట్టానని లోకేష్ అన్నారు.

## యాత్రను అడ్డుకునేందుకు కుట్రలు

యువగళం ప్రజాగళంగా మారింది. నేను పాదయాత్ర మొదలుపెట్టిన మొదటి రోజు నుండే సైకో జగన్ అడ్డుకోవడానికి స్కెచ్ లు వేశాడు. పోలీసుల్ని పంపాడు, పిల్ల సైకోలను పంపాడు. అయినా మనం తగ్గేదే లేదు అన్నాం. నా మైక్ లాక్కున్నారు ...అన్న ఎన్టీఆర్ ఇచ్చిన గొంతు ఆపే మగాడు పుట్టలేదు. ముందే చెప్పా సాగనిస్తే పాదయాత్ర... అడ్డుకుంటే దండయాత్ర. వాలంటీర్ల మీద కేసులు పెట్టాడు, నాయకుల మీద కేసులు పెట్టాడు, నా మీద కేసులు పెట్టాడు. అయినా యువగళం ఆగలేదు. ఆఖరికి మన రాముడు చంద్రబాబుని అరెస్ట్ చేసి యువగళం పాదయాత్ర ఆపాడు ఈ సైకో జగన్ అని లోకేష్ మండిపడ్డారు.

## చంద్రబాబును చూస్తే సైకోకి భయం

చంద్రబాబుని చూస్తే సైకోకి భయం. అందుకే అక్రమంగా అరెస్ట్ చేశాడు. సొంత అమ్మని చూసినా, సొంత చెల్లిని చూసినా సైకో జగన్ కి భయమే. సైకో అని ఎందుకు అంటున్నానో మీ అందరికీ స్పష్టంగా తెలియాలి. చంద్రబాబుపై ఎన్ని అక్రమ కేసులు పెట్టాడో మీరే చూసారు. స్కిల్ డెవెలప్మెంట్ కేసు, ఫైబర్ గ్రిడ్ కేసు, ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు, ఇసుక కేసు, లిక్కర్ కేసు... త్వరలో అన్న క్యాంటిన్ కేసు అంట. పేదలకు ఉచితంగా అన్నం పెట్టడం వలన రాష్ట్ర ఖజానా కి నష్టం వచ్చింది అని కేసు పెడతాడట. రాబోయే ఎన్నికల్లో సైకో ఓడిపోయిన తరువాత ఎక్కడ ఉంటాడని ప్రజలను అడుగుతూ లోకేష్ వ్యంగ్యంగా నాలుగు ఆప్షన్లు ఇచ్చారు. 1) హైదరాబాద్ ప్యాలస్ 2) బెంగళూరు ప్యాలస్ 3) తాడేపల్లి ప్యాలస్ 4) లండన్ పిచ్చాసుపత్రి.

## స్కిల్ కేసులో ఒక్క ఆధారమూ చూపలేదు

స్కిల్ కేసు లో ముందు రూ. 3 వేల కోట్ల అవినీతి అన్నారు, ఆ తరువాత తూచ్ 370 కోట్లే అన్నారు, ఇప్పుడు 27 కోట్లు అంటున్నారు. అవి కూడా పార్టీ అకౌంట్ లోకి వచ్చాయి అంటున్నారు. మూర్ఖుల్లారా.. అవి మా కార్యకర్తలు సభ్యత్వం కోసం చెల్లించిన రుసుము. 52 రోజులు చంద్రబాబుని జైల్లో బంధించారు. న్యాయానికి సంకెళ్లు వేసారు. ఒక్క ఆధారం అయినా చూపించారా? ఒక్క రూపాయి అవినీతి జరిగినట్టు రుజువు చెయ్యగలిగారా? వ్యవస్థల్ని మ్యానేజ్ చేసి చంద్రబాబుని 52 రోజులు జైల్లో పెట్టి సైకో జగన్ ఆనందం పొందాడు. హైకోర్టు లో నిజం గెలిచింది. బెయిల్ ఇస్తూ ఇచ్చిన ఆర్డర్ కాపీ చదివిన ఎవరికైనా జగన్ వ్యవస్థల్ని ఎలా నాశనం చేసాడో అర్థమయింది. నా పై కూడా అనేక కేసులు పెట్టారు, సీఐడీ విచారణకు పిలిచారు. ధైర్యంగా వెళ్లాను. ఎం పీక్కుంటారో పీక్కోమని చెప్పాను. తప్పు చేస్తే చంద్రబాబే నన్ను వదిలిపెట్టరని లోకేష్ స్పష్టం చేశారు.

## కార్యక్రమాలు ఆపేందుకే తప్పుడు కేసులు

దేవాలయం లాంటి పార్టీ కార్యాలయంపై సైకోలు దాడి చేసారు, మన రాముడు చంద్రబాబు ఇంటిపై దాడి చేసారు, మన నాయకుల్ని, కార్యకర్తల్ని చంపాడు, కేసులు పెట్టాడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ని రాష్ట్రంలో అడుగు పెట్టకుండా అడ్డుకున్నారు. అయినా మన పోరాటం ఆగలేదు. ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్ని ఇబ్బందులు పడినా ఓర్చుకున్నాం. ఒక పక్క నా యువగళం, మరోపక్క చంద్రబాబు భవిష్యత్తుకి గ్యారంటీ, మరో పక్క పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర తో సైకో భయంతో వణికిపోయాడు. ఈ మూడు కార్యక్రమాలు ఆపాలనే అక్రమ కేసులు పెట్టాడని లోకేష్ విమర్శించారు.

## అండగా నిలచిన వారికి ధన్యవాదాలు

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో ఆయన గొప్పతనం ప్రపంచానికి తెలిసింది. 53 రోజుల పాటు ప్రజా పోరాటం జరిగింది. గ్రామ స్థాయి నుండి మొదలు పెట్టి ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల్లో కూడా చంద్రబాబుకి మద్దతుగా ఉద్యమాలు జరిగాయి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, దేశవ్యాప్తంగా అనేకమంది నేతలు చంద్రబాబుకి మద్దతు ఇచ్చారు. చంద్రబాబు కుటుంబం, కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా ప్రజల్ని ప్రేమించారు. ఆయనకి ప్రజలు అండగా నిలబడటమే కాకుండా ఆయన చేసిన గొప్ప పనులు ఇప్పటి యువతకు తెలిసేలా చేసారు. ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యి నిజాన్ని గెలిపించిన అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నానని లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలు, దోపిడీదారులకు మధ్య యుద్ధం

పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం అని సైకో అంటాడు. ఇప్పుడు జరుగుతున్నది పేదలకు, దోపిడీ దారులకు మధ్య యుద్ధం. దోపిడీదారు రూ. 450 కోట్లతో విశాఖపట్నం లో రుషికొండ కి గుండు కొట్టేసి మరీ ప్యాలస్ కట్టుకున్నాడు. ఊరికో ప్యాలెస్ ఉంది. ఏది రూ. 500 కోట్లకు తక్కువ లేదు ఈయన పేదవాడు అంట. ఈ దోపిడీదారు పేదలకు కట్టిన ఇళ్లు ఎన్నో తెలుసా పూర్తి అవ్వనివి కూడా లెక్కేస్తే 450 కూడా ఉండవు. ఈ దోపిడీదారు పేదలకు కట్టే ఇళ్లు చిన్నపిల్లాడు చిటికిన వేలితో తోస్తే పడిపోతాయని లోకేష్ విమర్శించారు.

## పిచ్చోడి పాలనలో సామాజిక అన్యాయం

పిచ్చోడి పాలనలో జరిగిన సామాజిక అన్యాయం గురించి తలచుకుంటే బాధేస్తుంది. అమర్నాథ్ గౌడ్ లాంటి బీసీ బిడ్డలను ఎంత కిరాతకంగా చంపారో గుర్తుపెట్టుకోండి. డాక్టర్ సుధాకర్, డాక్టర్ అచ్చెన్న, డాక్టర్ అనితా రాణి, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, వరప్రసాద్, చీరాల లో కిరణ్, చిత్తూరు లో ఓం ప్రతాప్, ఇప్పుడు కొవ్వూరు లో మహేంద్ర ఎంత మంది ఎస్సీ బిడ్డల ప్రాణాలు తీశాడో గుర్తుపెట్టుకోండి. అబ్దుల్ సలాం, మిస్బా, హాజీరా బీ.. ఎంత మంది మైనార్టీ బిడ్డల ప్రాణాలు తీసాడో గుర్తుపెట్టుకోవాలని లోకేష్ అన్నారు.

## కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ జగన్

జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. జగన్‌కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్‌లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు.. ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు.. ఇంటి పన్ను బాదుడే బాదుడు.. చెత్త పన్ను బాదుడే బాదుడు.. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు.. నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న బీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జగన్ అని లోకేష్ అన్నారు.

## మహిళలకు జగన్ నమ్మకద్రోహం

జగన్ మహిళల్ని నమ్మించి మోసం చేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు రూ. 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తా అని మోసం చేసాడు. 2 వేల కి.మీ.ల పాదయాత్రలో మీ కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి మహాశక్తి ప్రకటించారని లోకేష్ వివరించారు. మహాశక్తి పథకం కింద... 1) ఆడబిడ్డ నిధి: 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం:- ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు. ఇద్దరు ఉంటే రూ.30 వేలు. 3) దీపం పథకం:- ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం:- మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.

## యువత భవితను దెబ్బతీసిన జగన్

యువత భవిష్యత్తు పై జగన్ దెబ్బకొట్టాడు. యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలి అని జగన్ కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు, డీఎస్సీ లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జీఓ 77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తామని లోకేష్ వెల్లడించారు.

## మోటార్లు బిగిస్తే పగులగొట్టండి!

జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పాలన లో క్రాప్ హాలిడే, అక్వా హాలిడే చూస్తున్నాం. జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. ఆ మీటర్లు రైతులకు ఉరితాళ్లు. మీటర్లు బిగిస్తే పగలగొట్టండి. టీడీపీ మీకు అండగా ఉంటుంది. రైతుల బాధలు చూసాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని లోకేష్ చెప్పారు.

## ఉద్యోగుల బకాయిలన్నీ చెల్లిస్తాం

జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. ఇప్పుడు జీపీఎస్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు. పోలీసులకు 4 సరెండర్ లీవులు, 8 టీఏ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జీపీఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జీపీఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది.

- (మిగతా వివరాలు 6లో)

# సంక్షోభాలకు ఎదురొడ్డి పోరాడే దమ్ము మాకుంది!

(5వ పేజీ తరువాయి)

ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని దివాలాకోరు ప్రభుత్వం ఇది. ఇప్పుడు ఏకంగా పోలీసులకు ఇచ్చే అలవెన్స్ కూడా కోతపెట్టాడు జగన్. 15 శాతం అలవెన్స్ కట్ చేసాడు. ఎస్ఐకి 10 వేలు, హెడ్ కానిస్టేబుల్ కి 8 వేలు, కానిస్టేబుల్ కి 6 వేలు కట్ చేసాడు. జగన్ తెచ్చిన జీఓ 79 రద్దు చేస్తాం. అలవెన్స్ యథాతథంగా ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.



## బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం

బీసీలు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూసాను. సైకోపాలనలో 26 వేల మంది బీసీలపై అక్రమ కేసులు పెట్టారు. నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు మాత్రం బీసీలకు ఇచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు జగన్ రద్దు చేసాడు. ఇదేనా జగన్ దళితులకు ఇచ్చే గౌరవం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తామని లోకేష్ స్పష్టం చేశారు.

## తూర్పుగోదావరి అంటే నాకు ఇష్టం

తూర్పుగోదావరి జిల్లా అంటే నాకు చాలా ఇష్టం. ఇక్కడికి ఎప్పుడు వచ్చినా ఈ పచ్చదనం, గోదావరి చూసి ఇక్కడే ఉండిపోవాలి అనిపిస్తుంది. తూర్పుగోదావరి జిల్లా ప్రజలు చూపించే మమకారం, వెటకారం రెండూ సూపర్. అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ఉన్న పుణ్యభూమి రాజోలు. ప్రముఖ పర్యాటక కేంద్రం రాజోలు. మంగళంపల్లి బాల మురళీ కృష్ణ , బయ్యా సూర్య నారాయణ మూర్తి, పట్టి కామమ్మ లాంటి గొప్ప వ్యక్తులు పుట్టిన గడ్డ రాజోలు అని లోకేష్ కొనియాడారు.

## జగన్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

ఎన్నికల ముందు రాజోలు నియోజకవర్గానికి జగన్ అనేక హామీలు ఇచ్చాడు. ఎన్నికల ముందు సఖినేటిపల్లి – నరసాపురం మధ్య గోదావరిపై వంతెన నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి... పదవీ కాలం ముగుస్తున్నా ఆ వంతెన పనులు మొదలు పెట్టలేదు. వరద సమయంలో ఈ ప్రాంతానికి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఏటిగట్లను పటిష్ట పరుస్తానని ప్రజలకు వాగ్దానం చేసి, ఇప్పటివరకు పనులు మొదలు పెట్టలేదు. రాజోలు శివారు మేకలపాలెంలో వరదల సమయంలో 180 కుటుంబాలవారికి పట్టాలిచ్చి, ఇళ్లు నిర్మిస్తామని జగన్ హామీ ఇవ్వగా, ఇప్పటివరకు ఆ హామీ నెరవేర్చలేదు. నియోజకవర్గంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ రథాన్ని దగ్ధం చేసిన దోషులను పట్టుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందింది. ఆలయ అభివృద్ధి కోసం రూ. 14 కోట్లు కేటాయిస్తానని జగన్ 2021లో ప్రకటించగా, ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని లోకేష్ విమర్శించారు.

## రాజోలును అవినీతి అడ్డాగా మార్చిన రాపాక

ఇక్కడ జనసేన శాసనసభ్యుడిగా ఎన్నికైన రాపాక వరప్రసాద్ వెన్నుపోటు పొడిచి వైసీపీ లో చేసి రాజోలుని అవినీతికి అడ్డాగా మార్చేసారు. మలికిపురం మండలం కత్తిమండలో 5 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో సుమారు రూ.2 కోట్లతో అధునాతన భవనాన్ని నిర్మించుకున్నారు. ఆ ఇంటికి రోడ్డుకోసం రూ.20 లక్షల ఎంపీ లాడ్స్ నిధులు వినియోగించారు. చింతలమోరి సముద్రతీరంలో పేదలకు చెందిన 15 ఎకరాలకు పైగా భూములను ఆక్రమించారు. గతంలో దిండి ఇసుక రీచ్ ను ఎమ్మెల్యే కుమారుడు వెంకట్రావు నిర్వహించారు. అంతర్వేది నుండి కరవాక వరకు సుమారు 10 గ్రామాలలో ఎంతో విలువైన ఖనిజ సంపదను ఇసుక రాంపుల ద్వారా అధికారపార్టీ నాయకులు అడ్డగోలుగా దోచేస్తున్నారు. అంగన్ వాడీ, విద్యుత్ శాఖలో ఆపరేటర్ పోస్టులకు రూ.50 వేల నుంచి రూ.5 లక్షలు వసూలు చేశారని లోకేష్ ధ్వజమెత్తారు.

## సొసైటీల భూములు కొట్టేసేందుకు కుట్ర

రాజోలు నియోజకవర్గ పరిధిలో సముద్రతీర ప్రాంతంలో 22 చదరపు కి.మీ.ల పరిధిలో నిరుపేద దళితులు, మత్స్యకారులకు చెందిన భూములను ఏవీఆర్ ఆయిల్స్ పేరిట కొల్లగొట్టేందుకు ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే కేసనపల్లి, బట్టేలంక ప్రాంతంలో ఎస్సీ సొసైటీ భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించగా, అక్కడి దళితులు ఆందోళనలు చేస్తున్నారు. ప్రభుత్వ సలహాదారు, ప్యాలస్ బ్రోకర్ సజ్జల రామకృష్ణారెడ్డి నేతృత్వంలో అత్యంత విలువైన తీర ప్రాంత భూములను కొట్టేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

## సెంటు పట్టాల పేరుతో దోపిడీ

సెంటు పట్టా పేరుతో పేదలకు ఇచ్చిన ఉచిత ఇంటి స్థలాల్లో వేల కోట్ల అవినీతి జరిగింది. పట్టాలు ఇచ్చిన భూములను అంతకుముందు తక్కువ రేటుకు కొనుగోలు చేసి ప్రభుత్వానికి మూడు రెట్లు అధికంగా అమ్మి వైసీపీ నేతలు భారీ అవినీతికి పాల్పడ్డారు. ఈ స్థలాలు నదీ పరివాహక ప్రాంతం, చెరువులు, శ్మశానాలు, పల్లపు ప్రాంతాల్లో ఇవ్వడంతో పేదలు ఇల్లు కట్టుకుని పరిస్థితి లేదు. దాతలు ఇచ్చిన స్థలంలో దశాబ్ధాల క్రితం ఏర్పాటుచేసిన మల్కిపురం కళాశాల భూములపై అధికార పార్టీ నేతల కన్నుపడింది. కళాశాలలో ఉన్న లెక్చరర్లను ఒక్కొక్కరిగా బదిలీ చేసి మూసివేతకు ప్రయత్నిస్తున్నారు. మల్కిపురం కళాశాల ఆస్తుల విలువ ప్రస్తుత మార్కెట్ ప్రకారం సుమారు రూ. 500 కోట్లవరకు ఉందని లోకేష్ అన్నారు.

## కొబ్బరి రైతులను ఆదుకుంటాం!

తూర్పుగోదావరి జిల్లా లో వరి, ఆక్వా, కొబ్బరి రైతులు పడుతున్న కష్టాలు నాకు తెలుసు. మీ పెట్టుబడి ఖర్చు తగ్గించి గిట్టుబాటు ధర వచ్చే బాధ్యత నేను తీసుకుంటా. సముద్రం ముందుకు వచ్చి, పచ్చటి కొబ్బరి చెట్లు ఉప్పు నీటి ప్రవాహం కారణంగా వందలాది ఎకరాలలో కొబ్బరి చెట్లు సర్వనాశనమవు తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కొబ్బరి రైతులను ఆదుకుంటాం. గోదావరి నది చెంతనే ఉన్నా రాజోలు నియోజకవర్గంలో తీవ్రమైన తాగునీటి సమస్య ఉంది. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రజలకు రక్షిత నీరు అందడం లేదు. టీడీపీ– జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే సురక్షిత తాగునీరు అందిస్తాం. నియోజకవర్గంలో డ్రైనేజీ వ్యవస్థను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట కాలువల్లో గుర్రపు డెక్క ఎక్కువగా ఉండటం వలన రైతులకు ప్రధాన సమస్యగా ఉంది. పంట కాలువలు శుభ్రం చేయిస్తాం.

## ఆక్వా రైతులకు రూ.1.50 కే విద్యుత్

నియోజకవర్గంలో ప్రధానంగా ఆక్వా రైతుల చెరువులకు ఇస్తున్న కరెంట్ చార్జీలు విపరీతంగా పెంచటం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గంలో పెద్దఎత్తున ఆక్వా సాగు చేస్తున్న రైతులకు యూనిట్, జోన్లతో సంబంధం లేకుండా యూనిట్ రూ.1.50 కే విద్యుత్ ను అందిస్తాం. రాజోలు ఏరియా హాస్పిటల్ లో డాక్టర్లు, సరైన వైద్య సదుపాయాలు లేక ఇక్కడ ప్రజలు అమలాపురం గానీ, కాకినాడ గానీ వెళ్లాల్సి వస్తోంది. స్థానికంగా పేదలకు వైద్యం అందే పరిస్థితులు లేవని లోకేష్ అన్నారు.

## ఇంటింటికీ తాగునీటి కుళాయి అందిస్తాం

గత తెలుగుదేశ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు రూ.1500 కోట్లతో అభివృద్ధి చేసారు. నియోకజకవర్గానికి రక్షిత నీరు అందించేందుకు రూ.100 కోట్ల తో మంచినీటి పథకాన్ని మంజూరు చేయించారు. వైసీపీ ప్రభుత్వం ఆ పథకాన్ని మూలనబెట్టింది. భూగర్భ జలాలు కలుషితమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రక్షిత మంచినీటి పథకాన్ని పూర్తిచేసి, ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## డ్రైనేజి వ్యవస్థను ఆధునీకరిస్తాం

నియోజకవర్గంలో డ్రైనేజి వ్యవస్థను ఆధునీకరించి రైతుల కష్టాలను తొలగిస్తాం. నియోజకవర్గంలో 3 మండలాలకు సంబంధించిన రైతులకు ప్రధాన సమస్యగా ఉన్న శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ 14 కి.మీ.ల మేర డ్రెడ్జింగ్ పనులు నిర్వహించాల్సి ఉంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పనులు చేపట్టి రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం. రాజోలు ఏరియా హాస్పిటల్ ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, డాక్టర్లను నియమించి స్థానిక ప్రజలకు ఇక్కడే వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకుంటామని లోకేష్ చెప్పారు.

## 5 గురు మంత్రులయ్యారు... ఏం లాభం?

తూర్పుగోదావరి జిల్లా నుండి ఐదుగురు మంత్రులు అయ్యారు. కానీ జిల్లాకి చేసింది సున్నా. ఒక మంత్రి పేషీలో జీతాలు ఇవ్వలేదని పేషీకి తాళం వేసారు. ఇంకో మంత్రి ఖజానా కు కన్నం వేస్తే ఉద్యోగం పోయింది. మిగిలిన వాళ్లకు అసలు వారి శాఖ ఏంటో కూడా తెలియదు. తూర్పుగోదావరి జిల్లా లో జగన్ గుంతల పథకం తో ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే తారు రోడ్డు కాకుండా మేజర్ రోడ్లను సిమెంట్ రోడ్లుగా మారుస్తాం. మత్స్యకారులకు ఇచ్చే అన్ని సంక్షేమ కార్యక్రమాలను జగన్ రద్దు చేసాడు. టీడీపీ– జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే మత్స్యకారులను ఆదుకుంటామని లోకేష్ అన్నారు.







చైతన్యరథం



# బాధితులకు ఇచ్చిన హామీలు అమలుకాలేదు: గెయిల్ బాధితులు

పి.గన్నవరం నియోజకవర్గం నగరం గ్రామానికి చెందిన ఓఎన్‌జీసీ – గెయిల్ బాధితులు యువనేత నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 2014 జూన్ 27న మా గ్రామంలోని ఓఎన్జీసీ–గెయిల్ పైపులైన్ల బ్లాస్టింగ్ జరిగింది. ఈ ప్రమాదంలో 22 మంది చనిపోయారు, అనేక మంది క్షతగాత్రులయ్యారు. నష్టపోయిన వారికి అప్పటి టీడీపీ ప్రభుత్వ చొరవతో ఒక్కొక్కరికి రూ.25 లక్షలు పరిహారం అందించింది. అయితే గెయిల్ యాజమాన్యం బాధితులు, గ్రామస్తులకు అప్పట్లో ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదు. పేలుడులో 80 శాతం కాలిపోయిన వారికి ప్లాస్టిక్ సర్జరీ చేయిస్తామని చెప్పి చేయించలేదు. గ్రామాన్ని దత్తత తీసుకుంటామని హామీ ఇచ్చి నేటికీ తీసుకోలేదు. పేలుడు ధాటికి బీటలు వారిన ఇళ్ల స్థానంలో కొత్తవి కట్టిస్తామని చెప్పి, నేటికీ నిర్మించలేదు. పేలుడులో ధ్వంసమైన దేవాలయ నిర్మాణానికి రూ.80 లక్షలు అంచనా వేసి, రూ.30 లక్షలే ఇచ్చారు. గ్రామంలో ఫైర్ స్టేషన్ నిర్మిస్తామని చెప్పి, ఏర్పాటు చేయలేదు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మించి నిరుద్యోగులను ఆదుకుంటామని చెప్పి పట్టించుకోలేదు. పీ.హెచ్.సీ ని 100 పడకల ఆసుపత్రిగా మారుస్తామని చెప్పి చేయలేదు. బ్లాస్టింగ్ సమయంలో నష్టపోయిన రైతులకు సారం కోల్పోయిన పొలాల్లో మట్టి కూడా తోలలేదు. గ్రామస్తులకు ఉచిత గ్యాస్, కరెంటు ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదు. ముస్లిం పంజాకు చెందిన 17.50 ఎకరాల్లో గెయిల్, ఓఎన్జీసీ ఆఫీసులు ఉన్నాయి, వాటికి పరిహారం చెల్లించడం లేదు. తొలగించిన పంజా స్థానంలో కొత్త పంజాను నిర్మించలేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలి.

### హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు కృషిచేస్తాం

ప్రమాదం జరిగిన పదేళ్లు కావస్తున్నా ఓఎన్ జీసీ – గెయిల్ అధికారులు ఇప్పటివరకు బాధితులను ఆదుకోకపోవడం దురదృష్టకరం. ఈ ప్రాంత ప్రజలు వ్యక్తిగతంగా తమకు కష్టనష్టాలు ఉన్నప్పటికీ దేశాభివృద్ధి దష్ట్యా ఓఎన్ జీసీ– గెయిల్ సంస్థలకు తమవంతు సహకారం అందిస్తూ వస్తున్నారు. ప్రమాదం సంభవించినపుడు బాధితులను ఆదుకోవాల్సిన పూర్తి బాధ్యత చమురు సంస్థలదే. టీడీపీ అధికారంలోకి వచ్చాక పేలుడులో ధ్వంసమైన దేవాలయాలు, ముస్లిం పంజాల స్థానంలో కొత్తవి నిర్మిస్తాం. ఓఎన్జీసీ – గెయిల్ అధికారులతో మాట్లాడి బాధితులు, నగరం గ్రామస్తులకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు కృషిచేస్తాం.



# లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తిచేయాలి: అప్పనపల్లి గ్రామ రైతులు

పి.గన్నవరం నియోజకవర్గం అప్పనపల్లి గ్రామరైతులు యువనేత నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అప్పనపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఒక్క సంవత్సరంలోనే పూర్తి చేస్తానని హామీ ఇచ్చిన జగన్... పదవీ కాలం పూర్తి కావస్తున్నా ఇప్పటికీ పూర్తిచేయలేదు. మీరు అధికారంలోకి వచ్చాక అప్పనపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తిచేయాలి. అప్పనపల్లి, మానేపల్లి, పెదపట్నం, పెదపట్నంలంక, దొడ్డవరం గ్రామాల్లో తాగునీరు, కొబ్బరి పంటకు సాగునీరు అందించాలి. ఓఎన్జీసీ పైపులైన్లు వల్ల 2వేల ఎకరాల్లోని భూగర్భ జలాలు కలుషితమయ్యాయి. భూగర్భ జలాలన్నీ పూర్తిగా ఉప్పుగా మారిపోయాయి. బోర్లు, బావులు తవ్వుకునే పరిస్థితి లేదు. అప్పనపల్లి, పెదపట్నంలంక, పాసర్లపూడి, బీ దొడ్డవరం గ్రామాల్లోని లంక భూములు వరదలకు కోతకు గురవుతున్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక రివిట్మెంట్ నిర్మించి గ్రామాలు కోతకు గురికాకుండా కాపాడాలి. కోనసీమలో కొబ్బరిసాగు తగ్గడం వల్ల కార్మికులు ప్రక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లిపోతున్నారు. కొబ్బరి కాయలకు గిట్టుబాటు ధర కల్పించాలి. కొబ్బరి రైతులు, కాయర్ పరిశ్రమకు పవర్ సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాలి. కొబ్బరి అనుబంధ పరిశ్రమల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు ఓ యూనిట్ ఏర్పాటు చేసి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

### ప్రాజెక్టు పూర్తిచేసి సాగు, తాగునీటి సమస్యలు పరిష్కరిస్తాం

మాటతప్పడం, మడమ తిప్పడం జగన్మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. అయిదేళ్లలో ఒక్క సాగునీటి ప్రాజెక్టును కూడా పూర్తిచేయకపోగా, కరెంటు బిల్లులు కట్టలేక గతంలో నిర్మించిన ఎత్తిపోతల పథకాలను పాడుబెట్టిన దివాలాకోరు ముఖ్యమంత్రి జగన్. అధికారంలోకి వచ్చాక అప్పనపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తిచేసి సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరిస్తాం. లంక గ్రామాలు కోతకు గురికాకుండా రివిట్మెంట్ నిర్మిస్తాం. కొబ్బరి రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపడతాం, ఉపాధి అవకాశాలు పెంచుతాం.

# మా భూమిని లాక్కోవాలని చూస్తున్నారు: పేరూరు రజకులు

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం పేరూరు గౌరీశంకర రజక సేవాసంఘం ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో 200 సంవత్సరాలుగా రజక వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నాం. మాకు సంబంధించి తాత ముత్తాతల కాలం నుండి 3 ఎకరాల ఖాళీస్థలం ఉంది. ఎకరం స్థలంలో బట్టలు ఉతుక్కుంటూ, మిగిలిన స్థలంలో బట్టలు ఆరబెట్టుకుంటున్నాం. అధికార పార్టీకి చెందిన కొంత మంది మా భూమిని లాక్కోవాలని చూస్తున్నారు. టీడీపీ పాలనలో మాకు ఇస్త్రీ పెట్టెలు, పనిముట్లు అందించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక మాకు ఎలాంటి సాయం అందలేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా భూమికి పట్టా ఇప్పించి మా జీవనోపాధిని కాపాడాలి.

### ఆక్రమణల చెరనుంచి విడిపించి, ఆయా సొసైటీలకే అప్పగిస్తాం

అధికారంలోకి వచ్చాక రూ.75,760 కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించిన బీసీ ద్రోహి జగన్మోహన్ రెడ్డి. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆదరణ పథకం ద్వారా 90శాతం సబ్సీడీపై రూ.964 కోట్ల విలువైన పనిముట్లు అందిస్తే, జగన్ ఆ పథకాన్ని రద్దుచేసి తీరని అన్యాయం చేశాడు. రజకుల జీవనాధారమైన చెరువులను కబ్జా చేయాలని చూడటం దుర్మార్గం. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రజకులు వృత్తిచేసుకునే చెరువులన్నింటినీ ఆక్రమణల చెరనుంచి విడిపించి, ఆయా సొసైటీలకే అప్పగిస్తాం.

# 90 శాతం సబ్సిడీపై వలలు, పడవలు, మోపెడ్‌లు అందజేయాలి

## బోడసకుర్రు మత్స్యకారులు

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం బోడసకుర్రుకు చెందిన మత్స్యకారులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పిం చారు. చేపలవేటపై ఆధారపడి జీవించే మత్స్యకారులందరికీ 90 శాతం సబ్సిడీపై వలలు, పడవలు, మోపెడ్ లు అందజేయాలి. పడవలపై ఇసుక తీసుకునే ర్యాంపులను స్థానికంగా ఉండే మత్స్యకార సొసైటీలకే రాయితీపై ఇవ్వాలి. గతంలో ఆదరణ పథకంలో పనిముట్లకు వాటా చెల్లించిన మత్స్యకారులకు మీరు అధికారంలోకి వచ్చాక వలలు, పడవలు ఇప్పించాలి. కోనసీమలోని అన్ని అగ్నికుల క్షత్రియ గ్రామాలకు జీఎస్ పీసీ ద్వారా పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలి. అగ్నికుల క్షత్రియులు నివసించే గ్రామాలకు చేర్చి ఉన్న పఠ్ర భూములకు డీ పట్టాలు అందజేయాలి. అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ పదవిని అగ్నికుల క్షత్రియులకే కేటాయించాలి. అంతర్వేది ఆలయ భూముల దురాక్రమణలపై జ్యుడీషియల్ కమిటీతో విచారణ జరిపి ఆస్తులను పరిరక్షించాలి. కోనసీమలోని అగ్నికుల క్షత్రియులకు స్థానికంగా రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి. తీరప్రాంతాల్లో అగ్నికుల క్షత్రియులు పక్కా ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల చొప్పున వడ్డీలేని రుణాలను అందజేయాలి.

### తప్పకుండా అందజేస్తాం

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మత్స్యకారులతోపాటు బీసీ కులాల వారందరినీ దారుణంగా మోసగించాడు. బీసీలు, వృత్తి పనివారల కోసం గత ప్రభుత్వం అమలు చేసిన ఆదరణ వంటి పథకాలను రద్దుచేసి తీరని ద్రోహం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆదరణ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టి చేతులవృత్తుల వారికి గతంలో మాదిరి పనిముట్లు అందజేస్తాం. మత్స్యకారులకు సబ్సిడీపై బోట్లు, వలలు అందజేస్తాం. అగ్నికుల క్షత్రియ సొసైటీలకు రాయితీపై ఇసుక ర్యాంపులు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తాం. తీరప్రాంతంలో నివసించే మత్స్యకారుల గృహ నిర్మాణానికి బ్యాంకర్లతో మాట్లాడి తక్కువ వడ్డీకి రుణసౌకర్యం కల్పిస్తాం. దామాషా ప్రాతిపదికన అగ్నికుల క్షత్రియులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తాం.










## అంబేద్కర్ ఆశించిన రాజ్యాంగ ఫలాలు

# రాష్ట్రంలో పేదలకు అందడం లేదు: అచ్చెన్నాయుడు

**తెదేపా ప్రధాన కార్యాలయంలో 74వ రాజ్యాంగదినోత్సవ వేడుకలు ● ముఖ్య అతిధిగా పాల్గొన్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**





అమరావతి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశించిన రాజ్యాంగ ఫలాలు మన రాష్ట్రంలో పేదలకు అందడం లేదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రాజ్యాంగం ఎంత చెడ్డదైనా పాలకుడు మంచివాడైతే అది మంచి ఫలితాలు ఇస్తుంది.. రాజ్యాంగం ఎంత మంచిదైనా పాలకుడు చెడ్డవాడైతే అది చెడ్డ ఫలితాలు ఇస్తుందని డాక్టర్ అంబేద్కర్ ఆనాడే చెప్పారు.. దీన్ని బట్టి జగన్ మోహన్ రెడ్డి లాంటి దుర్మార్గులు ఉంటారని నాడే అంబేద్కర్ ఊహించారని అచ్చెన్నాయుడు అన్నారు. మంగళగిరి లోని టీడీపీ జాతీయ కార్యాలమంలో 74వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అచ్చెన్నాయుడు మాట్లాడుతూ దేశంలోని ప్రతీ వ్యక్తికి కుల, మత భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించాలని నాడు అంబేద్కర్ తలచారన్నారు. నాడు అంబేద్కర్ కలలు కన్న రాజ్యాంగ ఫలాలు నేడు రాష్ట్రంలో కాల రాయబడుతున్నాయి. దళిత–గిరిజనులపై దాడులు అరికట్టాలని నాడు తెలుగుదేశం ప్రభుత్వం జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు చేసి వారి రక్షణ చర్యలకు అనేక చట్టాలు తీసుకొచ్చింది. జగన్‌రెడ్డి పాలనలో పేదలకు అంబేద్కర్ ఆశించిన రాజ్యాంగ ఫలాలు అందకపోవడమే కాకుండా వారిపై దుర్మార్గమైన దమనకాండ కొనసాగుతోంది. వైకాపా పాలనలో 28మంది ఎస్సీలను పొట్టన పెట్టుకున్నారు. భారత రాజ్యాంగం రాష్ట్రంలో అమలు జరగాలంటే, హరిజన, గిరిజన, బడుగు వర్గాలు ఈ రాష్ట్రంలో తలెత్తుకు తిరగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని అధికారం నుంచి దింపాలి. తెలుగుదేశంపార్టీ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను త్రికరణశుద్ధిగా అమలు చేస్తే దాన్ని జగన్ రెడ్డి నిర్వీర్యం చేశాడు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 50 వేల ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను జగన్‌రెడ్డి భర్తీ చేయడం లేదు. తెలుగుదేశం ప్రభుత్వం దళితులకు ఇచ్చిన భూములను సైతం జగన్‌రెడ్డి లాక్కున్నాడు. రాజ్యాంగం ప్రసాదించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలంటే పేదల పార్టీయైన టీడీపీ అధికారంలోకి రావాలని అచ్చెన్నాయుడు ఉద్ఘాటించారు.

### ప్రపంచ దేశాలన్నింటిలో భారత రాజ్యాంగం అత్యుత్తమమైనది: వర్ల రామయ్య-తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు

డాక్టర్ అంబేద్కర్ అన్ని దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ప్రపంచ దేశాల్లోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని దేశానికి ఇచ్చారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. అటువంటి రాజ్యాంగానికి రాష్ట్రంలో విలువ లేదు. జగన్ మోహన్ రెడ్డి రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తున్నాడు. వేల కోట్ల రూపాయలు దోపిడీ చేసి 16 నెలలు జైల్లో ఉన్న జగన్ మోహన్ రెడ్డి లాంటి వ్యక్తులు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులు అవుతారని మన రాజ్యాంగ నిర్మాతలు ఊహించి ఉండరు. ఇలాంటి వ్యక్తులు అధికార పగ్గాలు చేపడతారని నాడు అంబేద్కర్ ఊహించి ఉంటే ఇలాంటి వారు అధికారంలోకి రాకుండా రాజ్యాంగంలోనే ఏదో ఒక మెలిక పెట్టేవారు. జగన్ మోహన్ రెడ్డి లాంటి అవినీతిపరులు అవినీతి సొమ్ముతో ఎన్నికల ఫలితాలను కూడా తారుమారు చేస్తున్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే జగన్ మోహన్ రెడ్డి లాంటి నేరచరితులు అధికారం చేపట్టకుండా రాజ్యాంగాన్ని సవరించుకోవాలి. అవినీతిపరులకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉంది. జగన్ మోహన్ రెడ్డి లాంటి అవినీతిపరుడు పదేళ్ల నుంచి బెయిల్ మీద ఎలా బయట ఉండగలిగారు అని అత్యున్నత న్యాయస్థానం కూడా సమీక్షించుకోవాలి. సీబీఐ పాత్రపై కూడా అత్యున్నత న్యాయస్థానం సమీక్ష జరపాలి. అవినీతిపరుడు జగన్ మోహన్ రెడ్డి జైలుకు పోవడం ఖాయమని వర్ల అన్నారు.

### అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని జగన్ రెడ్డి కాలరాస్తున్నాడు: ఎం.ఎస్ రాజు

డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంతో అందరికీ సమాన హక్కులు కల్పించారని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎస్ రాజు అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని జగన్ రెడ్డి కాలరాస్తున్నాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవస్థలను మేనేజ్ చేస్తూ రాజ్యాంగాన్ని చెరపట్టాడు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలపై జగన్ రెడ్డి ప్రభుత్వం దాడులు చేయిస్తోంది. జగన్ రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులను రద్దు చేస్తున్నారు. దిశ చట్ట ప్రచార సభ నిర్వహించిన రాజమండ్రిలోనే దళిత బిడ్డ అత్యంత కిరాతకంగా అత్యాచారానికి గురయ్యింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై దాడులు జరుగుతున్నా ముఖ్యమంత్రి వాటిని అరికట్టే ప్రయత్నం చేయడం లేదు. జగన్ రెడ్డి లాంటి నియంతలను తరిమికొట్టి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే తెలుగుదేశం ప్రభుత్వాన్ని తీసుకురావాలని రాజు పిలుపుఇచ్చారు.

### రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే చంద్రబాబు నాయుడి పాలన రావాలి: పిల్లి మాణిక్యాల రావు

అధికారం ఎవరి చేతుల్లో ఉన్నా రాజ్యాంగాన్ని అనుసరించే పాలన చేయాలని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు అన్నారు. రాజ్యాంగం లేని రోజుల్లో దళితులపై జరిగిన దాడులు నేడు జగన్ రెడ్డి పాలనలో జరుగుతున్నాయి. ఏపీలో దళితులపై జరుగుతున్నన్ని దాడులు 29 రాష్ట్రాలలో ఎక్కడా జరగడం లేదు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే చంద్రబాబు నాయుడి పాలన రాష్ట్రంలో తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అఖిల్, గొట్టిముక్కల కోటేశ్వర్ రావు, రాష్ట్రపార్టీ కార్యదర్శి దేవతోటి నాగరాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధారు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

### జగన్‌రెడ్డి పాలనలో మహిళలకు రక్షణ లేదు: పీతల సుజాత

డాక్టర్ అంబేద్కర్ మహిళా హక్కుల కోసం హిందూ కోడ్ బిల్లు తీసుకురావడం కోసం ఎంతో శ్రమించారని మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. జగన్ రెడ్డి పాలనలో మహిళలకు రక్షణ లేదు. మహిళలకు రక్షణ కల్పించిన నాయకుడు చంద్రబాబు నాయుడు. జగన్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అందడం లేదు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 50 వేల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయడం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు గతంలో అమలు చేసిన పథకాలు మరలా అమలు కావాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు.

# సర్వీసు నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న అధికారులను వదిలేది లేదు: అశోక్‌బాబు

- **డిప్యుటేషన్ పై వచ్చిన వాసుదేవరెడ్డి, వెంకటరెడ్డి జగన్ ఆడమన్నట్లు ఆడుతున్నారు**
- **జగన్ దోపిడీకి పూర్తిగా సహకరిస్తున్నారు**
- **నిబంధనల ఉల్లంఘనలపై విచారణ జరిపించి శిక్షించి తీరుతాం**

అమరావతి: సర్వీసు నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న అధికారులను వదిలేది లేదని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు స్పష్టంచేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో అశోక్‌బాబు మాట్లాడుతూ డిప్యుటేషన్‌పై రాష్ట్ర సర్వీసులకు వచ్చిన వాసుదేవరెడ్డి,వెంకటరెడ్డిలు నిబంధనలు ఉల్లంఘించి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆడమన్నట్లు ఆడుతున్నారని మండిపడ్డారు. వారి ఆగడాలకు అడ్డూ, అదుపు లేకుండా పోయింది. సొంత రాష్ట్రంలో పనిచేయాలన్న కోరికతో కేంద్ర, ఇతర రాష్ట్రాల సర్వీసుల్లో ఉన్న అనేక మంది తెలుగు అధికారులు డిప్యుటేషన్‌పై ఆంధ్రప్రదేశ్‌కు వస్తుంటారు. అయితే స్వరాష్ట్రాలకు వచ్చినప్పుడు వారికి అత్యంత కీలకమైన, ప్రాధాన్యమైన పోస్టులు ఇవ్వకూడదన్న సంప్రదాయం ఉంది. కానీ జగన్‌రెడ్డి మాత్రం వాసుదేవరెడ్డికి ఏపీ బేవరేజేస్ కార్పొరేషన్ ఎండీగా,వీజీ వెంకటరెడ్డికి గనులశాఖ డైరెక్టర్‌గా కీలక పోస్టులు కట్టబెట్టారు. వీరైతేనే జగన్‌రెడ్డి చెప్పినట్టు ఆడుతారని ప్రభుత్వ పెద్దలకు వేల కోట్ల ఆదాయం తెచ్చిపెట్టే ఈ రెండు శాఖలను వారికి కట్టబెట్టారు. ఇండియన్ కోస్ట్‌గార్డ్‌లో పనిచేసే వెంకటరెడ్డిని గనుల శాఖ డైరెక్టర్‌గా, ఏపీఎండీసీ ఎండీగా రెండు కీలకమైన పదవుల్లో నియమించారు. దీంతో ఇసుక, మైనింగ్‌లో వేల కోట్ల రూపాయలు జగన్‌రెడ్డి దోచుకునేందుకు వెం కటరెడ్డి పూర్తిగా నిబంధనలు ఉల్లంఘించి మరీ సహకరించారు. ఇసుక దోపిడీని ఎండగడుతున్నందుకు టీడీపీ అధినేత చంద్రబాబుపై తప్పుడు కేసు నమోదు చేయించారు. టీడీపీ హయాంలో అమలు చేసిన ఉచిత ఇసుక విధానం వల్ల ప్రభుత్వానికి నష్టం జరిగిందంటూ వెంకటరెడ్డితో సీఐడీకి తప్పుడు ఫిర్యాదు ఇప్పించి కేసు నమోదు చేశారన్నారు. ఇక వాసుదేవరెడ్డి ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీసు(ఐఆర్‌టీఎస్) అధికారి. జగన్ సర్కారు వచ్చాక 2019 సెప్టెంబరు 13న ఈయన్ను బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా నియమించారు. ఈయన వచ్చిన తర్వాతే మద్యం వ్యాపారం విధివిధానాలను మార్చి ప్రభుత్వమే మద్యం అమ్మేలా ఏర్పాట్లు చేసి జగన్‌రెడ్డికి వేల కోట్ల ఆదాయం వచ్చేలా ప్రణాళిక రూపొందించారు. పాపులర్, నాణ్యమైన మద్యం బ్రాండ్లు నిషేదించి జగన్ బినామీ కంపెనీల్లో తయారయ్యే నాసిరకం మద్యం బ్రాండ్లు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మద్యం డిస్టిలరీలన్నీ అధికార పార్టీ ముఖ్య నేత సన్నిహితుల నియంత్రణలోకి వెళ్లాయి. మద్యం తయారీ, అమ్మకాల్లో నాణ్యత, పారదర్శకతను పాటించేలా చర్యలు తీసుకోవలసిన వాసుదేవరెడ్డి వైసీపీ పెద్దలకు సహకరిస్తున్నాడు. మద్యంలో మోతాదుకు మించిన డోసులో విషకారకాలు ఉన్నాయి. కల్తీ మద్యం తాగి అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. కానీ వాసుదేవరెడ్డి మాత్రం పారదర్శంగా నాణ్యమైన మద్యం అమ్ముతున్నామంటూ జగన్ రెడ్డిపై స్వామి భక్తిని ప్రదర్శిస్తున్నారు.



దేశం మొత్తం డిజిటల్ పేమెంట్స్ వాడుతుంటే ఏపీలోని మద్యం షాపుల్లో మాత్రం కేవలం నగదు చెల్లింపులే స్వీకరిస్తున్నారు. దీంతో మద్యంపై ఎంత ఆదాయం వచ్చింది? ఎంత ఖజానాకు జమయిందో అసలు లెక్కలే లేవు. వీటిన్నిటి నుంచి తప్పించుకునేందుకు చంద్రబాబు నాయుడుపై జగన్ రెడ్డి ఆదేశాలతో వాసుదేవరెడ్డి గతంలో మద్యం పాలసీలో అక్రమాలు జరిగాయంటూ తప్పుడు కేసు పెట్టారు. సర్వీస్ రూల్స్ కి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వాసుదేవరెడ్డి, వెంకటరెడ్డి.. భవిష్యత్ లో తగిన మూల్యం చెల్లించక తప్పదు. టీడీపీ అధికారంలోకి రాగానే బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా వాసుదేవరెడ్డి, గనులశాఖ డైరెక్టర్‌గా వెంకటరెడ్డి చేసిన ఘనకార్యాలన్నీ సమీక్షించి, విచారణ జరిపించి, తప్పకుండా శిక్షిస్తామని అశోక్ బాబు స్పష్టం చేశారు.

చైతన్యరథం

# ఎన్ని దుర్మార్గాలు చేస్తే జగన్ ఈ స్థాయికి వచ్చాడు: అచ్చెన్నాయుడు

అమరావతి: చేయాల్సిన దుర్మార్గాలన్నీ చేసి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నేడు లక్షల కోట్ల రూపాయలకు అధిపతి అయ్యారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో అచ్చెన్నాయుడు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవలి కాలంలో జగన్ రెడ్డి ఏ సభకు వెళ్లినా తాను అత్యంత పేదవాడిని అని మాట్లాడుతున్నారన్నారు. నిజమే.. 20 సంవత్సరాల క్రితం పేదవాడిగా ఉన్న జగన్ నేడు లక్షల కోట్లకు పడగలెత్తారు. 2003లో వైఎస్ఆర్ కుటుంబం కడు పేదది. అందులో ఎటువంటి సందేహం లేదు. 2003లో వైఎస్ఆర్ ఫ్యామిలీ ఐటీ రిటర్నులు చూస్తే అర్థమౌతుంది. జగన్ ఎన్నో దుర్మార్గాలు చేసి ఈ స్థాయికి వచ్చాడు. 2003లో ఐటీ రిటర్నుల ప్రకారం వైఎస్ కుటుంబ ఆస్తి రూ. 9,19,951 మాత్రమే. జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, తన అధికారాన్ని ఉపయోగించుకొని కోట్లాది రూపాయలు వెనకేసుకున్నారు. ఆ అవినీతిని చట్టబద్ధం చేస్తూ ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో జగన్ లక్షల కోట్ల రూపాయలు దిగమింగారు. సహజ వనరులను కూడా దోచుకుతింటున్నారు. లక్ష కోట్లు దోచుకున్నట్లు సాక్షాధారాలు చూపినా.. ప్రెస్ మీట్ లు పెట్టి చెప్పినా వైసీపీ నాయకులు నోరు మెదపరు. అధికారంలోకి వచ్చాక ప్రజానీకానికి సేవ చేయాలిగానీ.. జగన్ లాగ మోసం చేయకూడదు. ప్రజా ప్రతినిధులు ఎప్పుడూ సంక్షేమం కోసం పనిచేయాలి గాని సంక్షోభం సృష్టించకూడదు. ఎప్పుడూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోరాలి. నాలుగున్నర సంవత్సరాల్లో జగన్, జగన్ కుటుంబం, అతడి మనుషులు దోచుకున్నదానిపై హైకోర్టులో పిల్ వేస్తే నోటీసులు కూడా జారీ చేసింది. దీనికి సమాధానం చెప్పే ధైర్యం వైసీపీ నాయకులకు ఉందా? పదేళ్లుగా జగన్ బెయిల్ పై తిరుగుతున్నారు. నేడు అధికారం, డబ్బు ఒకటయ్యాయి. ఎవరిపైనయినా సరే చిన్న జేబుదొంగతనం కేసు నమోదైతే జైల్లో వేస్తారు. అయితే జగన్ మాత్రం తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని నాలుగు లక్షల కోట్ల ప్రజాధనాన్ని




దోచుకున్నా.. బెయిల్ పై పది సంవత్సరాల నుంచి బయటే తిరుగుతూ కోర్టుకు వెళ్లకుండా వ్యవస్థలను మెనేజ్ చేస్తున్నారు. జగన్ హయాంలో రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా అరాచకాలు జరుగుతున్నాయి, ఇసుక, మద్యం దోపిడీ కోసం జగన్ అస్మదీయ సంస్థలకు యథేచ్ఛగా కాంట్రాక్టులు ఇచ్చారు. మిగిలిన కాంట్రాక్టులన్నీ జగన్ సొంత మనుషులకు ఇచ్చినా అడిగే నాథుడు లేడు. రాష్ట్రంలో పంచభూతాలను కూడా వదలటంలేదు. ప్రకృతి సంపద అయిన ల్యాండ్, శాండ్, మైన్ లను కొల్లగొడుతున్నారు. ఆర్థిక నేరాల కేసుల్లో ముఖ్యమంత్రితో సహ నిందితుడు విజయసాయిరెడ్డి కుటుంబ సభ్యులు రాష్ట్రంలో పడి దోచుకుంటున్నారు. క్విడ్ ప్రో కో విధానం ద్వారా దోచుకుంటున్నారు. విశాఖపట్నంలో భూములు యథేచ్ఛగా దోచుకుంటున్నారు. అక్కడ విలువైన దేన్నీ వదలడంలేదు. దేశంలోనే అత్యంత అవినీతి అనకొండగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి తయారయ్యాడు. జగన్ అధికారాన్ని ఉపయోగించుకొని పేట్రేగిపోతున్నారు. 2004లో హైదరాబాద్ లో ఉన్న ఇల్లు కూడా అమ్ముకునే స్థితిలో ఉన్న జగన్ రెడ్డి నేడు రూ.4 లక్షల కోట్లకు పైగా ఆస్తికి యజమానిగా అమాంతం ఎలా ఎగబాకారు? బహిరంగంగా 16 కంపెనీలకు, రహస్యంగా 50కి పైగా సూట్ కేసు కంపెనీలకు, వేలాది ఎకరాల భూములకు, 9 నగరాల్లో అధునాతనమైన ప్యాలెస్‌కు అధిపతి ఎలా అయ్యాడు? తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని రూ.లక్ష కోట్లు దోచుకున్న వైనంపై జరిగిన సీబీఐ, ఈడీ తదితర సంస్థల విచారణలో జగన్ రెడ్డిపై 38 కేసులు నమోదయ్యాయి. వీటన్నింటిపై రాష్ట్ర ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

తనకు సొంత పేపర్ లేదని జగన్ అంటారు.. పేపర్ లేదని దేవుడిపై ప్రమాణం చేసి జగన్ చెప్పగలరా? జగన్ సతీమణి భారతీరెడ్డి సాక్షి సంస్థలకు ఛైర్మన్ గా ఉన్నారు. అయినా సాక్షి మీడియా తనది కాదు అని చెబుతూ ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. సాక్షి పేపర్ కు ప్రకటనల రూపంలో ప్రజాధనాన్ని కోట్లాది రూపాయలు కట్టబెడుతున్నారు. సొంత సంస్థ అయిన భారతీ సిమెంటు రేట్లు అమాంతం పెంచేశారు. సిమెంటు సంస్థలన్నీ సిండికేట్ అయి సిమెంటు బస్తాపై 150 రూపాయలు పెంచి పేదవాడితో ఆడుకుంటున్నారు. మద్యం విషయంలో జగన్ అబద్ధాలు చెప్పారు. అధికారంలోకి వచ్చిన తరువాత మద్యపాన నిషేదం చేస్తానని చెప్పి అమలు చేయలేదు. మద్యం తయారీ కంపెనీలను సొంత సంస్థలుగా మార్చుకుని, జగనే తయారు చేయిస్తుంటే వైసీపీ నాయకులే అమ్ముతున్నారు. మద్యం దోపిడి యథేచ్ఛగా సాగుతోంది. రూ. 60 రూపాయలు ఉన్న క్వార్టర్ బాటిల్ ని రూ.200 చేశారు. డిస్టలరీలన్నీ జగనే పెట్టుకున్నారని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు.

### ముఖ్యమంత్రికి ప్రత్యేక న్యాయం ఉండదు: వర్ల

జగన్ పై 2012లోనే సీబీఐ వేసిన 11 ఛార్జిషీట్లను కోర్టు పరిగణనలోకి తీసుకుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. విచారించి నేరం రుజువైతే శిక్ష వేస్తారు. నేరం చేయకపోతే ఆయనను వదిలేస్తారు. అయితే విచారణ ప్రక్రియ ఎక్కడిదక్కడ ఆగిపోయింది. 2012లో వేసిన ఛార్జి షీట్ తరువాత జగన్ 2014, 2019లో రెండు ఎన్నికల్లో పోటీ చేశారు. 2019లో అధికారంలోకి వచ్చాక ఒక్క రోజు కూడా కోర్టుకు వెళ్లలేదు. కోర్టుకు వెళ్లకుండా వాయిదాలు వేయించుకుంటున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం చట్టాలు అందరికీ సమానం. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్ లకు కొన్ని మినహాయింపులుంటాయి. ముఖ్యమంత్రులకు ఉండవు. గతంలో జైళ్లకు వెళ్లిన అనేక మంది ముఖ్యమంత్రులు ఉన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఆర్టికల్ 14ని దుర్వినియోగం చేస్తున్నారు. న్యాయమూర్తులను తప్పు పట్టడంలేదు గానీ కోర్టులెందుకో ముఖ్యమంత్రి పట్ల సరైన రీతిలో స్పందించడంలేదు. సీఎం జగన్ కేసుల్లో న్యాయసమీక్ష అవసరముంది. 2012లో ఛార్జిషీట్ వేసిన వ్యక్తి ఇంతవరకు ఆ కేసుల్లో విచారణకు రాకపోతే ఎందుకు రావటంలేదని సుప్రీం కోర్టు చట్టప్రకారం విచారణ చేయాలి. ముఖ్యమంత్రికి ప్రత్యేక న్యాయం ఉండదు. జగన్ సీఎం అవ్వచ్చు, కానీ ఆయనకు ఎందుకిన్ని వాయిదాలిస్తున్నారనే విషయంపై సుప్రీంకోర్టు దృష్టి సారించాలని వర్ల కోరారు.

### ఉన్నత న్యాయస్థానాలు దృష్టి సారించాలి: బొండా

11 సంవత్సరాల నుంచి 11 సీబీఐ, ఈడీ కేసులు, 420 కేసులు ఉండి పదేళ్లుగా బెయిల్‌పై బయట తిరగటంపై జగన్ రెడ్డి నోరు విప్పాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. పదేళ్లుగా బెయిల్‌పై బయట తిరులుతున్న వారు దేశ చరిత్రలోనే కాదు. ప్రజం చరిత్రలోనే ఉండరు. సామాన్యుడికి ఒక న్యాయం, ధనికుడికి ఒక న్యాయమా? 4 వేల వాయిదాల్లో ఒక్క రోజుకూడా జగన్ కోర్టు ముఖం చూడలేదు. ఇది సమాన్యుడికి సాధ్యం కాదు. దీనిపై ఉన్నత న్యాయస్థానాలు దృష్టి సారించాలి. రాబోయే తప్పనిసరిగా నిజం గెలుస్తుందని బొండా అన్నారు.

# శ్రీవారి సేవలో ప్రధాని మోదీ

తిరుమల: తిరుమల శ్రీవారిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం మహాద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించి శ్రీవారిని ప్రధాని దర్శించుకున్నారు. మోదీకి అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి మొక్కిన అనంతరం బంగారు వాకిలి మీదుగా ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ జీయర్‌లు శ్రీవారి శేష వస్త్రంతో మోదీని సత్కరించారు. దర్శనానంతరం వకుళమాత, విమాన వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని హుండీలో కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపం వద్ద మోదీకి వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. మోదీకి టీటీడీ ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ప్రధాని హోదాలో మోదీ తిరుమల శ్రీవారిని దర్శించుకోవటం ఇది నాలుగోసారి.

# గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా గిల్!

న్యూఢిల్లీ: గత కొన్నిరోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారమే నిజమైంది. గుజరాత్ టైటాన్స్ రెగ్యులర్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్‌కు మారడంతో నూతన కెప్టెన్‌గా యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌ను నియమించినట్లు గుజరాత్ టైటాన్స్ అధికారికంగా ప్రకటించింది. ఈ నెల 19న ఐపీఎల్ ఆటగాళ్ల వేలం జరగనుండగా, ఆటగాళ్ల రిటెన్షన్ ప్రక్రియ ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా అన్ని జట్లు రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల జాబితాలను ప్రకటించాయి. అయితే చివరి నిమిషంలో భారీ ట్విస్ట్ చోటు చేసుకుంది. గుజరాత్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాను ట్రేడింగ్‌లో భారీ ధరకు ముంబై ఇండియన్స్ తీసుకుంది. కాగా టీమిండియా ఓపెనర్‌గా వన్డే ప్రపంచకప్‌లో అద్భుతంగా రాణించిన శుభ్‌మన్ గిల్ ఈ ఏడాది అత్యుత్తమ ఫామ్‌లో ఉన్నాడు. ఐపీఎల్ 16వ సీజన్‌లోనూ సెంచరీల మీద సెంచరీలు బాదాడు. మొత్తం 17 ఇన్నింగ్స్‌లలో 59.33 సగటు, 157.80 స్ట్రైక్ రేట్‌తో 890 పరుగులు చేసి లీగ్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్లలో అగ్రస్థానంలో నిలిచాడు. అలాగే 2022లో గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ ట్రోఫీ గెలిచినప్పుడు కూడా గిల్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అయితే పాండ్యా ట్రేడింగ్ తర్వాత గిల్‌కు కెప్టెన్ అవకాశం రావడం గొప్ప విషయం అని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే విలియమ్సన్, రషీద్ ఖాన్, షమీ, డేవిడ్ మిల్లర్ వంటి సీనియర్ ప్లేయర్లను కాదని గిల్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించడం గుజరాత్ టైటాన్స్ తీసుకున్న దూకుడు నిర్ణయం అని అందరూ అభిప్రాయపడుతున్నారు. మరి కెప్టెన్సీ గిల్ ఫామ్‌కు భారంగా ఉంటుందా లేదా పాండ్యా తరహాలో అతడు రాణిస్తాడా అన్న విషయం వచ్చే సీజన్‌లోనే స్పష్టం కానుంది.

# కార్తీక పౌర్ణమి వేడుకల్లో నందమూరి బాలకృష్ణ సతీమణి

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు






హిందూపురం(చైతన్యరథం): కార్తీక పౌర్ణమి సందర్భంగా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధర శ్రీసత్యసాయి జిల్లాకు విచ్చేశారు. హిందూపురం నియోజకవర్గంలోని చిలమత్తూరు మండలం కనుమ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా కనుమ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నారా చంద్రబాబునాయుడు, నందమూరి బాలకృష్ణ, కుటుంబ సభ్యుల పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని దేవతా వృక్షాలకు వసుంధర ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్తీక దీపం వెలగించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా కొంతమంది మహిళలకు నందమూరి వసుంధర పసుపు, కుంకుమ, చీరలతో సత్కరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్తీక వనభోజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్తీక వనభోజనాలు కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించి అందరితో పాటే భోజనం చేశారు.

# ఎలుగుబంటి దాడిలో జూ కీపర్ మృతి



విశాఖపట్నం: విశాఖ జూ పార్క్‌లో విషాదం చోటు చేసుకుంది. ఎలుగుబంటి దాడి చేయడంతో.. జూ కీపర్ బనవారపు నగేశ్ (23) ప్రాణాలు కోల్పోయాడు. ఘటనకు సంబంధించిన వివరాలను జూ పార్క్ క్యూరేటర్ నందిని సలేరియా మీడియాకు వివరించారు. విజయనగరం జిల్లా గజపతినగరానికి చెందిన నగేశ్ విశాఖ వెల్ఫేర్ సొసైటీ ద్వారా గత రెండేళ్లుగా జూలో పని చేస్తున్నారు. ఎప్పటిలాగే సోమవారం కూడా ఎలుగుబంటిని ఉంచిన ప్రదేశానికి వెళ్లాడు. అయితే, ఆ తర్వాత అతడు చాలాసేపు వరకు కనిపించకపోవటంతో అనుమానం వచ్చిన సెక్యూరిటీ గార్డులు వెతికే సరికి ఆ ప్రదేశంలో తీవ్రగాయాలై పడిపోయి ఉన్న జూ కీపర్‌ను గమనించారు. తలమీద, ఎడమ చెయ్యిపై బలమైన గాయాలయ్యాయి. వెంటనే జూ సిబ్బంది కేజీహెచ్ ఆస్పత్రికి తరలించగా... అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసినట్లు క్యూరేటర్ తెలిపారు. రూ.10 లక్షల పరిహారం ప్రకటించినట్లు ఆమె తెలిపారు. దాడి చేసిన జిహ్వాన్ అనే ఎలుగుబంటిని మిజోరాం నుంచి తీసుకొచ్చినట్లు చెప్పారు.

# మూడో పెళ్లి చేసుకున్న వైసీపీ ఎమ్మెల్సీ..

## సాక్షి సంతకం చేసిన రెండో భార్య

కైకలూరు: వైసీపీ ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ సోమవారం మూడో పెళ్లి చేసుకున్నారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సుజాతను ఆయన పెళ్లాడారు. కైకలూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వీరు ఒకటయ్యారు. వెంకటరమణ తొలి భార్య మృతి చెందడంతో... ఆయన సునీత అనే మహిళను రెండో పెళ్లి చేసుకున్నారు. అయితే, కుటుంబ వివాదాల నేపథ్యంలో ఆయన సునీత నుంచి విడాకులు తీసుకున్నారు. తాజాగా సుజాతను పెళ్లాడారు. మరోవైపు కొత్త దంపతులకు వైసీపీ శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. వెంకటరమణకు తొలి భార్యతో ఒక కుమార్తె, రెండో భార్యతో ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు. ఆసక్తికర విషయం ఏమిటంటే, ఈ పెళ్లికి వెంకటరమణ రెండో భార్య సాక్షి సంతకం చేశారు. ఆయన కుమారుడు కూడా ఈ పెళ్లి తంతులో పాల్గొన్నారు.

చైతన్యరథం

# తప్పుడు పేపరు, తప్పుడు రాతలు

## ప్రజల కళ్లకు గంతలు కడుతోంది. విశాఖలోని మిలీనియం టవర్ల కథే ఇందుకు ఉదాహరణ

ఐటీ రంగాన్నినిర్వీర్యం చెయ్యడమే కాక, గత ప్రభుత్వం ఐటీ అభివృద్ధి కోసం నిర్మించిన మిలీనియం టవర్లను సీఎం క్యాంపు ఆఫీసు పేరిట ప్రభుత్వ కార్యాలయాలుగా మార్చడంపై విమర్శలు రావడంతో రోత పేపరులో రోత రాతలు రాయడమే ఇందుకు నిదర్శనం. ఐటీ కోసం మిలీనియం టవర్ల కంటే అద్భుతంగా రూ.2,300 కోట్లతో బ్రహ్మండమైన బిజినెస్ పార్కును ఐ స్పేస్ పేరుతో నిర్మిస్తున్నట్టు జగన్ రోత పత్రిక రోత రాతలు రాయడం సిగ్గు చేటు. రుషికొండ మధురవాడ ఐటీ హిల్స్ హిల్ నంబర్ 3లో సుమారు 19 ఎకరాల్లో ఈ నిర్మాణం జరుగుతోందని రాసింది. వాస్తవానికి అక్కడ రాళ్లు, మట్టి తప్ప మరేమీ అక్కడ లేదు. ఎలాంటి నిర్మాణం జరగలేదు.ఎంత రోత పత్రిక ఉంటే మాత్రం మరీ ఇంత పచ్చి అబద్ధాలు రాస్తారా? అంటూ ఐటీ వర్గాలుకూడా విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. జగన్ అధికారంలోకి వచ్చాక ఐటీ రంగం పూర్తిగా పడకేసింది. ప్రభుత్వ విధానాలతో, అరాచకంతో వేగలేక విసిగిపోయి పలు కంపెనీలు పారిపోయాయి. ఐటీ కంపెనీలు, సంస్థలకు ప్రోత్సాహకాలను నిలిపివేయడంతో ఒక్కొక్కటిగా రాష్ట్రం నుండి వెళ్లిపోయాయి. విశాఖ, విజయవాడ, తిరుపతిలోని ప్రైవేటు ఐటీ కాంప్లెక్స్‌లు అన్ని వెలవెలబోయ్యాయి. కాల్‌సెంటర్లు, డేటా సెంటర్లు తదితర ఐటీ అనుబంధ సంస్థలు అన్ని రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. అంకుర సంస్థలు, ఇంక్యుబేషన్ సెంటర్స్, స్టార్టప్స్ నిర్వాహకులంతా బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ బాట పట్టారు. నాలుగున్నరేళ్ల జగన్ పాలనలో ఐటీ రంగం పూర్తిగా కుప్పకూలిపోయింది.అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ విశాఖ ఐటీపై అమరావతిలో సమీక్షించిప్పుడు అతి పెద్ద బిజనెస్ పార్క్ నిర్మించాలని అధికారులకు సూచించారు. దాంతో ఏపీఐఐసీ అధికారులు 2021 జూన్ 17న ఒక ప్రకటన ఇచ్చారు. బిజినెస్ డిస్ట్రిక్ ప్రాజెక్టు 19 ఎకరాల్లో చేపడుతున్నామని, ఆసక్తి కలవారు ముందుకు రావాలని ప్రకటించింది. కానీ ఒక్కరు కూడా ముందుకు రాకపోవడంతో ఆ కథ అక్కడితో ఆగింది.

### ఐటీ రంగం అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చెయ్యాలి

నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంనుంచి లక్షలాది ఐటి నిపుణులు బెంగుళూరు, చెన్నై, పూణే, హైదరాబాద్ వంటి నగరాల్లోని ఐటి కంపెనీలకు వెళ్లిపోతున్నారు. ఏటా కనీసం లక్షమంది ఇంజనీరింగ్ పూర్తి చేసి బయటకు వస్తున్నావారికి ఉపాధి దొరకడం లేదు. ఇక్కడ ఐటీ కంపెనీలు ఏర్పాటు అయితే వారంతా వెనక్కి వచ్చే అవకాశం వున్నది. కానీ జగన్ రెడ్డి ప్రభుత్వం మాత్రం ఐటీ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ఐటి రంగం అభివృద్ధిపై దృష్టి పెట్ట లేదు. ఈ మధ్య ఐటీ ఎగుమతుల్లో కేంద్ర మంత్రి రాజ్యసభలో విడుదల చేసిన ర్యాంకుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పనితీరు పాతాళంలోకి నెట్టబడింది. నాలుగున్నరేళ్ల జగన్ రెడ్డి ఏలుబడిలో ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ రంగం అట్టడుగుకు స్థాయికి దిగజారినట్లు రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన గణాంకాలు ధృవీకరించాయి. గత నాలుగున్నరేళ్లలో సాఫ్ట్‌వేర్ ఎగుమతుల్లో కర్ణాటక మొదటి స్థానంలో నిలవగా, మహారాష్ట్ర రెండవ స్థానం, తెలంగాణ మూడోస్థానం, ఆ తర్వాత స్థానాల్లో తమిళనాడు, కేరళ, ఒడిసా రాష్ట్రాలు నిలిచాయి, ఆంధ్రప్రదేశ్ అట్టడుగు నిలిచిందని, ఏపీ తర్వాత ఛత్తీసగఢ్ ఉందని, బీహార్ కన్నా ఐటీ ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ వెనకబడి ఉన్నట్లు తేటతెల్లం అయింది. ప్రభుత్వ చేతకాని తనం వల్లనే ఐటీ ఎగుమతుల్లో రాష్ట్రం పూర్తిగా చతికల పడింది. ఐటీ రంగం అభివృద్ధి గురించి గొప్పలు చెప్పడం కాదు. ధైర్యం ఉంటే ఐటీ రంగం అభివృద్ధికి జగన్ ప్రభుత్వం చేసింది ఏమిటో శ్వేత పత్రం విడుదల చెయ్యాలి.

### ఐటి అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం బలమైన పునాది

గత తెలుగుదేశం ప్రభుత్వం ఐటీ రంగం అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. కొత్త రాష్ట్రంలో జీరో నుండి ఐటి పరిశ్రమను అభివృద్ది చేయాల్సి వచ్చింది. ఐటికి ఉన్న ప్రాధాన్యతని గుర్తించిన అప్పటి సిఎం చంద్రబాబు విద్యావంతుడు, ఐటి రంగంపై అవగాహన



ఉన్న లోకేశ్ ను ఐటి మంత్రిగా నియమించారు. ఐటీ అభివృద్ధి కొరకు అసాధారణ బాధ్యత తలకెత్తుకొన్న లోకేష్ ఐటి రంగం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. విభజనకు ముందు ఏపీలో చిన్న,చిన్న ఐటి యూనిట్లు మాత్రమే ఉండేవి. కానీ పెద్ద ఐటి కంపెనీలు రాష్ట్రానికి వచ్చే అవకాశాలు తక్కువని అందరూ భావించారు. కానీ అటువంటి పరిస్థితుల్లో ఎలాంటి అభివృద్ధి లేని చోట ఐటి పరిశ్రమలు ఏర్పాటు అయ్యేందుకు ఐటి మంత్రి లోకేశ్ వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఆయన ఐటి మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కాలికి బలపం కట్టుకొని వివిధ దేశాల్లో పర్యటించి ఐటి పరిశ్రమలు రాష్ట్రానికి రప్పించేందుకు శ్రమించారు. అంతర్జాతీయ కంపెనీలతో చర్చలు జరిపి వారికి ఇచ్చే రాయితీలు, కల్పించే సౌకర్యాలు వివరించి పెట్టుబడులను ఆకర్షించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు అంతర్జాతీయ ఐటి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ లో కొలువు తీరాయి. ఆనాడు హైదరాబాద్‌లో ఐటి అభివృద్ధికి చంద్రబాబు ఏ విధంగా బలమైన పునాదులు వేసారో, ఆవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఐటి అభివృద్ధికి లోకేష్ బలమైన పునాదులు వేసారు. రాజధాని లేని రాష్ట్రంలో ఐటీ రంగం అభివృద్ధిలో దూసుకెళ్లడం అందరిని ఆశ్చర్య పరిచింది. కానీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐటీ కంపెనీలు, సంస్థలకు ప్రోత్సాహకాలను నిలిపివేయడం జరిగింది. అరాచ కానికి, దౌర్జన్యాలకు, అవినీతి ముందు నిలబడలేక కంపెనీలు రాష్ట్రం నుండి వెళ్లిపోయాయి. ప్రైవేటు ఐటీ కాంప్లెక్స్‌లు, అనుబంధ సంస్థలు మొత్తం మూతపడ్డాయి.

### లోకేష్ ప్రత్యేక ఐటీ పాలసీలు

ఐటి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు అప్పటి ఐటీ మంత్రిగా లోకేశ్ ప్రత్యేక పలు పాలసీలు ప్రకటించారు. దీంతో ఐటి, ఎలక్ట్రానిక్ రంగాలు రాష్ట్రంలో పరుగులు తీశాయి. ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ పాలసీ 2014-2020, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ పాలసీ 2014-2020, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ పాలసీ 2016-2020, సైబర్ సెక్యూరిటీ పాలసీ 2017, టెక్నాలజీ పార్క్ పాలసీ 2017-2020, గ్లోబల్ ఇన్ హౌస్ సెంటర్ పాలసీ 2017-2020 వంటి పాలసీల ద్వారా ఐటి పరిశ్రమలు ఏర్పాటుకు ప్రోత్సహించారు. ఆకర్షణీయమైన పాలసీలు రూపొందించడమే కాకుండా అమలు లోనూ ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఐటి అభివృద్దిలో తిరుగులేని విజయాన్ని సాధించారు లోకేశ్. 21 రోజుల్లోనే ఐటి సంస్థల స్థాపనకు అనుమతులు మంజూరు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖపట్టణాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీకి సెంటర్‌గా మార్చడంలోను లోకేశ్ విజయం సాధించారు. విశాఖలో ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, కాండ్యూ మెంట్, ఏఎన్‌ఎస్‌ఆర్, గూగుల్ ఎక్స్, హై డేటా సెంటర్ లాంటి పెద్ద కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయి. విశాఖలో ఖాళీగా ఉన్న హిల్-1, హిల్-2 నేడు ఐటి కంపెనీలతో నిండిపోయాయి. మిలియన్ టవర్స్ నిర్మాణం వేగంగా సాగింది. విభజనకు ముందు మేధా టవర్స్ లో 10 కంపెనీలు కూడా లేవు. విజయవాడకు అనుబంధంగా సైబర్ వాడగా అభివృద్ధి చెందుతున్న కేసరపల్లిలో స్టేట్ స్ట్రీట్ హెచ్ సి ఎల్ సర్వీసెస్ కంపెనీ ప్రారంభంతో భవిష్యత్ ఐటీ రంగం మహా విస్తరణకు బీజం పడింది.అప్పటివరకు ఖాళీగా ఉన్న గన్నవరం మేధా టవర్స్ ఐటి కంపెనీలతో నిండిపోయింది. 2019 ఆఖరు నాటికి ఐటీలో లక్ష ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేశారు. అమరావతిని డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. రాష్ట్రంలో అప్పటి వరకు ఐటి రంగంలో వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించారు. ప్రపంచంలో ఫార్చ్యూన్ 500 కంపెనీలలో స్టేట్ స్ట్రీట్ హెచ్ సి ఎల్ సర్వీస్ కంపెనీ ఒకటి. జగన్ అధికారంలోకి వచ్చాక ఆ కంపెనీ వెళ్ళిపోయింది. ఇందులో పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభించేవి.

### బారులు తీరిన ఐటీ కంపెనీలు,వేలల్లో ఐటీ ఉద్యోగాలు

రాష్ట్రంలో 50కి పైగా ఐటి సంస్థలు, కంపెనీలు ఏర్పాటుకు ముందుకు వచ్చాయి. ఫలితంగా వేలాది మందికి ఉద్యోగాలు వచ్చేవి. విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు చేసి దేశానికే ఆంధ్రప్రదేశ్ ఐటి హబ్ గా మార్చాలని ప్రయత్నం చేశారు. రూ.70వేల కోట్లతో అధాని గ్రూపు డేటా సెంటర్ ఏర్పాటు చెయ్యాలని గత ప్రభుత్వం ఒప్పందం చేసుకొన్నది. ఈ డేటా సెంటర్ ద్వారా 25వేల మందికి ప్రత్యక్షంగా, మరో 75 వేల మందికి పరోక్షంగా ఉపాది లభించెవి. కానీ జగన్ అధికారంలోకి వచ్చాక డేటా సెంటర్ ని వెళ్లగొట్టారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఐటి పార్కులు ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించి. కాకినాడ, విశాఖపట్నంలలో ఐటి సెజ్‌లు ఏర్పాటు చేశారు. మంగళగిరిలో 22 ఎకరాల్లో ఐటి పార్కు, కాపులుప్పాడలో 158 ఎకరాల్లోనూ, వీరపనేని గూడెంలో 148 ఎకరాల్లోనూ, తిరుపతిలో 20 ఎకరాల్లోనూ ఐటి పార్కులు ఏర్పాటుకు కృషిచేశారు. ఇవి గాకుండా విశాఖపట్టణం, కాకినాడ, తిరుపతి అనంతపురంలలో నాలుగు ఇంక్యుబేషన్ సెంటర్లను ఏర్పాటుచేశారు. ఈ కేంద్రాల ద్వారా యువతను పెద్ద ఎత్తున సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ప్రపంచవ్యాప్తంగా ఐటి రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నా సాధారణ ఐటి కంపెనీలు గాకుండా ఫిన్ టెక్, బిగ్ డేటా, అనలటిక్స్, ఇంటర్నేట్ ఆప్ దిగ్స్ ఇఒటి, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్ చైన్ టెక్నాలజీ వంటి సేవలు అందిస్తున్న కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చారు. విశాఖలో ఫిన్ టెక్ వ్యాలీని ఏర్పాటుచేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో పిన్ టెక్ రంగంలో పెట్టుబడులు పెట్టలేదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యల కారణంగా పలు పిన్ టెక్ సంస్థలు పెట్టుబడులు పెట్టాయి.అదానీ డాటా సెంటర్ రూ 70 వేలకోట్లు,రిలయన్స్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ రూ 15,వేలకోట్లు,లులూ గ్రూప్ రూ 2 వేలకోట్లు, ఫ్రాంక్లిన్ టెంపుల్డన్, మెడ్ టెక్ జోన్, సింగపూర్ స్టార్టప్ సంస్థలు రూ 50 వేలకోట్లు, హెచ్.సి.ఎల్, ఐబిఎం,పిన్ టెక్,హెచ్ ఎస్ బిసి,విశాఖ రుషి కొండ ఐటీ సెజ్ లో 14 కంపెనీలు పొరుగు రాష్ట్రాలకు తరలి పొయ్యాయి. గత టీడీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో హెచ్‌సీఎల్, టీసీఎల్ వంటి పెద్ద కంపెనీలు కూడా రాష్ట్రానికి తరలివచ్చాయి. ఒక్క ఐటీ రంగంలోనే సుమారు 34వేల మందికి ఉద్యోగాలు, 24వేల వరకు బీపీవో ఉద్యోగాలు వచ్చాయి.

### అనేక ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు ఏర్పాటు,

2019 ఆఖరు నాటికి ఎలక్ట్రానిక్ రంగంలోనూ లక్ష ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5ఎలక్ట్రానిక్ క్లస్టర్ల ఏర్పాటును ప్రతిపాదించారు. విశాఖలో మెడికల్ ఎలక్ట్రానిక్స్, అనంతపురం గుడిపల్లి వద్ద డిఫెన్స్ ఏరోస్పేస్ పిసిబి తయారీ క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. నెల్లూరు శ్రీ సిటి వద్ద రేణిగుంటలో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. నెల్లూరు శ్రీ సిటీ వద్ద రేణిగుంటలో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫాక్చరింగ్ క్లస్టర్ 1-2లను ఏర్పాటు చేశారు. అంతేగాకుండా ఆంధ్రప్రదేశ్ లో ఎలక్ట్రానిక్ వాహనాల వినియోగం ఉత్పత్తి పెంచాలన్న లక్ష్యంతో రానున్న3,4 ఏళ్లలో 30వేల కోట్ల పెట్టుబడులతో 60వేల మందికి ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ2018-2020ని రూపొందించారు.ఎలక్ట్రానిక్ రంగానికి రాష్ట్రాన్ని గమ్యస్థానంగా మార్చాలన్న లక్ష్యంతో పనిచేసారు అప్పటి ఐటీ మంత్రి లోకేష్. అట్లాగే 2014 ముందు ఆంధ్రప్రదేశ్ లో ఒక్క పోన్ కుడా తయారు అయ్యేది కాదు.కానీ నాలుగేళ్లలో దేశంలో తయారవుతున్న పది సెల్ ఫోన్లలో మూడు ఆంధ్రప్రదేశ్ లోనే తయారయ్యే స్థాయికి ఎదిగింది ఆంధ్రప్రదేశ్. ఎలక్ట్రానిక్స్ ఆటో,డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ తయారీలో ఫాక్స్ కాన్, సెల్ కాన్ డిక్సన్, కార్బన్ ఫోన్ల తయారీ సంస్థలు రాష్ట్రానికి వచ్చాయి. చిత్తూరు జిల్లాలో శ్రీ సిటీలో 7,500ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇక్కడ ఆటోమోబైల్ యూనిట్ స్థాపనకు భారతదేశంలో అన్ని ప్రదేశాలు చూసిన తరువాత జపాన్ సంస్థ ఇసుజు చివరికి శ్రీ సిటిని ఎంచుకోవడం గమనార్హం.ఇప్పుడు ఫాక్స్ కాన్ కంపెనీని తరిమేసింది జగన్ ప్రభుత్వం.

తిరుపతి వద్ద 150 ఎకరాల్లో ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఏర్పాటుకు కృషి జరిగింది.ఇందులో రోజుకు 10 లక్షల జియో ఫోన్లు, సెటప్ బాక్సులు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను రిలయన్స్ కంపెనీ తయారు చెయ్యాలని, దీని ద్వారా ఒకేచోట 24వేల మందికి ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో సెల్ ఫోన్లు, డ్రోన్లు, కంప్యూటర్స్ తయారీ పరిశ్రమల ఏర్పాటుకు లోకేశ్ ఎంతో కృషి చేశారు. విశాఖలో ఏర్పాటుచేసిన డ్రోన్ల తయారీ పరిశ్రమ ఉత్పత్తి ప్రారంభించింది. ఉద్యోగ నైపుణ్య రంగంలో నవ్యాంధ్ర దేశంలో నెంబర్ వన్ స్థానం వుంది.ఇండియాస్కిల్నివేదికలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడంతో దేశంలోని అన్ని పరిశ్రమలు, సంస్థల దృష్టి ఆంధ్రప్రదేశ్‌పై పడింది. రాష్ట్రంలో యువత భవిష్యత్తు లక్ష్యాలకు ధీటుగా వారిని గుణాత్మకంగా తీర్చిదిద్ది పెద్దఎత్తున వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అప్పటి ఐటి మంత్రి లోకేశ్ అవిరళ కృషి చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందిబుచ్చుకుంటూ నూతన సాంకేతిక విప్లవాన్ని పాలనలోను చూపించి ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేలా చర్యలు తీసుకున్నారు. గత ఐదేళ్లు ప్రగతిపథంలో ఐటి రంగం పరుగులు తీసింది. కానీ దురదృష్టం 2019 ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం ఒడి పోయింది. అన్ని రంగాలు నేలమట్టం అయినట్లే,ఐటీ రంగం అభివృద్ధికి వేసిన పునాదులు అన్ని కూలిపోయాయి.2019 లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే ఐటీ రంగం అద్భుత రీతిలో హైదరాబాద్ ను మించి అభివృద్ధి చెంది ఉండేది.మళ్ళి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే ఐటి రంగం అభివృద్ధి బాటలు పడనున్నాయి.

## జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడబోతున్న ప్రజలు



### – లోకేష్‌ను కలిసి సంఘీభావం తెలిపిన టీడీపీ నేత కోవెలమూడి రవీంద్ర

**గుంటూరు /పి.గన్నవరం (చైతన్యరథం):** జగన్ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడుతున్నారనటానికి యువగళం పున:ప్రారంభం సందర్భంగా వచ్చిన ప్రజాస్పందనే నిదర్శనమని కోవెలమూడి రవీంద్ర తెలిపారు. సోమవారం అంబేద్కర్ కోన సీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం పొదలవాడ నుండి పునః ప్రారంభమయిన యువగళం 2.0 పాదయాత్ర క్యాంప్ సైట్‌లో యువతనేత, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర కలిసి యువనేతకు శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధికి చిరునామా తుమ్మల

- ఖమ్మం జిల్లాకు ఆయన చేసిన సేవలు అద్వితీయం
- తుమ్మల నాగేశ్వరరావుకు సంఘీభావం తెలియజేసిన ఏపీ టీడీపీ నాయకుడు ఆళ్ళ



**విజయవాడ (చైతన్యరథం):** ఖమ్మం జిల్లాలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలి అంటే ఖమ్మం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావును గెలిపించాల్సిన ఆవశ్యకత ఉందని సాగునీటివి వినియోగ దారుల సంఘాల సమాఖ్య ఏ.పీ అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. తెలంగాణలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తుమ్మల విజయాన్ని కాంక్షిస్తూ హనుమాన్ జంక్షన్‌లోని ప్రఖ్యాత అభయాంజనేయ స్వామివారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సత్తుపల్లిలో ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన తుమ్మల నాగేశ్వరావును స్వయంగా కలిసిన ఆళ్ళ తన సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకటగోపాలకృష్ణారావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నీటిపారుదల శాఖ మంత్రిగా, ఆర్. అండ్.బి శాఖ మంత్రిగా ఎన్టీఆర్, చంద్రబాబు క్యాబినెట్ లలో పనిచేసిన తుమ్మల... సాగునీటి ప్రాజెక్టులు శరవేగంగా పూర్తి కావటానికి, రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆర్.అండ్.బి రోడ్ల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈనెల 30న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం అసెంబ్లీ నుంచి తుమ్మల నాగేశ్వరరావును అన్ని వర్గాల ప్రజలు ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు జమ్ముల రాఘవరావు, కృష్ణాజిల్లా జిల్లా తెలుగు రైతు నాయకులు వెనిగళ్ళ జ్ఞాన శేఖర్, ఆలపాటి రవి కిషోర్, సత్తుపల్లి రైతు నాయకులు గుడ్లూరు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ద్రోహి జగన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయి



### - కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్

**విజయవాడ (చైతన్యరథం):** బీసీల ద్రోహి జగన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి పుస్తకాన్ని సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా బీసీ నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో సామాజిక న్యాయం అనేదే కానరాకుండా ఉందన్నారు. బీసీలకు మేలు చేసినట్లు చెప్పుకుంటూ ముఖ్యమంత్రి సాధికార బస్సు యాత్రలు చేస్తున్నారని, రానున్న ఎన్నికలలో వారికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. బీసీలకు వెన్ను దన్నుగా ఉండే 30 సంక్షేమ పథకాలను రద్దు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు,బీసీ నాయకులు మాజీ ఎంపిపీ లుక్కా పిచ్చయ్య, లుక్కా శ్రీనివాసరావు, మెగావతు గోపి, బండే రాఘవ, మండలి రామమోహనరావు, విశ్వనాధుని మురళి, పులిగడ్డ నాంచారయ్య ఎలవర్తి చిన్న తండు గంగాధర్, కౌతవరపు వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు భారీ ర్యాలీగా బయలుదేరిన రాజమండ్రి టీడీపీ శ్రేణులు



**రాజమండ్రి (చైతన్యరథం) :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇవాల్టి నుంచి రెండో విడత యువగళం పాదయాత్ర ప్రారంభించనున్నారు. 79 రోజుల సుదీర్ఘ విరామం తరువాత తిరిగి యాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో టీడీపీ పోలీట్ బ్యూరో సభ్యులు రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆధ్వర్యంలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు సుమారు 100 కార్లుకి పైగా గోరంట్ల నివాసం వద్ద నుండి రాజోలు నియోజకవర్గం పొదలాడకు ర్యాలీగా బయలుదేరారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ.. సుమారు 79 రోజుల సుదీర్ఘ విరామం తరువాత తిరిగి ప్రారంభం కానున్న యువగళం పాదయాత్ర కొత్త ఉత్సాహంతో ముందుకు సాగిపోతుందని ఈ పాదయాత్ర వైసీపీ ప్రభుత్వం నాయకులకు నిద్ర లేకుండా చేస్తుందనడంలో సందేహం లేదని గోరంట్ల అన్నారు. లోకేష్ యువగళం పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలను తెలుసు కుంటూ కులాలు,మతాలు మధ్య అనుసంధాన్ని పెంచుతుంది అని,వైకాపా ప్రభుత్వం వచ్చాక జరుగుతున్న అన్యాయాలని, విచ్చలవిడిగా పెంచిన నిత్యవసరాల ధరలును పెంచి పేదవాడి నడ్డి విరిచారని,నేడు రాష్ట్రం రావణ కాష్టంల మారింది అని ముఖ్యమంత్రి జగన్ తన అనుచరులతో రాష్ట్రంలో ఉన్న సంపదలను దోచుకుంటున్నారని దోచుకున్న సమంత తాడేపల్లి ప్యాలెస్ కు చేరుతుందని గోరంట్ల అన్నారు. ఈ పాదయాత్రతో వైకాపా ప్రభుత్వం పతనం ప్రారంభమైందని రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యి

## కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో టీడీపీలోకి 200 కుటుంబాలు చేరిక



**నెల్లూరు (చైతన్యరథం):** రూరల్ నియోజకవర్గ పరిధిలోని 29వ డివిజన్, ఆటో నగర్‌కు చెందిన పవన్ మరియు 200 కుటుంబాలు నేడు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికీ పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీకి ఈ కష్టకాలంలో అండగా నిలుస్తున్న ప్రతి కార్యకర్త, నాయకుడి ఋణం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే తీర్చుకుంటానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ప్రజలు కసిగా ఎదురు చూస్తున్నారని, చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జీ కనపర్తి గంగాధర్, టీడీపీ నాయకులు అస్లాం, లక్ష్మి రెడ్డి, మమతా రెడ్డి, కృష్ణ, జిలాని, దేవి, జహీర్, ఖాదర్ బాషా, బాషా, అబ్దుల్ ఖాదర్, జరిఫ్, శివ, శశి, శ్రీనివాసులు, విజయమ్మ, కళమ్మ, సుధా, ఆదిలక్ష్మి, హేమలత, బి. మల్లి, కత్తి హరి, మల్లి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల సమస్యలే లక్ష్యంగా యువగళం పాదయాత్ర : జ్యోతుల నెహ్రూ

### - జగ్గంపేట నియోజకవర్గం నుంచి వందలాదిగా బయలుదేరి వెళ్లిన టీడీపీ శ్రేణులు



**జగ్గంపేట (చైతన్యరథం) :** రాష్ట్ర ప్రజల సమస్యలే లక్ష్యంగా యువగళం పాదయాత్ర కొనసాగబోతుందని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు నెహ్రూ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి నారా లోకేష్ యువగళ్ళం పున ప్రారంభానికి రాజోలు నియోజకవర్గంలోని పొదలాడ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఈ వైస్సార్సీపీ ప్రభుత్వ అసమర్ధపాలనలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయిపోయాయని ఇసుక దోపిడీ ఒకపక్క, మద్యంపై అవినీతి, రైతులు, మహిళలు, యువత, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, శ్రామికులు అందరూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో పూర్తిగా దగాపడ్డారని వారి సమస్యల పై జాతీయ టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రజా పోరాటం చేస్తా ఉంటే యువగళం పాదయాత్రకు ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు బనాయించి అడ్డుకట్ట వెయ్యాలనే దురుద్దేశ్యం తో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడంతో యువగళం పాదయాత్ర నిలుపుదల చెయ్యాలనే కుట్రతో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం విషం చిమ్మిందన్నారు. యువనేత లోకేష్ మళ్లీ యువగళం పాదయాత్రతో 27వ తేదీ సోమవారం ఉదయం 10.19 లకు ప్రారంభం కాబోయే యువగళం పాదయాత్ర ఒక చరిత్ర సృష్టించబోతుందని జగ్గంపేట నియోజకవర్గం నుండి వందలాదిమంది నాయకులు కార్యకర్తలుతో కలిసి పాదయాత్రకు బయలుదేరి వెళుతున్నామని అన్నారు. సంకీర్ణ ప్రభుత్వం కోసం తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కార్యకర్తలు అత్యంత ఉత్సాహంగా ఉన్నారని ప్రజల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలకు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు గెలిపించుకోవడం మనందరి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జిలు, నాలుగు మండలాల యువత అధ్యక్షులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు.

# విద్యా వ్యవస్థ పతనానికి కారకులైన జగన్‌రెడ్డిని గద్దె దింపాలి

- భవిష్యత్‌ను మార్చే దిక్సూచి ఓటు, విద్యార్థులు తమ ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలి
- తొలిసారిగా ఓటు హక్కు పొందుతున్న విద్యార్థులకు టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ పిలుపు





**నెల్లూరు (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు షేక్.అ(మ్ముల్లా నేతృత్వంలో "విద్యార్థి మేలుకో...భవిష్యత్ మార్చుకో" పోస్టర్ల ఆవిష్కరణ, విలేఖరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ అబ్దుల్ అజీజ్ , చేజర్ల.వెంకటేశ్వర రెడ్డి హాజరై పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్.అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. 4.5 ఏళ్ళ వైసీపీ ప్రభుత్వ పాలన లో విద్యావ్యవస్థ పూర్తిగా అంధకారం లోకి నెట్టి వేయబడింది. మేనమామ గా ఉంటానని నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నేడు విద్యార్థుల పాలిట కంసమామగా మారారని అజీజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 82 లక్షల మంది విద్యార్థులు అమ్మఒడి పథకానికి అర్హులు గా ఉంటే 40 లక్షల మంది కి కూడా సాయం దక్కని దుస్థితి. కరెంట్ బిల్లులు, ఇంటి విస్తీర్ణం, వాహనం, సాగు భూమి పేరిట అర్హులను తగ్గించుకుని 13 వేల సాయంకు వైసీపీ ప్రభుత్వం పరిమితం అయిందన్నారు. 4 ఏళ్లలో 4709 ప్రభుత్వ పాఠశాలల రద్దు , 50 వేల టీచర్ పోస్టుల భర్తీ గాలికి ఒదిలిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుంది. జగన్ వైఖరి తో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఆయన వాపోయారు. పీజీ విద్యనభ్యసించే విద్యార్థులకు టీడీపీ, గత ప్రభుత్వాలు ఫీజు రీయంబర్స్మెంట్ అందించగా అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కోర్సు మధ్య లోనే రద్దు చేసింది. జగన్మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది పీజీ విద్యార్థులు రోడ్డున పడ్డారు.

విద్యార్థులకు, యువతకు ఉపాధి అవకాశాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. లులూ, అదాని డేటా సెంటర్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, అమర్ రాజా, పేపర్ పరిశ్రమ వంటి ఎన్నో వందల కంపెనీలు మన రాష్ట్రంను వీడి పక్క రాష్ట్రాలకు తరలిపోయాయన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత, నాణ్యమైన విద్య, విదేశీ విద్య అందించాలని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విదేశీ విద్య, ఎన్టీఆర్ విద్యోన్నతి వంటి పథకాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్‌లలో మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపును వైసీపీ ప్రభుత్వం మరిచింది. నిత్యావసర ధరలకు అనుగుణంగా ప్రతీ ఏడాది చార్జీలను పెంచాలని గత టీడీపీ ప్రభుత్వం జారీ చేసిన జీవోను నిర్లక్ష్యం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధిని గాలికి వదిలేసిందని పేర్కొన్నారు.

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రారంభించిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ను వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక నిర్వీర్యం చేసింది. విద్యార్థులకు, యువతకు నైపుణ్య శిక్షణ అభివృద్ధి కోసం స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ పై వైసీపీ ప్రభుత్వం బురద చల్లుతోంది. అక్రమ కేసులను బనాయిస్తూ కక్ష విద్యారంగానికి వైసీపీ ప్రభుత్వం చేసిన ద్రోహం పట్ల విద్యార్థులను చైతన్యపరచాల్సిన బాధ్యత, విద్యార్థుల సంక్షేమం విద్యారంగ అభివృద్ధి కోసం తెలుగుదేశం ప్రభుత్వం చేసిన మేలు ను వివరించే బాధ్యత టీఎన్ఎస్ఎఫ్ దేనని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చెరుకూరి.నవీన్, హేమంత్, కమల్, వెంకటాద్రి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై కేసు
# పెట్టడమే ధ్యేయంగా జగన్ పాలన



- ప్రివిలేజ్ ఫీజు పేరుతో ప్రభుత్వ నిర్ణయాలపై బురద జల్లే కుట్ర
- ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం

**విజయవాడ (చైతన్యరథం):** రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన 2019లో ఎన్నికైన మరుక్షణం నుంచి చంద్రబాబుపై ఏదోక విధంగా అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేయడమే ధ్యేయంగా జగన్ పరిపాలన సాగిస్తున్నారని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు. పచ్చ కామెర్ల రోగికి లోకమంత పచ్చగా కన్పించినట్లుగా జగన్ రెడ్డికి టీడీపీ నేతల్ని ఎవర్ని చూసిన అవినీతిపరులుగానే కన్పిస్తున్నారన్నారు. నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్మోహన్ రెడ్డి టీడీపీ ప్రభుత్వం రూ.6 లక్షల కోట్ల మేర అవినీతికి పాల్పడిందని పుస్తకాలు ముద్రించి అబద్ధాలు చెప్పారని కానీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో పైసా అవినీతి జరిగిందని నిరూపించలేకపోయారని అన్నారు. అమరావతిలో ఇన్ సైడర్ ట్రైడింగ్ జరిగిందని, పోలవరాన్ని అడ్డుపెట్టుకుని దోచుకున్నారని నాడు ఇష్టమొచ్చినట్లు అబద్ధాలు ప్రచారం చేసిన జగన్ గ్యాంగ్... అధికారంలోకి వచ్చాక ఒక్క ఆధారం కూడా నిరూపించలేక పోయారని అన్నారు. అవినీతి బురదలో కూరుకుపోయిన జగన్ రెడ్డి... ఆ బురదను చంద్రబాబుకు అంటించాలనే ప్రయత్నంలో భాగమే అనేక అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. ఎటువంటి మచ్చలేని చంద్రబాబును అన్యాయంగా 53 రోజుల పాటు జైల్లో ఉంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విలువలేని కాగితాలను ఆధారాలుగా చూపిస్తూ రాజ్యాంగ సంస్థలు ఆమోదించిన విషయాలను కూడా కోర్టులకు వెళ్లే విధంగా ఈ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున కుట్ర ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. 2015-16 సంవత్సరానికి మద్యం విధానం నిర్ణయం కోసం అప్పటి కమిషనర్ నరేష్ మరియు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజేయ కల్లాం కలిసి ప్రభుత్వానికి నోట్ పంపించారని, మద్యం విధానంలో కేబినెట్ 22.05.2015, 01.06.2015, 08.06.2015 మూడు సమావేశాల్లో చర్చించిందని, క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత నాలుగో సమావేశంలో విధివిధానాలను రూపొందించారని అన్నారు. ప్రస్తుతం డెప్యుటేషన్‌లో హోదాకు మించిన ఉద్యోగాన్ని చేస్తున్న వాసుదేవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదులో కేబినెట్లో చర్చించకుండా ఆ విషయాలపై ఏ నిర్ణయమూ తీసుకోకుండా మద్యం షాపులపై ప్రివిలేజ్ ఫీజును రద్దు చేశారని ఆరోపణ చేశారు. ఈయన స్థాయికి కేబినెట్ సమావేశాలు మీద ఎనిమిది సంవత్సరాల తర్వాత ఫిర్యాదు ఏమిటనేది ప్రజలు గమనించాలన్నారు. జీవో నెం.216, జీవో నెం.2017 తేది 22.06.2015లను స్వయంగా మంత్రి, ముఖ్యమంత్రి సంతకంలేకుండా విడుదల చేసి షాపులపై ప్రివిలేజ్ ఫీజు రద్దుచేసిన అజేయ కల్లంపై కేసు నమోదు చేసి రూ.1299 కోట్లు ఆయన నుండి వసూలు చేస్తారా? సీఐడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లేదా అది తప్పుడు అంచనా అని అజేయ కల్లం తన అధికారాల మేరకు రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మాత్రమే ఆ నిర్ణయం తీసుకున్నారని వాసుదేవ రెడ్డిపై చర్యలు తీసుకుని తప్పుడు కేసులు పెట్టినందుకు అరెస్టు చేస్తారా అని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ అధ్యక్ష, కార్యదర్శులు షేక్. కరీముల్లా, ఎం.ఎ.ఖాలీక్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి షేక్. సయ్యిద్ అన్వర్ , రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మొహ్మద్ అప్సర్‌లు పాల్గొన్నారు.

# యువగళాన్ని ఆపలేరు.. టీడీపీ విజయాన్ని ఆపలేరు..!

- వచ్చే ఎన్నికల్లో మీకు బుద్ధి చెప్పేది యువతే
- గ్రామాల్లో అభివృద్ధి పడకేసింది.. సమస్యలు తాండవం చేస్తున్నాయి
- భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్



**ధర్మవరం (చైతన్యరథం):** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను ఆపలేరని ధర్మవరం నియోజవర్గ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ విజయాన్ని కూడా మీరు ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. ముదిగుబ్బ మండలం కొండగట్టుపల్లి పంచాయతీలో బాబు ష్యూరిటీ – భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పి.కొట్టాల, కోటిరెడ్డిపల్లి, దేవరగుడిపల్లి గ్రామాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికీ వెళ్తూ టీడీపీ మ్యానిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే అందులో ఉన్న పథకాల గురించి వివరిస్తూ ముందుకు సాగారు. ఏ ఇంటిలో ఎంత మంది ఉన్నారు.. వారిలో ఎవరు ఏ పథకానికి అర్హులవుతారు.. ఆ పథకం వలన కలిగే లబ్ధి ఎంత అన్నది శ్రీరామ్ వివరించారు. మరోవైపు గ్రామాల్లో సమస్యలను శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. గత కొన్ని నెలలుగా పలు రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే వారు లేరని వారు వాపోయారు. వాటన్నింటి వివరాలు శ్రీరామ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పడకేసిందని.. సమస్యలు తాండవిస్తున్నాయన్నారు. ఏ గ్రామంలో కూడా నిధులు లేవన్న అసంతృప్తితో స్థానిక ప్రజాప్రతినిధులు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోతున్నామని చెబుతున్నారని శ్రీరామ్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా, ప్రజా అవసరాలు తీర్చకుండా ఇక మీరు ఏం సాధించినట్టని ప్రశ్నించారు. కేవలం కొందరికి సంక్షేమ పథకాలు ఇచ్చి.. మొత్తం రాష్ట్రాన్ని ఉద్ధరించినట్టు మాటలు చెబుతుంటారని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే ప్రతి గ్రామానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు మాత్రమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తరుపున కూడా నిధులు కేటాయిస్తామన్నారు. ప్రస్తుతం యువగళం ప్రారంభంతో పార్టీలోని యూత్ లో మళ్లీ ఊపు వచ్చిందన్నారు. లోకేష్ పాదయాత్రకు వస్తున్న స్పందన చూస్తుంటే.. యువతే పార్టీ మళ్లీ అధికారంలోకి తీసుకొస్తారనిపిస్తోందన్నారు..

# జగన్ పాలనలో విద్యా వ్యవస్థ సర్వనాశనం !

- "విద్యార్థి మేలుకో... భవిష్యత్ కాపాడుకో" అంటూ గోడ పత్రికలు విడుదల చేసిన టీఎన్ఎస్ఎఫ్ నేతలు



**గుంటూరు (చైతన్యరథం):** నాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధించి ఉద్యోగాల విప్లవం తీసుకొస్తామని హామీ ఇచ్చారని, నాలుగున్నరేళ్లుగా హెూదా సాధన విషయం పక్కనబెడితే... విద్యార్థులను, నిరుద్యోగులను నిండా మోసం చేశారని గుంటూరు జిల్లా టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మన్నవ వంశీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు ఉన్నత చదువుల కోసం గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాల్లో అర్థం – పర్థం లేని షరతులు విధించి మోసం చేస్తున్నారని అన్నారు. విద్యా వ్యవస్థను సర్వనాశనం చేస్తున్న జగన్ రెడ్డికి రాబోయే రోజుల్లో విద్యార్థులే తగిన బుద్ధి చెప్పాలని కోరారు. విద్యా వ్యవస్థను వైసీపీ ఏ విధంగా భ్రష్టు పట్టించిందో తెలియజేస్తూ యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు "విద్యార్థి మేలుకో... భవిష్యత్ కాపాడుకో"... పేరుతో వినూత్న కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందు కోసం జిల్లా పార్టీ కార్యాలయంలో గోడ పత్రికలు టీఎన్ఎస్ఎఫ్ నేతలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ... టీడీపీ ప్రభుత్వ హయాంలో అమలైన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర వాటికి సీఎం జగన్ పేర్లు మార్చి అమలు చేస్తూ, పైగా కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కూడా తానే ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేసుకుంటున్నాడని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇంట్లో చదివే ప్రతి ఒక్కరికీ అమ్మఒడి వర్తిస్తుందని చెప్పి... తీరా అధికారంలోకి వచ్చాక ఇంటికి ఒకరికే అని చెప్పి పేదలను దగా చేశాడన్నారు. మూడేళ్లకు రూ.4,500 కోట్లు ప్రైవేట్ యాజమాన్యాలకు చెల్లించకుండా మోసం చేశాడన్నారు. ప్రైవేట్ పాఠశాలల రెన్యువల్‌కు గడువు పదేళ్లు ఉండగా, వైసీపీ అధికారంలోకి వచ్చాక, దానిని మూడేళ్లకు కుదించిందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపాటి అమృతరావు, పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు కుంచకర్ల ధర్మతేజ, తూర్పు నియోజకవర్గ అధ్యక్షులు ఏలూరి నరేంద్ర, గుంటూరు పార్లమెంటరీ వైస్ ప్రెసిడెంట్ దంత ప్రశాంత్ గౌడ్, ప్రత్తిపాడు నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ నక్క హేమంత్, మురళి, నాగార్జున, తేజ తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చరిత్రగా 'యువగళం 2.0'

**- జోన్-2 ఇన్‌ఛార్జిగా యువగళం ఏర్పాట్లను పర్యవేక్షించిన ప్రత్తిపాటి**



**పి.గన్నవరం(చైతన్యరథం):** రాష్ట్ర రాజకీయాల్లో యువగళం మలివిడత యాత్ర సరికొత్త చరిత్రగా మిగిలి పోతుందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. జనసంద్రంగా మారుతున్న పాదయాత్ర పరిసరాలు, తాటిపాక కూడలిలో భారీ బహిరంగ సభకు తరలివచ్చిన అభిమానగణమే అందుకు నిదర్శనమని ఆయన తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం పొదలాడ నుంచి టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పునఃప్రారంభించిన యువగళం పాదయాత్రలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జోన్-2 ఇన్‌ఛార్జిగా ఉన్న ప్రత్తిపాటి 4 రోజులుగా స్థానికంగానే ఉంటూ యువగళం పాదయాత్ర రూట్, నాయకులతో సమన్వయ బాధ్యతలు కూడా పర్యవేక్షిస్తున్నారు. లోకేశ్ పాదయాత్ర చేసే మార్గం, బహిరంగ సభ ప్రాంతం, రాత్రి బస చేసే శిబిరం వద్ద ఏర్పాట్లు పరిశీలించి స్థానిక నేతలకు పలు సూచనలు చేశారు. పాదయాత్రలో కూడా లోకేశ్‌తో కలిసి నడిచిన ప్రత్తిపాటి యాత్ర జరుగుతున్న తీరు, మంగళవారం చేపట్టాల్సిన చర్యలపై లోకేశ్‌తో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి జగన్ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అలివికాని హామీలతో అన్ని వర్గాల వారికి గంపెడాశలు కల్పించి ఒక్క అవకాశమంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి అందర్నీ మోసం చేశారని, వైకాపా అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఏ వర్గం వారు సంతోషంగా లేరన్నారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని జగన్ ప్రతిపక్షాలపై కక్ష తీర్చుకునేందుకు ఉపయోగిస్తున్నారని, ప్రశ్నించేవారిని జైలుకు పంపించేందుకు ప్రాధాన్యతనిస్తున్నారని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వ అసమర్థ పాలనలో పన్నుల భారంతో సామాన్యులు బతకలేని పరిస్థితుల్లో ఉన్నారని మండిపడ్డారు. చేతగాని పరిపాలనతో జగన్‌రెడ్డి ప్రజా విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయారని విమర్శించారు. ఈ దుర్మార్గపు, దోపిడీ ప్రభుత్వం ఎప్పుడు దిగిపోతుందా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కారణంగా ప్రజలు జగన్‌ను ఒక్క ఛాన్స్‌కే పరిమితం చేసి, వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు.

# బాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ!

**- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి**



**కళ్యాణదుర్గం (చైతన్య రథం):** ప్రజా చైతన్యమే లక్ష్యంగా టీడీపీ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర పునః ప్రారంభం సందర్భంగా అనంత పురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం వడ్డేపాళ్యం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్ గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు మహిళలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చంద్ర బాబు తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ మహిళలు ప్రతి ఇంటికి చీర, గాజులు, పసుపు కుంకుమలను ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మహిళలు ఉన్నం లక్ష్మీదేవి, ఉన్నం వరలక్ష్మి, ఉన్నం వాణి స్థానిక నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టీడీపీ హయాంలో పల్లెలకు రక్షిత నీరిచ్చాం..

**- వైసీపీ ప్రభుత్వంలో నిర్వహణ అధ్వాన్నం - సెల్ఫీ ఛాలెంజ్‌లో కాలవ**



**రాయదుర్గం (చైతన్యరథం) :** నియోజకవర్గంలోని పల్లెల్లో ప్రజలకు రక్షిత మంచినీరు అందించేందుకు తన హయాంలో కృషిచేశామని మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50 వారాల సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా కనేకల్లు మండలం, ఆలూరు సమీపంలోని శ్రీరామిరెడ్డి తాగు నీటి పంపు హౌస్ వద్ద సోమవారం ఆయన 33వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక ఆగిపోయిన శ్రీరామిరెడ్డి పథకానికి సంబంధించి అధికారులతో సమీక్ష చేసి, అప్పట్లో జిల్లా కలెక్టర్ సహకారంతో పనులను పూర్తి చేశామని తెలిపారు. 2007లో కాంగ్రెస్ హయాంలో పనులు మొదలైనా అవి 2014దాకా పూర్తి కాలేదన్నారు. తాను చొరవ తీసుకుని నియోజక వర్గంలో 114 గ్రామాలకు ఈపథకం ద్వారా మంచి నీటి సదుపాయం కల్పించామన్నారు. తన అయిదేళ్ల పాలనలో రక్షిత తాగునీటి పథకాన్ని ఇబ్బందులు లేకుండా నడిపించామన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక సదరు పథకంపై కనీస శ్రద్ధ చూపడం లేదన్నారు. తాను శాసన సభ్యుడిగా ఉన్న సమయంలో వేసవి దృష్ట్యా ఎక్కడ మంచినీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించేవారమన్నారు. గతేడాది హగరి ఉధృత ప్రవాహం వల్ల దెబ్బతిన్న పైపు లైన్లను కొన్ని నెలల పాటు పట్టించుకోలేదన్నారు.

కనీస మరమ్మత్తులు కూడా చేసిన పాపాన పోలేదన్నారు. ఇప్పటికి కొన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య ఉండడం దురదృష్టకరమన్నారు. తాము రెండోసారి అధికారంలోకి వచ్చి ఉంటే ప్రతి ఇంటికి కొళాయి ఏర్పాటు చేసి, రక్షిత మంచి నీటి సౌకర్యం కల్పించేవారమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇంటింటికీ కొళాయి పథకాన్ని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజల సమస్యలను తీర్చే వారెవరో, మంచిపాలన అందించే వారెవరో ఆలోచన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ బాగుండాలని కోరుకునే నాయకుడు చంద్రబాబుని, మళ్లీ ఆయన్నే ఆశీర్వదించాల్సిన సమయం వచ్చిందని కాలవ శ్రీనివాసులు గుర్తు చేశారు.

# బీసీలకు సాధికారత ఎక్కడ ?

- **వైసీపీ పాలనలో రూ.75,000 కోట్ల సబ్ ప్లాన్ నిధుల దారి మళ్లింపు**
- **10% రిజర్వేషన్ కోతతో 16,800 మంది రాజ్యాంగబద్ధ పదవులకు దూరం**
- **టీడీపీ అమలు చేసిన 30కి పైగా సంక్షేమ పథకాలు రద్దు**
- **ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు**

**అమరావతి / విశాఖపట్నం (చైతన్యరథం):** భూస్వామ్యులకు, కొన్ని ఆధిపత్య వర్గాలకే పరిమితమైన రాజకీయాలను బీసీల చెంతకు, సామాన్యుడికి దగ్గర చేసిన ఘనత నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైందని టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు పేర్కొన్నారు. ఏ కులమైనా, వర్గమైనా అభివృద్ధి చెందాలంటే అక్కడ ఆర్థిక, రాజకీయ, సాంఘిక సాధికారత అవసరమన్నారు. ఆర్థిక సాధికారత పొందాలంటే బడ్జెట్లో బీసీలకు కేటాయించిన సబ్ ప్లాన్ నిధులు బీసీ వర్గాల అభ్యున్నతికి ఖర్చు చేయాలని, కానీ వైసీపీ ప్రభుత్వం సుమారు 75,000 కోట్ల రూపాయిలు సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిందని మండిపడ్డారు. బీసీ కులాలు తమ కాళ్లపై తాము ఆధారపడేందుకు ఉపయోగపడే ఆదరణ లాంటి 30కి పైగా బీసీ సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు కొరకు ప్రిపేర్ అయ్యే బీసీ అభ్యర్థుల కోసం నెలకొల్పిన బీసీ స్టడీ సర్కిల్సు, ప్రైవేట్ ఉద్యోగాలు పొందడానికి అవసరమయ్యే నైపుణ్య శిక్షణా కేంద్రాలను నిర్వీర్యం చేయడమే కాకుండా విదేశీ విద్యకు అందించే ఆర్థిక సహాయంపై అనేక ఆంక్షలు పెట్టి బీసీలకు విదేశీ విద్యను కూడా దూరం చేస్తున్నారని అన్నారు. ఈ తరహా ధోరణి మూలంగా వైసీపీ పాలనలో బీసీలకు ఆర్థిక సాధికారత శూన్యమైందని చిరంజీవిరావు ఆవేదన వ్యక్తం చేశారు.



**వైసీపీ పాలనలో అందని ద్రాక్షగానే రాజకీయ సాధికారత...**

బీసీలు తమ రాజకీయ పదవులు తాము పొందినప్పుడే రాజకీయ సాధికారత సాధించగలరని, కానీ ఈ వైసీపీ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్‌ను 34% నుండి 24% తగ్గించి 10% రిజర్వేషన్ కోత విధించడంతో, దీనివల్ల సుమారు 16,800 రాజ్యాంగబద్ధ పదవులను బీసీ వర్గాల వారు కోల్పోయారని అన్నారు. కీలకమైన నామినేటెడ్ పదవుల్లో విశ్వవిద్యాలయాల వీసీ నియామకాలలో సైతం బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. 56 బీసీ కార్పోరేషన్లు ఏర్పాటు చేసి వాటికి నిధులు, విధులు ఇవ్వక అవమానించిందని, కేవలం వారిని ఉత్సవ విగ్రహాలుగా మార్చేశారని మండిపడ్డారు.

వైసీపీ పాలనలో రాజకీయ సాధికారత అందని ద్రాక్షగానే మారిందని, బీసీలపై దాడులు చేయడం, తప్పుడు కేసులు పెట్టడం చేసి సాంఘిక సాధికారత హక్కులను కూడా క్షీణింపజేశారన్నారు. ఇన్ని విధాలుగా బీసీ వర్గాలను మోసం చేసి సాధికారత సాధించామని వైసీపీ ప్రభుత్వం చెబుతున్న మోసపూరిత వ్యాఖ్యలను నమ్మే స్థితిలో బీసీలు లేరన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి మెజారిటీగా ఉన్న బీసీ వర్గాలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని చిరంజీవిరావు పేర్కొన్నారు.

# ఒక్క ఛాన్స్ అంటూ అన్ని వర్గాలను మోసం చేసిన జగన్‌రెడ్డి : రామాంజనేయులు

**ప్రత్తిపాడు (చైతన్యరథం) :** ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను నమ్మించిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ బూర్ల రామాంజనేయులు విమర్శించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ మాకినేని పెద్దరత్తయ్య సూచనలతో గ్రామాల పర్యటన చేపట్టిన రామాంజనేయులు పెదనందిపాడు మండలం అన్నారం గ్రామానికి వచ్చారు. గ్రామంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రజలతో కలిసి బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే మేనిఫెస్టో గురించి ప్రతి కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందో అనే విషయాన్ని రైతులు, మహిళలు, యువతకు వివరించారు. ముఖ్యమంత్రిగా నారా



చంద్రబాబునాయుడు ప్రతి కుటుంబాన్ని లక్షాధికారులుగా చేసే పనిలో భాగంగా బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ ద్వారా పలు పథకాలను అందించబోతున్నారని వివరించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న రాష్ట్ర యువతకు చంద్రబాబు తప్పకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అని చెప్పి అన్ని వర్గాలను మోసం చేశారని విమర్శించారు. నవరత్నాల పేరుతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అందవలసిన పథకాలను పూర్తిగా రద్దుచేసి నవ మోసాలు చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో పెరిగిపోయిన నిత్యవసర సరుకులు ధరలు, పెట్రోల్ ధరలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దళితులకు అందవలసిన పథకాలను పూర్తిగా రద్దు చేశారని దుయ్యబట్టారు. అక్రమంగా కేసులు నమోదుచేసి చంద్రబాబుని 52 రోజులు రాజమండ్రి కారాగారంలో అన్యాయంగా పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబుని కారాగారంలో పెట్టినా, ఆయన హయాంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలు మాట్లాడుకున్నారన్నారు. గ్రామీణ ప్రాంత యువత నాడు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన టెక్నాలజీ వల్ల దేశ విదేశాల్లో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం పరిశీలకురాలు భీమినేని వందనా దేవి, ఆర్టీఎస్ పార్లమెంట్ కోఆర్డినేటర్ లక్ష్మి గణేష్, జంపని. హనుమంతరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నంగినేని రోశయ్య, గుజ్జర్లపూడి కోటేశ్వరరావు, దండా కృష్ణారావు, పిన్నింటి మోహనరావు, పిన్నింటి పూర్ణయ్య, పిన్నింటి సాంబశివరావు, పిన్నింటి వాసు, పంగులూరి రామకృష్ణ, కొమ్మాలపాటి శ్రీనివాస్, గణేశుని పూర్ణయ్య, గణేశుని వెంకటరామయ్య, తెలుగుదేశం, జనసేన పార్టీల కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చైతన్యరథం

యువగళం మొదలైంది...

# వైసీపీ నాయకులకు మళ్లీ టెన్షన్ మొదలైంది



- చంద్రబాబు, లోకేష్ జనంలోకి వస్తే మీకెందుకు అంత భయం
- 79రోజులు బయటకు రాకుండా ఆపారు.. కానీ విజయాన్ని మాత్రం ఆపలేరు
- లోకేష్ యువగళంకు సంఘీభావంగా రూరల్ మండలంలో పాదయాత్ర
- తాగునీరు, రోడ్డు సౌకర్యం కల్పించలేని అసమర్థుడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి
- మాజీ మంత్రి పరిటాల సునీత మండిపాటు

**రాప్తాడు (చైతన్యరథం):** నారా లోకేష్ యువగళం 79రోజులు తర్వాత ప్రారంభం కాగానే.. వైసీపీ నాయకులకు మళ్లీ టెన్షన్ మొదలైందని.. మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబు అరెస్ట్ తదనంతర పరిణామాల తరువాత లోకేష్ సోమవారం నుంచి మళ్లీ పాదయాత్ర ప్రారంభించిన నేపథ్యంలో పరిటాల సునీత సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీలో పార్టీ శ్రేణులతో కలిసి సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ముందుగా నరిగమ్మ ఆలయంలో పరిటాల సునీత ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకేష్ పాదయాత్ర ఎలాంటి ఆటంకాలు కల్గకుండా దిగ్విజయంగా ముందుగా సాగాలని ఆకాక్షిస్తూ పూజలు నిర్వహించారు. అనంతరం వందలాదిగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలతో కలసి ఆలయం నుంచి ద్వారక విల్లాస్ వరకు పాదయాత్ర చేపట్టారు. మార్గమధ్యలో ప్రజలు కూడా ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు పర్యటనలకు, నారా లోకేష్ యువగళం పాదయాత్రలకు అనూహ్యమైన స్పందన రావడం చూసి ఓర్వలేక అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు. దీంతో లోకేష్ పాదయాత్ర కూడా ఆగిపోయిందన్నారు. కానీ చంద్రబాబు బెయిల్ పై వచ్చిన తర్వాత లోకేష్ పాదయాత్ర ప్రారంభించారన్నారు. 79రోజుల తరువాత లోకేష్ పాదయాత్ర చేస్తుంటే... జనం గతం కంటే ఎక్కువగా వచ్చి స్వాగతం పలుకుతున్నారంటే.. ప్రజల్లో టీడీపీపై ఎంత నమ్మకం ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. కేవలం వారి పర్యటనలకే కాకుండా మేము జనంలోకి వెళ్తున్నా.. వచ్చేది తెలుగుదేశం పార్టీనేనని.. చంద్రబాబు కోసం తాము ఎదురు చూస్తున్నామని చెబుతున్నారన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో కనీసం రోడ్లు, తాగునీరు లేని దుస్థితి ఉందన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కోతలు మాట్లాడుతుంటారని.. కనీసం అనంతపురంకి సమీపంలో ఉన్న కాలనీల్లో రోడ్లు, ఇళ్లు నిర్మించలేని దుస్థితి ఉందన్నారు. వారు తాగునీటి సమస్యతో బాధపడుతున్నారంటే నీ చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోందన్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు పీకేశారన్న ఆగ్రహం, సంక్షేమ పథకాలు సరిగా అందించడం లేదన్న అసంతృప్తి ప్రజల్లో ఉందన్నారు. రేపు చంద్రబాబు కూడా జనంలోకి వస్తారని..ఇక ఆయన సీఎం కావడాన్ని ఎవరు ఆపలేరన్నారు. అలాగే రాప్తాడులో కూడా టీడీపీ జెండా ఎగురవేయడం ఖాయమని ఆమె అన్నారు...

కొనసాగిన బాబు ష్యూరిటీ – భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం

సంఘీభావ పాదయాత్ర అనంతరం పాపంపేట పంచాయతీలో బాబుష్యూరిటీ–భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం కొనసాగింది. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్తూ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. టీడీపీ– జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందించబోయే పథకాల గురించి వివరించారు. మహిళలకు ప్రతి నెల 15వందల ఆర్థిక సాయం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, అమ్మకు వందనం వంటి కార్యక్రమాల గురించి వివరించారు. యువతకు 3వేల నిరుద్యోగ భృతితో పాటు ఉద్యోగాల కల్పన వంటి అంశాల గురించి వివరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తామని సునీత ప్రజలకు హామీ ఇచ్చారు...

## అబద్ధాలతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిన జగన్

- జగన్ పాలనతో ప్రజలు విసిగిపోయారు
- ద్వారపూడిలో 4వ రోజు "బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ"

**మండపేట (చైతన్యరథం):** సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు నెరవేర్చలేని హామీలు ఇచ్చి, అబద్ధాల మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి సీఎం సీట్లో కూర్చున్నారని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ఆరోపించారు. మండపేట మండలం, ద్వారపూడి గ్రామంలో 4వ రోజు "బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో సోమవారం జనసేన, టిడిపి శ్రేణులతో కలసి క్లస్టర్ 1లో యూనిట్ 3,4 లలో ఇంటింటికీ పర్యటించారు. టిడిపి, జనసేన ఉమ్మడి ఎన్నికల ప్రణాళికను విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. మహిళలు, రైతులు, నిరుద్యోగులు, పిల్లలను పాఠశాలలకు పంపే తల్లుల కోసం పథకాలను ప్రవేశపెట్టారని వాటి ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని వివరించారు. రానున్న ఎన్నికల్లో అధికార వైకాపా ప్రభుత్వానికి ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని అన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ విలువలను సైతం తుంగలో తొక్కి అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వం ప్రశ్నించే ప్రజల గొంతు నొక్కుతుందని విమర్శించారు. ప్రజల కోసం పని చేస్తామని రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి తన సొంత అవసరాల కోసం, అనుమాయుల కోసం మాత్రమే పనిచేస్తున్నారన్నారు. ముఖ్యంగా ప్రతిపక్షాలపై కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజావ్యతిరేక పాలనతో ప్రజలు విసిగిపోయారని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రభుత్వ తప్పుడు విధానాలతో ప్రజలపై మోయలేని ఆర్థికభారం పడిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆశీస్సులు, అండ దండలతో తెదేపా, జనసేన కూటమి ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బీసీలను మోసం చేసిన ఘనత జగన్‌రెడ్డిదే..!

- ప్రశ్నిస్తే కేసులు, బెదిరింపులు
- ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడాలి
- 'బీసీల వెన్నువిరుస్తున్న జగన్‌రెడ్డి' పుస్తకావిష్కరణలో బీసీ నేతలు

**మంగళగిరి (చైతన్యరథం):** జగన్ ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇదేంటని ప్రశ్నిస్తున్న వారిపై కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నారని మంగళగిరి నియోజకవర్గ టీడీపీ బీసీ నాయకులు పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో సోమవారం బీసీలపై జరుగుతున్న దాడులపై నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య అధ్యక్షతన 'బీసీల వెన్నువిరుస్తున్న జగన్‌రెడ్డి' అనే పుస్తకాన్ని బీసీ నేతలు విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నందం అబద్దయ్య మాట్లాడుతూ జగన్ పాలనలో 74 మంది బీసీలు దారుణహత్యకు గురయ్యారని ఆరోపించారు. ఐదువేల మంది బీసీలపై దాడులు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 56 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసినా పెత్తనమంతా సకల శాఖ మంత్రి సజ్జలదేనని విమర్శించారు. రాష్ట్రంలోని జిల్లాలను ఐదు విభాగాలుగా చేసి రెడ్డి సామంత రాజులు పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. పేరుకే మంత్రి పదవులని, పెత్తనం రెడ్డిరాజులదేనని విమర్శించారు. మంగళవారం నాడు గుంటూరులోని ఎన్జీవోస్ కళ్యాణ మండపంలో జరిగే గుంటూరు జిల్లా అఖిలపక్ష బీసీ రౌండ్ టేబుల్ సమావేశానికి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున బీసీ నాయకులు, కార్యకర్తలు, బీసీలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి రాగనే 30కి పైగా బీసీ సంక్షేమ పథకాలు రద్దు చేశారన్నారు. బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి 16,800 రాజ్యాంగబద్ధమైన పదవులు దూరం చేశారన్నారు. రాష్ట్రంలో 14లక్షల ఎకరాల అసైన్డ్ భూములు కబ్జా చేస్తున్నారని, వాటిలో బీసీలవే ఎక్కువగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో 70 వేలకు పైగా బీసీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయలేదన్నారు. చంద్రబాబు హయాంలో బీసీలకు రాజ్యాంగ పదవులు ఉండేవని, జగన్ పాలన అంతా పెద్దరెడ్డిల మయంగా మారిందని విమర్శించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే మహిళలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తారన్నారు. అలాగే బీసీకు ప్రత్యేక చట్టం తీసుకరావడంతో పాటు అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా ఉంటారన్నారు.

**రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ...** సీఎం జగన్ నా బీసీలు అంటూ బీసీల గొంతు కోస్తున్నారని ఆరోపించారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ.76 వేల కోట్లుదారి మళ్లించారని ఆరోపించారు. బాపట్ల జిల్లాలో అమర్నాథ్‌గౌడ్ అనే బాలుడిపై పెట్రోలు పోసి కాల్చిచంపడం, ప్రొద్దుటూరులో చేనేత వర్గానికి చెందిన అడ్వొకేట్ నందం సుబ్బయ్య వైసీపీ అవినీతిని ప్రశ్నించినందుకు హత్య చేయడం లాంటి 74 సంఘటనలు చూస్తుంటే రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా లేదా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్, చంద్రబాబులు బీసీలకు వెనుదన్నుగా నిలిచి 34 శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. బీసీల బాంధవుడుగా చంద్రబాబు నిలిచారని, రాబోయే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెబుదామని అన్నారు.



**నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు మాట్లాడుతూ...** మోసపు మాటలతో అధికారంలోకి వచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి బీసీల వెన్ను విరుస్తూ అన్యాయం చేస్తున్నారని అన్నారు. జగన్ పాలన మద్యం, శాండ్, ల్యాండ్ కబ్జాలతో ప్రజా ధనాన్ని దోచేస్తున్నారని ఆరోపించారు. డాక్టర్ సుధాకర్ మాస్క్ ఇవ్వమని అడిగినందుకు ప్రభుత్వం ఆయనపై కక్ష కట్టి అకారణంగా చంపేశారని మండిపడ్డారు. మరో 90 రోజుల్లో ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు, బీసీలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మంగళగిరిలో బీసీలంతా ఏకమై వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డిని తరిమికొడతామన్నారు.

**మంగళగిరి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు మాట్లాడుతూ...** వైసీపీ పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందనీ, బీసీల్లో ఏఒక్క కుటుంబానికి రాయితీతో కూడిన ప్రయోజనాలు అందించలేదనీ, బీసీ సబ్‌ప్లాన్ కింద రూ.34వేల కోట్ల నిధులు దారి మళ్లించి వైసీపీ తీరని ద్రోహం చేసిందనీ ఆరోపించారు. మంత్రులు బీసీ సాధికారిత బస్సు యాత్ర చేపడుతున్న వైసీపీ నేతలు బీసీలకు ఏం చేశారో చెప్పాలన్నారు. బీసీల ఆత్మాభిమానాన్ని దెబ్బతీసిన వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరని అన్నారు.

**నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కూరపాటి మురళీరాజు మాట్లాడుతూ...** రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలపై దాడులు, హత్యలు ఎక్కువయ్యాయని ధ్వజమెత్తారు. కక్ష సాధింపు చర్యల్లో భాగం గానే టీడీపీ అధినేత చంద్రబాబు, మాజీ మంత్రి కొల్లు రవీంద్రపై సీఎం జగన్‌రెడ్డి తప్పుడు మద్యం కేసులు బనాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలందరూ, ముఖ్యంగా యువత, మహిళలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు మేల్కొని ఈ అరాచక వైసీపీ నాయకులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు కఠారి అప్పారావు, రాష్ట్ర పద్మశాలి సాధికార సమితి సభ్యులు ఊట్ల శ్రీమన్నారాయణ, పార్లమెంట్ పద్మశాలి సాధికార సమితి కన్వీనర్ బట్టు చిదానందశాస్త్రీ, మున్నంగి శేషగిరిరావు, డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావు, అన్నం నాగబాబు, బూదాటి శ్రీనివాసరావు, గోలి శౌరి, సి.హెచ్ వీరేశ్వరరావు, దామర్ల దుర్గారావు, కోవెలకారు రామకృష్ణ, గుంటి నాగరాజు, తాడిబోయిన వెంకటేశ్వరరావు, ఇజ్జగాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రజకుల పేరుతో జగన్ రెడ్డి నీచ రాజకీయం

- నాలుగున్నరేళ్లలో రజకులను ఏం ఉద్ధరించారో చెప్పగలరా?
- రజకులపై దాడులకు పాల్పడుతున్నా నోరెత్తని జగన్ రెడ్డి... రజకుల ఓట్ల కోసం కుట్రలు చేస్తున్నాడు
- రాజకీయాల్లో జగన్ రెడ్డిని మించిన దుర్మార్గమేమీ లేదన్న వీరంకి వెంకట గురుమూర్తి



**విజయవాడ (చైతన్యరథం):** ప్రజల్ని కులాలు, మతాలుగా విడదీసిన జగన్‌రెడ్డి ఇప్పుడు ఏకంగా కులాల పేరుతో నీచ రాజకీయానికి దిగాడని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ బీసీ విభాగం కార్యదర్శి వల్లూరు మధుసూదన్ రావు ధ్వజమెత్తారు. విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నాలుగున్నర సంవత్సరాలుగా జగన్ రెడ్డి రజకులకు చేసిందేమీ లేకపోగా, చంద్రబాబు ఏమీ చేయలేదంటూ దుర్మార్గంగా నిందలేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు దోబీ ఘాట్స్ కట్టారని, ఉచిత కరెంటుతో పాటు రజక కార్పొరేషన్ ద్వారా రూ.193 కోట్లను స్వయం ఉపాధి రుణాలుగా ఇచ్చారని తెలిపారు. రజకులకు ఎమ్మెల్సీ ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని, కానీ, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రజక కార్పొరేషన్ నిర్వీర్యం చేశారని అన్నారు. జగన్ రెడ్డి నీకు కొంచమైనా సిగ్గు ఉంటే ఐక్యతగా ముందుకెళ్తున్న రజక జాతిలో చిచ్చులేపి వాళ్ళని అనుగదొక్కాలని చూడవని అన్నారు. గతంలో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మునురాజమ్మని రజక మహిళ షాపు పగలగొట్టి ఆమె మీద ఎస్సీ,ఎస్టీ కేసు పెట్టినప్పుడు ఎందుకు స్పందించలేదు? రాష్ట్రంలో ఎంతో మంది మీద దాడులు మానభంగాలు జరిగితే ఎందుకు మాట్లాడలేదు? కులం పేరు ఎత్తి మాట్లాడితే ఎక్కడికి వెళ్లారు? ఈరోజు ఎలక్షన్ల కోసం రాజకీయాల కోసం రజక జాతిని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్న వీళ్ళందరికీ రజక జాతి తప్పకుండా బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. బీసీ'ఎ' గ్రూపులోని 51 కులాలకు నాలుగున్నర సంవత్సరాల్లో రూ.10 కోట్లు కూడా ఖర్చు చేయకుండా.. ఎంతో చేశానని చెప్పుకోవడం జగన్ రెడ్డి సిగ్గుమాలిన రాజకీయానికి నిదర్శనమన్నారు. స్వయం ఉపాధి కల్పించడం కోసం నాడు ఆదరణ పథకం కింద పరికరాలిచ్చి, భారీ వాషింగ్ మెషిన్లిచ్చి రజకులకు ఉపాధి కల్పిస్తే.. నేడు జగన్‌రెడ్డి అన్నీ రద్దు చేసి వారిని రోడ్డున పడేశాడు. ఇంత దుర్మార్గంగా పని చేస్తూ కూడా రజకుల్ని ఉద్ధరించారని జగన్‌రెడ్డి, ఆయన ముఠా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి పంచన చేరి కులానికి దగా చేస్తున్న బీసీ నేతలు మారాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక నాయకులు సురభి రంగారావు పోలేపల్లి శ్రీను పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రం సుభిక్షం!

- లోకేష్ యువగళం పాదయాత్ర పున ప్రారంభంతో వైసీపీలో మళ్లీ వణుకు
- వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాలి
- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం (చైతన్యరథం):** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పున ప్రారంభించిన యువగళం పాదయాత్రతో వైసీపీ నాయకుల్లో మళ్లీ వణకు మొదల్కొందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 34వ డివిజన్లో స్థానిక టీడీపీ నాయకులు రెడ్డి సతీష్, బీవీ శివారెడ్డి, పులి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నగర కమిటీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో డివిజన్లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. రాష్ట్రానికి ఎంతో మంది ముఖ్యమంత్రులు అయ్యారని, జగన్ లాగా ఎవరూ ప్రతిపక్ష నాయకులను ఇలా నిర్బంధించలేదన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రితో ఎలాంటి ఉపయోగం లేదన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అవినీతి ఆరోపణలను రుజువు చేయకుండా జగన్ ప్రభుత్వం మరిన్ని కేసులు పెడుతోందని తూర్పారబట్టారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు.



# రాష్ట్రాన్ని గాడిలో పెట్టగల సమర్థులు చంద్రబాబు

- ఏలూరు బడేటి చంటి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ



**ఏలూరు (చైతన్యరథం):** మహానాడు వేదికగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ఏలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ బడేటి రాధాకృష్ణయ్య పేర్కొన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టగల సమర్థులు చంద్రబాబు మాత్రమేనన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి పథకాన్ని ఖచ్చితంగా రాబోయే టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్తకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఏలూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేసి పథకాల అమలు గురించి వివరించారు. రాష్ట్రానికి మరోసారి చంద్రబాబుకు ముఖ్యమంత్రి కావాలని, ఆయనతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అంతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని వైసీపీ ప్రభుత్వ దౌర్జన్యాలను ఎక్కడికక్కడ ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ డివిజన్ ఇంచార్జ్ నాయుడు సోము, బురి దినేష్, వేగి గంగాధర్ రావు, సూర్యనారాయణ, ఎస్ .కే జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు గ్యారెంటీ

# కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజలకు చేరవేద్దాం..!




- గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ నసీర్ అహ్మద్

**గుంటూరు (చైతన్యరథం):** గుంటూరు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం మరింత ప్రజలకు చేరవేసే విధంగా భవిష్యత్ కార్యాచరణపై గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మొహమ్మద్ నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దాసరి రాజా మాస్టర్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ... టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి ఓటర్‌కి చేరవేసే విధంగా టిడిపి నాయకులు కార్యకర్తలు పని చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు లక్ష్యంగా తూర్పు నియోజకవర్గంలో జండా ఎగరేసే ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఆటంకాలు సృష్టించిన కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దయారత్నం, ముప్పవరపు భారతి, యర్రగొపు నాగేశ్వేరావు, సొపాటి రత్నం, నాయుడు మధు, బొంతలా సాయి, మహంకాలి నరసింహారావు, శ్రీను నాయక్, వేములకొండ శ్రీను, గంగుళూరి నవీన్, ఆనంద్, బలరాం, ఖరీముల్లా, కోనకల్లా సత్యం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుపుతూ..

# చైతన్యాన్ని తెచ్చే గోడ పత్రికలను ఆవిష్కరించిన కాలవ



**రాయదుర్గం (చైతన్యరథం):** 'విద్యార్థి మేలుకో భవిష్యత్తును కాపాడుకో' అంటూ రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గోడ పత్రికలను పార్టీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ఆవిష్కరించడం జరిగింది. టీడీపీ నారా చంద్రబాబు ఆదేశాల మేరకు తెలుగు నాడు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ వైయస్సార్ ప్రభుత్వంలో విద్యార్థులకు నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుపుతూ వారిలో చైతన్యం తెచ్చేందుకు విద్యార్థి మేలుకో భవిష్యత్తు కాపాడుకో అంటూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ నాడు పాదయాత్రలో మాయమాటలు చెప్పి ముఖ్యమంత్రి అవ్వాలనే పంతంతో రాజకీయాలు చేసి మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో విద్యార్థులకు నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరిగింది ఎందుకంటే విద్యార్థులకు మేనమామ అని చెప్పుకుంటూ విద్యార్థుల పాలిట కంస్మమామగా ఈరోజు చరిత్రలో నిలబడిపోయాడు నిరుద్యోగులకు ఉద్యోగం అసలు కల్పిస్తాను అంటూ మాయ మాటలు చెబుతూ ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి అయిన జగన్ మోహన్ రెడ్డి నేడు విద్యార్థులు నిరుద్యోగులు పాలిట శాపంగ మారి వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాడు. కాబట్టి రాబోయే 2024 సంవత్సరం సార్వత్రిక ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడుముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రం బాగుపడుతుంది విద్యార్థులకు ,నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థి మేలుకో భవిష్యత్తును కాపాడుకో అంటూ కార్యక్రమాలు నెలరోజుల పాటు చేపట్టడం జరుగుతుంది

# భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో దామచర్ల



**ఒంగోలు (చైతన్యరథం) :** జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం ఒంగోలు నగరంలోని 5వ డివిజన్ (గోపాల్ నగర్) నందు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ..ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. డివిజన్ లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని..రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు.వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు.ఈ కార్యక్రమం లో కొఠారి నాగేశ్వరావు,కామేపల్లి శ్రీనివాసరావు,కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్,షైక్ కపిల్ బాషా,డివిజన్ అధ్యక్షులు ఆవుల శ్రీను, కొనంకి శ్రీనివాస్, మంచాల వెంకటేశ్వర్లు,మంచాల శ్రీనివాసులు,బొల్లినేని వాసు కృష్ణ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

### కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం: అమిత్ షా

కరీంనగర్: తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. బీజేపీకి ఓటువేస్తే బీసీ సీఎం అవుతాడన్నారు. కరీంనగర్‌లో ఎన్నికల ప్రచారంలో అమిత్‌షా మాట్లాడుతూ పేదల తరుపున మాట్లాడినందుకే ఈటలపై సీఎం కేసీఆర్ కక్ష పెంచుకొని పార్టీ నుంచి బయటకి పంపారని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఒప్పదం జరిగిందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్‌ను సీఎం, కేంద్రంలో రాహుల్‌ను పీఎం చేయాలని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్,ఎంఐఎం మూడుపార్టీలు ఒక్కటే అన్నారు. రాష్ట్రంలో ముస్లింలకు ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్ తీసివేస్తామన్నారు.

### కరెంట్ కావాలో.. కాంగ్రెస్ కావాలో తేల్చుకోండి: కేటీఆర్

జగిత్యాల: కాంగ్రెస్ నాయకులు మూడు గంటల కరెంట్ చాలని అంటున్నారని.. అసలు రైతులు ఎలాంటి మోటారు వాడతారో తెలియని పార్టీకి ఓటేద్దామా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. సోమవారం వెల్గటూర్ మండల కేంద్రంలో బీఅర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఅర్ మాట్లాడుతూ కరెంట్ కావాలో.. కాంగ్రెస్ కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. 11 ఛాన్సులు తీసుకున్న కాంగ్రెస్ పార్టీ.. మళ్లీ ఒక్క ఛాన్స్ అంటూ వస్తోందన్నారు. ప్రజలు ఆలోచించాలి.. అగం కావద్దని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే.. తెలంగాణ రాష్ట్రం చచ్చిపోతుందన్నారు. దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ధర్మపురి నియోజక వర్గంలో దళిత బంధు పథకం ఇంటింటా అందజేస్తామన్నారు. స్తంబంపల్లి వద్ద ఇథనాల్ ప్రాజెక్ట్ రద్దు చేసి, వ్యవసాయ కళాశాలను ఏర్పాటుచేశామని కేటీఆర్ వెల్లడించారు.

తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ రెండు కొత్త పథకాలు తీసుకువస్తున్నామని చెప్పారు. ఒకటి సన్నబియ్యం, రెండోది రూ. ఐదు లక్షల కేసీఆర్ జీవిత బీమా.. ఈ రెండు పథకాలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. అలాగే అసైన్డు భూములు ఉన్నవారికి మంత్రి శుభవార్త చెప్పారు. డిసెంబర్ 3 తర్వాత అసైన్డు భూములు ఉన్నప్రతి ఒక్కరికి పూర్తిస్థాయి యాజమాన్య హక్కు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

### రైతుబంధు రాకపోవడానికి కారణమైన..

### బీఆర్ఎస్ నేతలను తరిమికొట్టండి: రేవంత్

డోర్నకల్: రైతుల ఖాతాలో రైతుబంధు నిధులు వేయాలని ఈసీకి తాము కూడా విజ్ఞప్తి చేశామని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తెలిపారు. సోమవారం డోర్నకల్ కాంగ్రెస్ విజయభేరి సభలో ఆయన మాట్లాడుతూ ఈసీ అనుమతి ఇచ్చినా..హరీష్‌రావు నోటి దూల,కేసీఆర్ అతి తెలివివల్ల... రైతుబంధు ఆగిందన్నారు. రైతుల ఖాతాల్లో పడాల్సిన రూ.5వేల కోట్లు ఆగిపోయాయని రేవంత్ పేర్కొన్నారు. రైతుబంధు రాకపోవడానికి కారణమైన బీఆర్ఎస్ నేతలను తరిమికొట్టాలని రైతులకు రేవంత్ విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ కుట్ర వల్లే రైతుల ఖాతాలో పడాల్సిన నిధులు ఆగిపోయాయన్నారు. అల్లుడు హరీష్ వల్లే రూ.5వేల కోట్లు ఆగిపోయాయని... దీనికి కేసీఆర్ సమాధానం చెప్పాలని రేవంత్ అన్నారు. నవంబర్ 30న అల్లుడు హరీష్‌కు.. మామ కేసీఆర్‌కు బుద్ది చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు ఏటా ప్రతీ ఎకరాకు రూ.15వేలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్‌దని రేవంత్ పేర్కొన్నారు.

### మద్యం ధర తగ్గించి అమ్మితే జైలు, జరిమానా

**- షాపు యజమానులకు ఎక్సయిజ్ అధికారుల హెచ్చరిక**

హైదరాబాద్: ఓ వైపు తెలంగాణ ఎన్నికల పోలింగ్ సమీపిస్తోంది... మరోవైపు ఎక్సయిజ్ పాలసీ(మద్యం విధానం) గడువు ముంచుకొస్తోంది. ఈ నేపథ్యంలో ఎక్సయిజ్‌శాఖ మద్యం విక్రయాలపై దృష్టిసారించింది. ఎమ్మార్పీ ధరకంటే తక్కువకు విక్రయించొద్దని వ్యాపారులకు స్పష్టం చేస్తోంది. అలా విక్రయిస్తే చర్యలు, శిక్షలు తప్పవని హెచ్చరిస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 2620 మద్యం దుకాణాలున్నాయి. ఈ నెల 30న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా 28 నుంచి 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం విక్రయాలు నిలిపేయాల్సి ఉంటుంది. దీనికితోడు ఈ నెల 30తో ప్రస్తుత మద్యం విధానం గడువు ముగియనుంది. డిసెంబరు 1 నుంచి కొత్త లైసెన్స్‌దారులు విక్రయాలు ప్రారంభించనున్నారు. దీంతో ఆ గడువులోగా మద్యం వ్యాపారులు తమ దుకాణాల్లోని నిల్వలను ఖాళీ చేయాల్సి ఉంటుంది. కీలకమైన సమయంలో రెండు రోజులు అమ్మకాలు నిలిచిపోవటం వ్యాపారులకు దెబ్బగానే భావిస్తున్నారు. ఈ లెక్కన వ్యాపారులు 30వ తేదీ సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మిగిలిపోయిన మొత్తం మద్యాన్ని విక్రయించాలి. స్వల్ప వ్యవధిలో తమ వద్ద ఉన్న నిల్వలను ఖాళీచేయడానికి వ్యాపారులు ఎమ్మార్పీ కంటే తక్కువ ధరకు మద్యం విక్రయిస్తారన్న ఉద్దేశంతో ఆబ్కారీ శాఖ అధికారులు నిఘా పెంచారు. ఎమ్మార్పీ కంటే తక్కువ ధరకు మద్యం విక్రయించొద్దంటూ ఆబ్కారీశాఖ కమిషనర్ జ్యోతి బుద్ధప్రకాశ్ తాజాగా ఉత్తర్వులు జారీచేశారు. ఎక్సైజ్ నిబంధనల ప్రకారం...ఎమ్మార్పీ కంటే తక్కువ ధరకు మద్యం అమ్మితే రూ.3 లక్షల నుంచి రూ.4లక్షల వరకు జరిమానా విధించాల్సి ఉంటుందని ఉత్తర్వులో పేర్కొన్నారు. నేరం రుజువైతే 6నెలల నుంచి రెండేళ్ల వరకు జైలుశిక్ష పడుతుందని మద్యం వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నారు.

# మూఢ నమ్మకాలతో సచివాలయం కూల్చివేత: మోదీ

## ప్రజాధనం వృథా చేశారని కేసీఆర్‌పై మండిపాటు



మహబూబాబాద్:తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అంధవిశ్వాసాలు ఎక్కువని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. మూఢ విశ్వాసాలతో ప్రజాధనం వృథాచేశారని ఆరోపించారు. అంధ విశ్వాసాలతోనే చక్కగా ఉన్న సచివాలయం కూల్చారన్నారు. అలాంటి సీఎం మనకు అవసరమా అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్‌లో సోమవారం నిర్వహించిన భాజపా బహిరంగసభలో మోదీ మాట్లాడారు. తెలంగాణలో తొలిసారి భాజపా సర్కార్ ఏర్పడబోతోందని..భారాస అవినీతిపరులను జైలుకు పంపిస్తామని మోదీ అన్నారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్,భారాస నాశనం చేశాయని విమర్శించారు. గతంలో కేసీఆర్ ఢిల్లీకి వచ్చి భాజపాతో కలుస్తామని అడిగారని... తన వారసుడిని సీఎంగా చేస్తే భాజపాతో కలుస్తామన్నారని చెప్పారు. కేసీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించడంతో భాజపాను తిట్టడం మొదలు పెట్టారని మోదీ అన్నారు.

**ఈ ఎన్నికల్లో కేసీఆర్‌కు ప్రజలు పూర్తి సినిమా చూపిస్తారు.**

హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు ట్రైలర్ చూపించారని,ఈ ఎన్నికల్లో ఆయనకు పూర్తి సినిమా చూపిస్తారని ప్రధాని మోదీ అన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారసభలో మోదీ ప్రసగించారు.వచ్చే ఐదేళు తెలంగాణ భవిష్యత్ చాలా కీలకమని చెప్పారు. పదేళ్లబాలుడి తల్లిదండ్రులు అతని భవిష్యత్ కోసం ఎంతో ఆలోచిస్తారని చెప్పిన ఆయన...పదేళ్ల వయసున్న తెలంగాణకు కూడా వచ్చే ఐదేళ్లు ఎంతో కీలకమని చెప్పారు. రానున్న ఐదేళ్లలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ కావాలి. రాష్ట్రంలో భాజపా సర్కార్ రావాల్సిన అవసరంఉంది. అభివృద్ధికి ఓటేయాలంటే భాజపాకే ఓటేయాలి. తెలంగాణలో మార్పు గాలివీస్తోంది.మార్పుతథ్యం. ప్రజలను మోసం చేసేందుకుఉన్న ఏఒక్క అవకాశాన్నీ భారాస, కాంగ్రెస్ వదిలి పెట్టలేదు. ఆ రెండూ కుటుంబ పార్టీలే. దేశానికి మార్గనిర్దేశం చేసిన పీవీని ప్రధానిగా తెలంగాణ అందించింది.ఆయన్ను కాంగ్రెస్ ఎంతగానో అవమానించింది. భాజపా మాత్రమే తెలంగాణ ప్రతిష్టను పెంచుతుంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పీఎఫ్ఐ వంటి తీవ్రవాద సంస్థలకు ఊతం లభిస్తుంది. మరోవైపు రైతులకు నీళ్లు ఇస్తానని చెప్పి కేసీఆర్... లక్షల కోట్లు దోచుకున్నారని మోదీ విమర్శించారు.

# తెలంగాణ ఆశలు నెరవేరాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి

### ప్రజా సమస్యలపై బీఆర్ఎస్‌కు అవగాహన, చిత్తశుద్ధి లేదు: ప్రియాంక గాంధీ



భువనగిరి: తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలంటే కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని ఆపార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ పిలుపు ఇచ్చారు. సోమవారం భువనగిరిలో నిర్వహించిన రోడ్డుషోలో ఆమె మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఇక్కడ చిన్న చిన్న దుకాణాలు ఉన్నాయని, రైతులు, విద్యార్థులు ఉన్నారని, వారు ఏం కోరుకుంటున్నారో తనకు తెలుసునని వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి ఏమాత్రం అవగాహన, చిత్తశుద్ధి లేదని దుయ్యబట్టారు.

ఏడేళ్ల క్రితం నోట్ల రద్దు సమయంలో ప్రజలు ఏటీఎం కేంద్రాలు, బ్యాంకుల వద్దకు డబ్బుల కోసం వెళ్లి ఎంతగా ఇబ్బంది పడ్డారో మనమంతా చూశామని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత కరోనా మనకు ఇబ్బందులను తీసుకు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ యువతకు ఉద్యోగాలు కావాలంటే... మీ ఆశలు నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు ఇలా అందరి విషయాల్లో కేసీఆర్ ప్రభుత్వం కళ్లు మూసుకొని నిద్రపోతోందని విమర్శించారు.

**బీఆర్ఎస్ మళ్లీ గెలిస్తే భూములు లాక్కుంటారు**

బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే భూ మాఫియా చేస్తారని ప్రియాంకగాంధీ ఆరోపించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజా సమస్యలు, ఉద్యోగాలు, ధరల పెరుగుదలపై పట్టించుకోలేదు. తెలంగాణలోని పెద్దనేతలు ఫామ్‌హౌస్‌లో ఉంటూ విలాస జీవితాన్ని గడుపుతున్నారు.భువనగిరి ఎమ్మెల్యే ప్రజా సమస్యలపై ఎన్నడు నోరు మెదపలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం పైనుంచి కింది వరకు అంతా అవినీతిమయం. తెలంగాణలో బీఆర్ఎస్ నేతలు ధనవంతులు, ప్రజలు మాత్రం పేదలు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగాలురావు.. ధరణి పేరుతో ఉన్న భూమిని గుంజుకుంటారు. తెలంగాణ అప్పులు ఇంకా పదిరెట్లు పెరుగుతాయని ప్రియాంక విమర్శించారు.

# ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలి: కేసీఆర్



షాద్‌నగర్: త్వరలో జరగనున్న ఎన్నికల్లో అభ్యర్థులతో పాటు వారిపార్టీల దృక్పథం,చరిత్ర చూడాలని భారాస అధినేత,సీఎం కేసీఆర్ కోరారు. రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించే ఓటును వివేకంతో వేయాలని పిలుపునిచ్చారు. రాయేదో... రత్నమేదో చూసి ఓటేయాలన్నారు. షాద్‌నగర్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడారు.మంచివాళ్లకు ఓటేస్తేమంచి ప్రభుత్వంవస్తుంది. అందుబాటులో ఎవరుంటారు? నియోజకవర్గం కోసం ఎవరుపనిచేస్తారు? అనే విషయాలను ప్రజలు ఆలోచించాలి. 2004లో కాంగ్రెస్‌తో భారాస(నాటి తెరాస)పొత్తు పెట్టుకుంటే నాడు కేంద్రం,రాష్ట్రంలో అధికారంలోకి వచ్చారు.2005లో తెలంగాణ ఇస్తానని చెప్పి ఇవ్వలేదు. కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అని దిగితే ప్రత్యేక రాష్ట్రం వచ్చింది. ఉన్న తెలంగాణను 1958లో ఊడ గొట్టిందే కాంగ్రెస్ పార్టీ. ఇందిరమ్మ రాజ్యం తెస్తామని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. అప్పుడు ఆకలి కేకలు తప్ప ఏమీ లేదు. ఇందిరమ్మ పాలన బాగుంటే ఎన్టీఆర్ పార్టీ పెట్టి రూ.2కే కిలో బియ్యం ఎందుకిచ్చారు? పదేళ్ల క్రితం తెలంగాణ ఎట్లుండే.. ఇప్పుడెట్లుందో ప్రజలు గమనించాలి"అని కేసీ ఆర్ అన్నారు.

ఉన్న తెలంగాణను1958లో ఊడగొట్టిందే కాంగ్రెస్ పార్టీ. తెలంగాణను ఆంధ్రలో కలపడం వల్ల 50 ఏళ్లు వెనక్కి పోయాం. ఏన్నో గోసలు పడ్డాం. గులాబీ జెండాపట్టి అందరం పోరాడితే,నేను తిరిగి ఆమరణ నిరాహారదీక్షకు కూర్చున్నాక కాంగ్రెస్ పార్టీ దిగివచ్చింది. అలా సాధించుకున్న తెలంగాణను ఈ పదేళ్లు ఎంతో అభివృద్ధి చేసుకున్నాం. ఇవాళ అనేక రంగాల్లో తెలంగాణ అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలి. అందుకే ఈసారి ప్రజలు బాగా ఆలోచించి ఓటు వేయాలి. మీరు వేసే ఓటు... రాష్ట్రం, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తుంది.రైతుబంధు ఇచ్చి ప్రజల డబ్బు వృథా చేస్తున్నామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. భారాసను గెలిపిస్తే...రైతుబంధును కొనసాగించడమే కాదు...రూ.18వేలకు పెంచుతాం.మేం తీసుకొచ్చిన ధరణిపోర్టల్ వల్ల ప్రజల భూములు భద్రంగా ఉన్నాయి.రైతుల వేలిముద్రలేకుండా భూరికార్డులను సీఎం కూడా మార్చలేరు. రైతు బంధు ఆపాలని కాంగ్రెస్ గత నెలలో ఈసీకి ఫిర్యాదు చేసింది.నేను విజ్ఞప్తిచేస్తే...ఈనెల 28న రైతు బంధు ఇచ్చేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది.కాంగ్రెస్‌నేతలు మరోసారి ఫిర్యాదు చేయడంతో రైతుబంధు చెల్లింపులను నిలుపుదల చేస్తూ ఈసీ ఆదేశాలు జారీ చేసిందని కేసీఆర్ అన్నారు.

# రైతుబంధుకు అనుమతి ఉపసంహరణ

### మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలే కారణమన్న ఈసీ

ఢిల్లీ: తెలంగాణ ఎన్నికల ముందు కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. 'రైతుబంధు' సాయం పంపిణీకి ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకుంది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 28లోపు రైతు బంధు పంపిణీ చేసేందు కు ఇటీవల తెలంగాణ ప్రభుత్వానికి ఈసీ అనుమతి ఇచ్చింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో నియమాలను ఉల్లంఘించారంటూ ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఎన్నికల ప్రచార సభల్లో రైతుబంధు గురించి ప్రస్తావించరాదని... లబ్ధి పొందేలా వ్యాఖ్యలు చేయొద్దని ముందే ఈసీ షరతు విధించింది. అయితే రైతుబంధుపై మంత్రి హరీశ్‌రావు చేసినవ్యాఖ్యలు ఎన్నికల నియ మావళికి విరుద్ధమని పేర్కొంటూ తాజాగా ఈసీ అనుమతి నిరాకరించింది.

యాసంగి సీజన్ కోసం రైతుబంధు పథకం కింద పెట్టుబడి సాయం పంపిణీకి కేంద్రఎన్నికల సంఘం శుక్రవారం రాత్రి అనుమతించింది. ఈ నెల 28 వరకు చెల్లింపులు చేపట్టాలని స్పష్టం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన ఆదేశాలకు అనుగుణంగా చెల్లింపులనుపూర్తిచేయాలని నిర్దేశించింది. ఏటా ప్రభు త్వం పెట్టుబడి సాయంగా ఒక్కో సీజన్‌కు ఎకరానికి రూ.5వేల చొప్పున రెండు సీజన్‌లకు మొత్తం రూ.10వేలను రైతుల ఖాతాల్లో నేరుగా జమచేస్తోంది.రాష్ట్రంలో వానాకాలంతో పాటు యాసంగి సీజన్ ఆరంభానికి ముందు నిధులు విడుదలచేయడం ఆన వాయితీ. ఈ సారి శాసనసభ ఎన్నికల దృష్ట్యా కోడ్ అమల్లోకి రావడంతో ప్రభుత్వం నుంచి యాసంగి సీజన్‌కు నిధుల జమ జరగ లేదు. ఇది కొనసాగుతున్న పథకమని, దీనికి కోడ్ వర్తించదని... యథావిధిగా ఈసాయం విడుదలకు అనుమతించాలని ప్రభుత్వం గత నెలలో ఈసీని కోరుతూ లేఖ రాసింది. పరిశీలించిన ఈసీ మూడు రోజుల క్రితం నిధుల జమకు అనుమతి మంజూరు చేసింది. తాజాగా ఆ అనుమతిని ఎన్నికల సంఘం ఉపసంహరించు కుంది. ఈసీ అనుమతి నిరాకరణతో రాష్ట్రంలోని 10 లక్షల మంది రైతులకు 'రైతుబంధు' సాయం నిలిచిపోనుంది.

## పార్లమెంట్ శీతాకాల

# సమావేశాల తేదీలు ఖరారు



**ఢిల్లీ :** పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభ తేదీలపై ఉత్కంఠత వీడింది. 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 3న వెలువడనున్న మరసటి రోజు డిసెంబర్ 4 నుంచి సమావేశాలు మొదలుకానున్నాయి. డిసెంబర్ 22 వరకు కొనసాగనున్నాయని తెలుస్తోంది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి డిసెంబర్ 2న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారని జాతీయ మీడియా రిపోర్టులు పేర్కొన్నాయి.

ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉంది. నిజానికి పార్లమెంట్ సెషన్ ప్రారంభానికి ఒక రోజు డిసెంబర్ 3నే అఖిలపక్ష సమావేశం జరగాల్సి ఉన్నప్పటికీ అదే రోజున 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఉండడంతో డిసెంబర్ 2న సమావేశమవనున్నారు. కీలక బిల్లుల ఆమోదింపజేసుకోవాలని చూస్తున్న ఎన్డీఏ సర్కార్‌పై 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రభావం చూపించవచ్చనే రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. హోమ్‌పై స్టాండింగ్ కమిటీ ఇప్పటికే మూడు నివేదికలను ఆమోదించినందున, ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌ల స్థానంలో మూడు కీలక బిల్లులను ఈ సెషన్ లో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన మరో కీలక బిల్లు పార్లమెంటులో పెండింగ్‌లో ఉంది. వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వం, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధం కారణంగా పార్లమెంటు ప్రత్యేక సెషన్‌లో ఈ బిల్లుకి ఆమోదం లభించలేదు. ఈ బిల్లు కేబినెట్ హోదాతో సమానంగా సీఈసీ, ఈసీల హోదాను మార్చాలని సూచిస్తోంది.

## కోర్టులను ఆశ్రయించేవారికి

# డబ్బు, భాష అడ్డంకి కారాదు

**- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**



**న్యూఢిల్లీ :** న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించేవారికి డబ్బు, భాష అడ్డంకి కారాదని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఆల్ ఇండియా జ్యుడీషియల్ సర్వీసెస్‌ను తీసుకు రావాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ఆదివారం సుప్రీంకోర్టు ఆవరణలో అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్రపతి ఆవిష్కరించారు. రాజ్యాంగ దినోత్సవం (నవంబర్ 26) సందర్భంగా సుప్రీంకోర్టు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో న్యాయ సేవలు ప్రజలందరికీ అందుబాటులోకి రావాలన్నారు.

ఈ కార్యక్రమానికి సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, సంజీవ్ ఖన్నా, కేంద్ర న్యాయమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. సీజేఐ డీవై చంద్రచూడ్ మాట్లాడుతూ పౌరులు కోర్టులను ఆశ్రయించడానికి భయపడవద్దన్నారు. గత ఏడు దశాబ్దాలుగా సుప్రీంకోర్టు ప్రజాకోర్టుగా పనిచేస్తుందన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భారత రాజ్యాంగం నిరంతరం మార్పులకు లోనవుతుందని, రాజ్యాంగ విలువలపై చర్చ కేవలం కోర్టు కేసులకు పరిమితం కాదని, వివిధ రంగాల్లోనూ ప్రభావం చూపుతుందని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ అన్నారు.

## భారతీయులకు వీసా రహిత ప్రవేశం



**ఢిల్లీ:** వీసాల జారీ విషయంలో మలేసియా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై భారత్ నుంచి తమ దేశానికి వచ్చే వారికి వీసారహిత ప్రవేశాన్ని అనుమతిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు కారణాలు లేకపోలేదు. మలేసియాకి చైనా నాలుగో, భారత్ ఐదవ పెద్ద మార్కెట్లుగా ఉన్నాయి. ఆ దేశంలో పర్యాటక రంగాన్ని పెంచడానికి.. మందగమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరచడానికి తీసుకున్న చర్యగా నిపుణులు భావిస్తున్నారు. డిసెంబర్ 1 నుంచి 30 వరకు మాత్రమే వీసారహిత ప్రవేశాన్ని అనుమతిస్తున్నట్లు ప్రధాని అన్వర్ ఇబ్రహీం తెలిపారు. ఈ నిబంధన చైనీయులకు కూడా వర్తిస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం... ఈ ఏడాది జనవరి, జూన్ మధ్య మలేసియాకు 9.16 మిలియన్ల మంది పర్యాటకులు వచ్చారు. చైనా నుండి 4,98,540, భారత్ నుంచి 2,83,885 మంది పర్యాటకులు ఆ దేశాన్ని సందర్శించారు. ప్రస్తుతం, మలేసియాలోకి ప్రవేశించడానికి చైనా, భారతీయ పౌరులు తప్పనిసరిగా వీసాల కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన నిబంధన ఉంది. త్వరలో నిబంధనలు మార్చనున్నట్లు తెలిపారు. ఇప్పటికే థాయిలాండ్ కూడా వీసారహిత ప్రవేశాన్ని అనుమతిస్తోంది.

## రాష్ట్రపతి మెడల్ అవార్డులకు పేర్లు సిఫారసు..




**- రాష్ట్రాలను కోరిన హోం శాఖ**

**న్యూఢిల్లీ:** రిపబ్లిక్ డే-2024 సందర్భంగా అందించే రాష్ట్రపతి మెడల్ అవార్డులకు త్వరితగతిన పేర్లు సిఫారసు చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను మరోసారి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కోరింది. ఈ మేరకు ఈనెల 24న రెండో లేఖ రాసింది. ఏటా ప్రెసిడెంట్ మెడల్ ఫర్ డిస్టింగ్విష్డ్ సర్వీస్, మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ కింద రాష్ట్రపతి మెడల్స్‌ను రిపబ్లిక్ డే సందర్భంగా ప్రదానం చేస్తుంటారు.

కాగా, నవంబర్ 30వ తేదీ వరకూ గడువు పొడిగించినందున పీఎస్ఎం, ఎంఎస్ఎం అవార్డులకు పేర్లు సిఫారసు చేయాలని తాజా లేఖలో హోం మంత్రిత్వ శాఖ కోరింది. వివిధ రాష్ట్రాలు, యూటీలు, సీఆర్‌పీఎఫ్, సీపీఓలు, సంస్థల నుంచి నామినేషన్లు ఇంతవరకూ తమకు చేరలేదని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలు, డీజీపీలకు రాసిన లేఖలో ఎంహెచ్‌ఏ పేర్కొంది.

ఇదే తరహా లేఖలను ఇంటెలిజెన్స్ బ్యూరో, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఇతర సెంట్రల్ ఏజెన్సీలు, శాఖల డైరెక్టర్లు, రాజ్యసభ, లోక్‌సభకు ఎంహెచ్ఏ పంపింది. ఫైర్ సర్వీస్ అధిపతులు, సివిల్ డిఫెన్స్ డైరెక్టర్లు, ప్రిజన్ ఇన్‌చార్జిలు, రాష్ట్రాలు, యూటీల హోంగార్డ్ కమాండెంట్ జనరల్, ఎంహెచ్ఏలోని అన్ని డివిజన్లకు కూడా ఈ లేఖ పంపింది. దీనికి ముందు, నవంబర్ 17న ఎంహెచ్ఏ ఒక లేఖ రాసింది. పీఎస్ఎం, ఎంఎస్ఎం అవార్డులకు పేర్లు సిఫారసు తేదీని నవంబర్ 30 వరకు పొడిగించినట్టు అందులో తెలిపింది. వివిధ కారణాల రీత్యా గడువును పొడిగించాలని రాష్ట్రాలు, యూటీలు, సీఏపీఎఫ్, సీపీఓలు, సంబంధిత సంస్థలు కేంద్రాన్ని కోరడంతో గడువును కేంద్ర హోం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ముందుగా అనుకున్న ప్రకారం పేర్ల సిఫారసు గడువు తేదీ నవంబర్ 17వ తేదీతో ముగియాల్సి ఉంది.

## బెంగళూరులో తెల్లవారు జామున

# కుప్పకూలిన ప్రభుత్వ పాఠశాల

**- స్కూల్, పక్కన కార్లు, వాహనాలు ధ్వంసం**



బెంగళూరు: ఐటీ హబ్ లో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం చేయడంతో ఏకంగా 80 మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రభుత్వ స్కూల్ లో తమ పిల్లలను చదివిస్తున్న విద్యార్థుల కుటుంబ సభ్యులు ఉలిక్కిపడ్డారు. స్కూల్ భవనం కుప్పకూలడంతో చుట్టుపక్కల ఉంటున్న వాళ్ల హడలిపోయారు. బెంగళూరులోని శివాజీ నగర్‌లోని ప్రభుత్వ స్కూల్ కుప్పకూలిపోయింది. అయితే అదే పాఠశాల విద్యార్థులు క్షేమంగా ఉన్నారు. సోమవారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో బెంగళూరులోని శివాజీనగర్ లోని బీబీఎంపీకి చెందిన పాఠశాల భవనం కుప్పకూలింది. శివాజీనగర్‌లోని ఇదే బీబీఎంపీ ప్రభుత్వ స్కూల్ లో 80 మంది పిల్లలు చదువుతున్నారు.

బీబీఎంపీ ఇంగ్లీష్ మీడియం నర్సరీ స్కూల్ భవనం ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో స్థానికులు హడలిపోయారు. 75 ఏళ్ల క్రితంనాటి ఈ పాఠశాలలో 80 మంది పిల్లలు చదువుతున్నారు. రోజూ 75 మంది పిల్లలు పాఠశాలకు హాజరు అవుతున్నారు. అయితే సోమవారం వేకువ జామున ఒక్కసారిగా ఈపాఠశాల భవనం కుప్పకూలింది. అదృష్టవశాత్తూ, ఆ సమయంలో పిల్లలు ఎవరూ పాఠశాలలో లేరు. ఈ ఘటన తెల్లవారుజామున జరగడంతో పెను ప్రమాదం తప్పింది. గత శనివారం ఉదయం కూడా పిల్లలు ఈ పాఠశాలకు వచ్చి సాయంత్రం ఇంటికి వెళ్లారు. సోమవారం కూడా పిల్లలు బడికి రావాల్సి ఉంది. ఇంతలో పాఠశాల భవనం సోమవారం వేకువ జామున కుప్ప కూలిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఘటన జరిగినప్పుడు పాఠశాలలో సిబ్బంది ఎవరూ లేరని తెలిసింది. ఒకే ఫ్యామిలీలో ఐదు మంది ఆత్మహత్య, వీడియోలో పిన్ టూ పిన్ చెప్పిన భర్త, భార్య పిల్లలు! ఒక్కసారిగా పాఠశాల కూలిపోవడంతో పక్కనే పార్క్ చేసిన వాహనాలు దెబ్బతిన్నాయి. కార్ల అద్దాలు పగులిపోయాయి. స్కూల్ పక్కనే పార్క్ చేసిన కొన్ని వాహనాలు పూర్తిగా భారీగా దెబ్బతిన్నాయి. దీంతోపాటు ఇరుగుపొరుగు ఇళ్లపైనా ప్రభావం పడింది. ఎవ్వరూ ఊహించని ఈ ఘటనతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరుపుతున్నారు. జేసీబీ ద్వారా స్కూల్ భవనం శిథిలాలు తొలగించారు. పగలుపూట కాకుండా తెల్లవారు జామున స్కూల్ భవనం కూలిపోవడంతో 80 మంది చిన్నారులకు ఎలాంటి హానిజరగకుండా క్షేమంగా బయటపడడంతో వాళ్ల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. పాఠశాల టీచర్లు, విద్యాశాఖ అధికారులు, బీబీఎంపీ అధికారులు నిర్లక్ష్యం వహించడం వలనే ఈ ప్రమాదం జరిగింది. సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అకాల వర్షంతో అతలాకుతలమైన గుజరాత్

**- పిడుగుపాటుకు 20 మంది మృతి**



**గుజరాత్ :** దేశంలోని పలు రాష్ట్రాలను పిడుగులతో కూడిన భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర సహా పలు చోట్లు భారీ వర్షాలు కురుసాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నిన్న ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో పిడుగులు పడి సుమారు 20 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. ఆదివారం ఉదయం 6 గంటలకు మొదలైన వర్షం 10 గంటల వ్యవధిలోనే రికార్డు స్థాయిలో 50 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అహ్మదాబాద్ నగరంలో నిన్న 15 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈశాన్య అరేబియా సముద్రం దానిని ఆనుకుని ఉన్న సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలపై తుపాను ప్రభావం కారణంగా అకాల వర్షం కురిసినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు దేశంలోని పలు రాష్ట్రాల్లో భారీవర్షాలు కురుస్తాయని భారత వాతావరణశాఖ వెల్లడించింది. మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో భారీవర్షాలు కురుస్తాయని తెలిపింది. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. సోమవారం రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఈ మేరకు ఆరెంజ్, రెడ్ అలర్ట్ జారీ చేసింది.

## ముగిసిన కాల్పుల విరమణ..

# ఒప్పందాన్ని పొడిగించాలని కోరిన ఇజ్రాయెల్

నాలుగు రోజుల కాల్పుల విరమణ, బందీల మార్పిడి ఒప్పందం కాలాన్ని మరింత పొడిగించాలని ఆదివారం రాత్రి హమాస్ కోరింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ విషయాన్ని టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ కథనంలో పేర్కొంది. తాత్కాలిక కాల్పుల విరమణ మరికొంత కాలం పొడిగించాలని తాము ఆశిస్తున్నట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ జైళ్లలో మగ్గుతున్న మరింత మంది పాలస్తీనీయులను విడిపించడం కోసం దీనిని కోరుతున్నట్లు పేర్కొంది. ఇప్పటికే కుదుర్చుకొన్న సంధి గడువు సోమవారం రాత్రితో ముగియనుంది.

ఇప్పటికే ఖతార్, పశ్చిమ దేశాల మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్-హమాస్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. అక్టోబర్ 7న హమాస్ కిడ్నాప్ చేసిన వారిలో దాదాపు 50 మంది మహిళలు, పిల్లలను వదిలిపెట్టగా.. ఇక ఇజ్రాయెల్ జైళ్లలోని 150 మంది పాలస్తీనా వాసులను విడుదల చేయాల్సి ఉంది. కాగా ఆదివారం నాటికి 39 మందిని హమాస్, 117 మందిని ఇజ్రాయెల్ విడుదల చేసినట్లైంది. ఇక ఈ ఒప్పందాన్ని



మరికొంత కాలం కొనసాగించాలంటే హమాస్ ప్రతి రోజు 10 మంది ఇజ్రాయెలీలను విడిచిపెట్టాల్సి ఉంది. ప్రతి ఒక్క బందీకి బదులుగా.. ముగ్గురు పాలస్తీనా వాసులను ఇజ్రాయెల్ విడిచిపెట్టాల్సి ఉంటుంది.

ఇది వరకు హమాస్ ప్రతినిధి ఒకరు ఓ ఆంగ్ల పత్రికతో మాట్లాడుతూ తమ గ్రూపు కాల్పుల విరమణను మరో 2 నుంచి 4 రోజులు పొడిగించుకోవాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ లెక్కన హమాస్ మరో 40 మంది వరకు బందీలను విడుదల చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కూడా ఇటీవల మాట్లాడుతూ.. సంధి కొనసాగడం, ఆగిపోవడం అనేది కేవలం హమాస్‌పైనే ఆధారపడి ఉందని.. ఇజ్రాయెల్‌పై కాదని పేర్కొన్నారు. ఈ సంధితో హమాస్ బలపడుతుందని తెలిసినా కానీ.. బందీల సురక్షిత కోసం ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అంగీకరించారని పేర్కొన్నారు.

మరోవైపు హమాస్ ప్రకటన వచ్చిన కొద్దిసేపటికే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఓ వీడియో సందేశం విడుదల చేశారు. తాను సంధి పొడిగింపునకు సానుకూలంగానే ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌కు వెల్లడించానని తెలిపారు. ఒక్కసారి సంధి ముగిశాక ఐడీఎఫ్ భూతల ఆపరేషన్ పునఃప్రారంభమవుతుందన్నారు. ఇక హమాస్‌ను గాజాలో నామరూపాల్లేకుండా చేస్తామని వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో తాము విజయం సాధిస్తామన్నారు.

# గాజాలో నెతన్యాహు.. సైనికులతో మాటామంతి

ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమలవుతుండగా.. మరోవైపు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు గాజాలో పర్యటించారు. ఆదివారం సాయంత్రం ఆయన గాజాను అకస్మాత్తుగా విజిట్ చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దానికి సంబంధించిన వీడియోలు ట్విట్టర్‌లో వైరల్ అయ్యాయి. గాజాలోని ఇజ్రాయెలీ సైనికులతో ఆయన ఆప్యాయంగా ముచ్చటించారు. హమాస్‌పై గ్రౌండ్ ఆపరేషన్లో ఎదురవుతున్న అవాంతరాల గురించి వారితో నెతన్యాహు చర్చించారు. గాజా మ్యాప్‌ను చూపిస్తూ అక్కడున్న ప్రాంతాలపై ఆరా తీశారు. తమ సైనికుల్లో నెతన్యాహు నైతిక స్థైర్యాన్నినింపే ప్రయత్నం చేశారు.

ఈ పర్యటన ముగిసిన అనంతరం ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ట్వీట్ చేస్తూ.. "మేం చివరి వరకు, విజయం సాధించే వరకు యుద్ధాన్ని కొనసాగిస్తాం. ఏదీ మమ్మల్ని ఆపలేదు. హమాస్పై యుద్ధం యొక్క అన్ని లక్ష్యాలను సాధించే శక్తి, బలం, సంకల్పం మాకు ఉన్నాయి" అని పేర్కొన్నారు. ఈ మెసేజ్‌ను బట్టి బందీల విడుదల తర్వాత ఇజ్రాయెల్ యుద్ధాన్ని కంటిన్యూ చేస్తుందనే విషయం క్లియర్ అయిపోయింది. మరోవైపు ఇజ్రాయెల్ పెద్దన్న అమెరికా కూడా ఇదే



విషయాన్ని చెబుతోంది. అమెరికా నుంచి ఎడతెరిపి లేకుండా ఇజ్రాయెల్‌కు ఆయుధాలు సప్లై అవుతున్నాయి. విస్తీర్ణంలో హైదరాబాద్ కంటే చాలా చిన్నదైన గాజాపై ఇప్పటికే వేల టన్నుల ఆయుధాలను ఇజ్రాయెల్ ప్రయోగించింది. గత నాలుగురోజుల్లో దాదాపు 50 మంది ఇజ్రాయెలీ బందీలను హమాస్ విడుదల చేసింది. మరో 200 మంది హమాస్ చెరలోనే ఉన్నారు. వారు విడుదలయ్యే వరకు ఆగి.. ఆ తర్వాత గాజాపై మళ్లీ బాంబుల వర్షం కురిపిస్తామనే సందేశాన్ని నెతన్యాహు తన తాజా ట్వీట్‌తో చెప్పారు.

# క్రిమియాలో తుఫాను బీభత్సం..

**అంధకారంలో 50 లక్షల మంది**


నల్ల సముద్రంలో తుపాను కారణంగా రష్యా ఆక్రమించిన క్రిమియా చిక్కుల్లో పడింది. దక్షిణ రష్యాలోని సోచి తీరంలో కూడా భారీ అలలు ఎగసిపడ్డాయి. అనపా, కుబన్ తదితర ప్రాంతాల్లో ఆస్తి నష్టం సంభవించింది. ఈదురు గాలుల కారణంగా విద్యుత్ లైన్లు దెబ్బతి న్నాయి. ఫలితంగా రష్యాతో పాటు మాస్కో ఆక్రమిత ప్రాంతం ఉక్రెయిన్, క్రిమియాలో దాదాపు 50 లక్షల మంది ప్రభావితమయ్యారని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనల్లో నలుగురు చనిపోయారు. ఉక్రెయిన్‌లోని 2 వేల పట్టణాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని స్థానిక యంత్రాంగం తెలిపింది.



ఈ తుఫాను కారణంగా క్రిమియాలోని ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. గంటకు 144 కి.మీ వేగంతో భీకరమైన గాలులు వీస్తున్నాయని, గత 16 ఏళ్లలో ఇదే అత్యంత తీవ్రమైన తుఫాను అని స్థానిక అధికారులు వెల్లడించారు. ప్రజలు ఇళ్లకే పరిమితం కావాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు మూతపడ్డాయి. సెవాస్టోపోల్‌లోని భారీ అక్వేరియంలో వరదలు 800 కంటే ఎక్కువ అరుదైన చేపలు, ఇతర జలచరాలను చంపాయని స్థానిక వార్తా సంస్థలు తెలిపాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా నోవోరోసిస్క్ నౌకాశ్రయంలో చమురు లోడింగ్ నిలిచిపోయింది.

# ఎలాన్ మాస్క్‌పై బ్రిటన్ ప్రధాని ఫైర్





ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌పై బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఫైర్ అయ్యారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం వేళ మస్క్ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఎక్స్ వేదికగా యూదు వ్యతిరేక పోస్టులు రావడం.. వాటిలో కొన్నింటికి మస్క్ మద్దతు పలకడాన్ని రిషి సునాక్ తప్పుబట్టారు. మస్క్ ప్రవర్తన ముమ్మాటికీ తప్పేనని తేల్చి చెప్పారు.

"నేను చాలా మందితో చర్చలు జరుపుతాను. అయితే వారి వ్యక్తిగత అభిప్రాయాలపై నేను దృష్టి సారించాలనుకోవడం లేదు. వాస్తవానికి నేను యూదు వ్యతిరేకతను అసహ్యించుకుంటాను. అది ఎలాన్ మస్క్ అయినా సరే.. వీధుల్లో ఉండే వ్యక్తి అయినా సరే.. ఇతరులను దుర్భాషలాడటం తప్పే. యూదు వ్యతిరేకత ఏ రూపంలో ఉన్నా సరే అది పూర్తిగా తప్పు. దాన్ని నేను తీవ్రంగా ఖండిస్తాను" అని ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిషి సునాక్ వెల్లడించారు.

నవంబరు ఆరంభంలో యూకేలో జరిగిన ఏఐ సేఫ్టీ సమ్మిట్లో భాగంగా ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ రిషి సునాక్ భేటీ అయ్యారు. దాదాపు గంట పాటు మస్క్‌ను సునాక్ ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేశారు. ఆ తర్వాత కొన్నాళ్లకు యూదు వ్యతిరేకతను ప్రోత్సహించేలా మస్క్ పోస్ట్ చేయడంతో వివాదం మొదలైంది. ఈ క్రమంలోనే గతవారం యూకే పార్లమెంట్‌లో దీనిపై చర్చ జరిగింది. మస్క్ పోస్టును ప్రధాని సునాక్ ఖండించాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. కానీ, ప్రధాని అందుకు నిరాకరించారు. దీంతో సునాక్‌పై విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా టీవీ ఇంటర్వ్యూలో మస్క్ పోస్టును సునాక్ ఖండించడం గమనార్హం.

ఎక్స్ వేదికగా యూదు వ్యతిరేక యూజర్లతో ఇటీవల మస్క్ విరివిగా సంభాషణలు జరిపారు. ఈ క్రమంలోనే యూదులు, శ్వేతజాతీయులను కించపర్చేలా ఓ యూజర్ పెట్టిన పోస్ట్‌కు మస్క్ స్పందిస్తూ.. 'సరిగ్గా చెప్పారు' అని అనడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ నేపథ్యంలోనే మస్క్ తీరుపై మండిపడిన యాపిల్, డిస్నీ వంటి కొన్ని దిగ్గజ సంస్థలు.. 'ఎక్స్'లో తమ యాడ్స్‌ను నిలిపివేశాయి. ఈ వివాదం కొనసాగుతున్న వేళ.. మస్క్ సోమవారం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో సమావేశం కానుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

# 'స్టూడెంట్ వీసా'కు అమెరికా కొత్త రూల్స్..




అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలంటే ఈ రూల్స్ పాటించాల్సిందే అంటూ.. తాజాగా సోమవారం(నవంబరు 27) నుండి భారత విద్యార్థులకు వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు యూఎస్ ఎంబసీ కొత్త నిబంధనలు అమల్లోకి తీసుకొచ్చింది. ఎఫ్. ఎమ్, జే వీసాల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఈ మార్పులను గుర్తుంచుకోవాలని అమెరికా రాయబార కార్యాలయం వెల్లడించింది. ఈ వీసాలు అకడమిక్, ఒకేషనల్, ఎక్స్ఛేంజ్ స్టూడెంట్స్ కోసం జారీ చేస్తుంటారు. వీసా దరఖాస్తుల్లో మోసాలు, అపాయింట్మెంట్ సిస్టమ్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకే ఈ నిబంధనలు తీసుకొచ్చినట్లు యూఎస్ ఎంబసీ తెలిపింది.

**కొత్త నిబంధనలు..**

– ఈ వీసాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు.. అధికారిక వెబ్సైట్లో తమ ప్రొఫైల్ క్రియేషన్, వీసా అపాయింట్మెంట్ షెడ్యూల్ చేసుకునేటప్పుడు సొంత పాస్‌పోర్ట్ సమాచారాన్నే వినియోగించాలి. తప్పుడు పాస్‌పోర్ట్ నంబరు ఇస్తే.. ఆ దరఖాస్తులను వీసా అప్లికేషన్ సెంటర్ల వద్ద తిరస్కరిస్తారు. అలాంటి వారి అపాయింట్‌మెంట్లను రద్దు చేస్తారు. వారు వీసా ఫీజులను కూడా కోల్పోవాల్సి ఉంటుంది.

– తప్పుడు పాస్‌పోర్ట్ నంబరుతో ప్రొఫైల్ క్రియేట్ చేసుకున్నవారు.. మళ్లీ సరైన నంబరుతో కొత్త ప్రొఫైల్‌ను క్రియేట్ చేసుకోవాలి. అప్పుడు అపాయింట్‌మెంట్ కోసం బుక్ చేసుకోవాలి. ఇందుకోసం మళ్లీ వీసా ఫీజులను చెల్లించాల్సి ఉంటుంది.

– పాత పాస్‌పోర్ట్ పోవడం లేదా చోరీకి గురైతే కొత్త పాస్‌పోర్ట్ తీసుకున్నవారు, కొత్తగా పాస్‌పోర్ట్‌ను రెన్యూ చేసుకున్నవారు.. పాత పాస్‌పోర్ట్‌కు సంబంధించిన ఫొటోకాపీ లేదా ఇతర డాక్యుమెంటేషన్లను అందించాలి. అప్పుడే వారి అపాయింట్‌మెంట్‌ను ప్రాసెస్ చేసేందుకు అనుమతి లభిస్తుంది.

– ఎఫ్. ఎమ్ వీసాల కోసం దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా స్టూడెండ్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ ధ్రువీకరించిన స్కూల్ లేదా ప్రోగ్రామ్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఇక, జే వీసాల కోసం దరఖాస్తు చేసుకునేవారు అమెరికా విదేశాంగ శాఖ అనుమతి ఉన్న సంస్థ నుంచి స్పాన్సర్‌షిప్‌ను పొందాలి.

స్టూడెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకోవాలని భావిస్తున్న విద్యార్థులు ఈ మార్పులను దృష్టిలో పెట్టుకోవాలని అమెరికా రాయబార కార్యాలయం సూచించింది. ఈ ఏడాది అమెరికా ఎంబసీ రికార్డు స్థాయిలో భారతీయుల వీసాలను ప్రాసెస్ చేసిన విషయం తెలిసిందే.

# న్యూయార్క్‌లో భారత్ రాయబారిపై ఖలిస్థానియుల దాడి

అమెరికాలో రెచ్చిపోయిన ఖలిస్థానీ మద్దతుదారులు. న్యూయార్క్ గురుద్వారా వద్ద భారత రాయబారి తరంజిత్ సింగ్ సంధుపై దాడికి పాల్పడ్డారు. గురునానక్ జయంతిని పురస్కరించుకుని లాంగ్ ఐలాండ్‌లోని హిక్స్‌విల్లే గురుద్వారాను తరంజిత్ సింగ్ సందర్శించారు.

ఇదే సమయంలో ఖలిస్థానీ నిరసనకారులు ఆయనను చుట్టుముట్టి భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు ప్రారంభించారు. కెనడాలో హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు పథకం పన్నారని, గురుపత్వంత్ సింగ్ పన్నూన్‌ను హత్య చేసేందుకు కుట్ర చేశారని ఆరోపించారు. సంధు, ఖలిస్థానీ నిరసనకారుల మధ్య జరిగిన వాగ్వాదానికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మిడియాలో వైరల్‌గా మారింది.


iTDP
Communicate - Coordinate - Conquer
పోలీసులకీ, పిల్ల సైకోలకి
ఒక్కటే చెప్తున్నా
తగ్గేదే లే